ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
బుధవారం 23 ఆగస్టు 2017 | 16



బ్యాంకులు బంద్

ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనం తదితర చర్యలను వ్యతిరేకిస్తూ బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన సమ్మె విశాఖపట్నంలో విజయవంతమైంది. మొత్తం అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. 16



సాకేత్‌కు అర్జున అవార్డు

విశాఖ క్రీడారంగానికి గర్వకారణం

- సుమారు 19 ఏళ్ల తర్వాత ఉత్తరాంధ్ర క్రీడాకారునికి అవార్డు
- క్రీడాభిమానులు, ప్రముఖుల హర్షం 11



వైసీపీ వైపు మాజీ ఎమ్మెల్యే చూపు?

అనుచరులతో మంతనాలు

తాను గతంలో ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కేటాయించాలని డిమాండ్

- ఆ పక్క నియోజకవర్గం ఖర్చు కూడా పెట్టుకుంటానని హామీ 6
- విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేయాల్సిందిగా జగన్ సూచన

టెక్ హబ్



- నగరంలో మరో ఐటీ టవర్
- ఎనిమిది కంపెనీల్లో వేయి మందికి ఉపాధి
- తర్వాత మరో 500 మందికి
- స్థానికులకు ప్రాధాన్యం
- ఐటీ మంత్రి లోకేశ్ చేతులమీదుగా ప్రారంభం రేపు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

సత్యం జంక్షన్‌లోని టెక్ మహీంద్రా ప్రాంగణంలో మరో ఐటీ టవర్ ప్రారంభం కాబోతోంది. ఇక్కడ నూతనంగా నిర్మించిన ఏడు అంతస్థుల భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం లీజుకు తీసుకొని దానికి 'టెక్ హబ్'గా నామకరణం చేసింది. దీనిని ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్ గురువారం ప్రారంభించనున్నారు. ఏడు అంతస్థుల్లోను మొత్తం లక్ష చదరపు అడుగుల స్థలాన్ని ప్లగ్ అండ్ ప్లేతో ఐటీ ... మిగతా 7వ పేజీలో

నీరుగారిన మహా లక్ష్యం

'వెహికల్ ఫ్రీ డే'కు తిలోదకాలు

- రూ.లక్షలు పోసి కొన్న సైకిళ్లు ఏమైనట్టో?
- అధికారులంతా వాహనాల్లోనే రాక
- సెల్లార్‌లో పార్కింగ్
- సందర్శకుల వాహనాలకు మాత్రమే నో ఎంట్రీ
- రోడ్డుపైనే నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బంది
- దృష్టిపెట్టని ఉన్నతాధికారులు


సోమవారం జీవీఎంసీ సెల్లార్‌లో అధికారుల వాహనాలు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

పర్యావరణ పరిరక్షణ, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచడమే లక్ష్యంగా మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) ప్రారంభించిన 'వెహికల్ ఫ్రీ డే' ఆశయం నీరుగారిపోయింది. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంతోపాటు జోనల్ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది వారంలో ఒకరోజు తమ వాహనాలను ఇంటి వద్దే విడిచిపెట్టి, సైకిల్ లేదా ఆర్టీసీ బస్సుల్లో విధులకు హాజరుకావాలి. ఈ మేరకు ప్రతి సోమవారం వెహికల్ ఫ్రీ డేగా ప్రకటించింది. ఆ రోజు ప్రధాన కార్యాలయంతోపాటు ... మిగతా 14వ పేజీలో

మంత్రి నోట ఎన్నికల మాట



- జీవీఎంసీ పోరుకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు మంత్రి గంటా పిలుపు 7

పేదల ఇళ్లు అన్యాక్రాంతం

- మధీనాబాగ్ జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్లలో 350 అమ్మకం 14
- దళారుల దందా... అధికారులు కుమ్మక్కు
- కొనుగోలుదారుల నుంచి రూ.50 నుంచి రూ.లక్షన్నర వసూలు



పట్టాల పంపిణీలో అక్రమాలపై దర్యాప్తు!

- రెవెన్యూ సిబ్బందిపై విచారణకు కలెక్టర్ ఆదేశం
- వారం రోజుల్లో సీఎంకు సమగ్ర నివేదిక 6


నినాదాలు చేస్తున్న గుర్తింపు సంఘం నాయకులు, కార్మికులు

జీవో నంబర్ 279ను ఉపసంహరించుకోవాలి

జీవీఎంసీ గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షుడు ఆనందరావు

విశాఖపట్నం, ఆగస్టు 22:
పారిశుధ్య కార్మికుల హక్కులను హరించే జీవో నంబర్-279ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతూ జీవీఎంసీ గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో గ్రేటర్ కార్యాలయం ఎదురుగా వున్న గాంధీ విగ్రహం ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.ఆనందరావు మాట్లాడుతూ కార్పొరేట్ ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 279ను జారీ చేసిందని ఆరోపించారు. కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడంతోపాటు నగర వాసులపై భారం పడుతున్నందున జీవో అమలుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అనంతరం రోడ్డుపై ట్రాఫిక్‌ను అడ్డగించి కొంతసేపు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి తిలక్, ఉపాధ్యక్షుడు రామనారాయణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ భాస్కర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.


ప్రదర్శనను ప్రారంభిస్తున్న సోనాలి (గాయత్రి)

హోటల్ గేట్‌వేలో ఆకృతి ఎలైట్ ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 22:
బీచ్‌రోడ్డులోని హోటల్ గేట్‌వేలో హైదరాబాద్ శశి నాహతా వారి ఆకృతి ఎలైట్ ప్రదర్శన, అమ్మకాలను మంగళవారం ప్రముఖ సినీ నటి, మిసెస్ విశాఖ-2017 సోనాలి (గాయత్రి) ప్రారంభించారు. అనంతరం సోనాలి మాట్లాడుతూ ఫ్యాషన్ రంగంలో యువత మక్కువ చూపడం, అంతర్జాల సహకారంతో డిజైనర్లుగా స్థిరపడిన మహిళలకు లేటెస్ట్ చీరలు, వస్త్రాలను అందించడం అభినందనీయమన్నారు. దేశంలోని ప్రముఖ డిజైనర్లు అందరూ ఒకే వేదికపైకి వచ్చి విశాఖలో ఎగ్జిబిషన్స్‌ను ప్రదర్శించి నగర ప్రజలకు సరికొత్త వస్త్రాలను పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకురాలు శశి నాహతా మాట్లాడుతూ తొలిసారిగా విశాఖలో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కోయంబత్తూరు వంటి ట్విన్ సిటీల్లో గత ఏడేళ్లుగా వస్త్రప్రియులకు వారి ట్రెండ్‌కు తగ్గట్టుగా డిజైనర్ శారీస్, బ్రైడెల్ శారీస్, లేటెస్ట్ వస్త్రాలను అందించినందుకుగాను మాజీ మిస్ ఇండియా, బాలీవుడ్ నటి సుస్మితాసేన్ సౌత్ ఇండియా ది బెస్ట్ ఇండియన్ అవార్డును అందించారన్నారు. ఇలా ఎన్నో సంస్థలు తమకు అవార్డులను అందించాయని పేర్కొన్నారు. శ్రావణమాసం, పండుగలు శుభకార్యాలను దృష్టిలో పెట్టుకుని విభిన్న రకాల చీరలు, డ్రెస్ మెటీరియల్స్, 916 జ్యూవెలరీ, ఆర్టిఫిషియల్ జ్యూవెలరీ, గృహోపకరణాల వస్తువులతోకూడి 57 స్టాళ్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రదర్శన-అమ్మకాలు బుధవారం రాత్రి తొమ్మిది వరకు ఉంటాయన్నారు.

ఊపిరాడడం లేదు..

జీవితాలకు పొగ పెడుతున్నారంటూ జనం గగ్గోలు

ఇప్పటికే వ్యాధులతో అల్లాడుతున్న చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు

డంపింగ్ యార్డును కాపులుప్పాడ నుంచి తరలించకపోతే పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరిక


డంపింగ్ యార్డు నుంచి వస్తున్న పొగ

కాపులుప్పాడ డంపింగ్ యార్డు నుంచి వస్తున్న పొగ తమ జీవితాలను కాటేస్తోందని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పొగ కారణంగా అనేకమంది శ్వాసకోశ, ఉదరకోశ వ్యాధులతో అల్లాడుతున్నారని వాపోతున్నారు. యార్డులో పేరుకుపోతున్న చెత్త వల్ల దోమలు, ఈగలు స్వైరవిహారం చేస్తుండడంతో ఇతర వ్యాధులూ ప్రబలుతున్నాయని చెబుతున్నారు. తమ సమస్యలను జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు.

పబ్లిక్ ప్రాబ్లమ్

మధురవాడ, ఆగస్టు 22:
మహా నగరానికి ముఖద్వారంగా ఉన్న పరదేశిపాలెం సమీపంలోని కాపులుప్పాడ డంపింగ్‌యార్డు నుంచి వస్తున్న పొగతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సమారు వంద ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ యార్డుకు ప్రతిరోజూ నగరంలోని సుమారు 50 వార్డుల నుంచి చెత్తను తరలిస్తున్నారు. ఇరవై టిప్పర్లు, పదిహేను లారీలతో పాటు మినీవ్యాన్‌లలో రోజూ వెయ్యి టన్నుల చెత్త ఇక్కడకు చేరుకుంటోంది. కొండల్లా పేరుకుపోతున్న చెత్తను తగులబెట్టడంతో అది నిరంతరం రావణకాష్టంలా కాలుతోంది. దీంతో పొగ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఈ పొగ వల్ల డంపింగ్ యార్డు సమీప ప్రాంతాల ప్రజలకు ఊపిరి ఆడడం లేదు. పలువురు శ్వాసకోశ వ్యాధులతో అల్లాడుతున్నారు. ఉదయం ఆరు గంటలప్పుడు డంపింగ్ యార్డు సమీపంలోకి వెళితే దారికూడా కనిపించదు. అంతలా పొగ కమ్ముకొని ఉంటుంది. ఈ డంపింగ్‌యార్డు జాతీయ రహదారికి సమీపంలోనే ఉండడంతో వందలాది మంది వాహనచోదకులతో పాటు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

ఆవాస ప్రాంతాల ప్రజల పాట్లు

కాపులుప్పాడ డంపింగ్‌యార్డు సమీపంలో మారికివలస రాజీవ్ గృహకల్ప కాలనీ, డ్రైవర్స్ కాలనీ, బోరవానిపాలెం, పరదేశిపాలెం, మారికివలస, పాతపరదేశిపాలెం తదితర పది ఆవాస ప్రాంతాలున్నాయి. మారికివలస రాజీవ్ గృహకల్ప కాలనీలోని 160 బ్లాకుల్లో వేలాదిమంది ప్రజలు నివసిస్తున్నారు. డంపింగ్ యార్డు సమీపంలో నివసిస్తున్న వారిలో చాలామంది ఇప్పటికే పొగ కారణంగా శ్వాసకోశ వ్యాధులకు గురవ్వగా... మరికొందరు చర్మవ్యాధులతో సతమతమవుతున్నారు.

రాజ్యమేలుతున్న దుర్గంధం

కాపులుప్పాడ డంపింగ్‌యార్డుకు నగరం నుంచి చెత్త తరలించేటప్పుడు తీవ్రమైన దుర్గంధం వెలువడుతోంది. దీంతో జాతీయ రహదారిపై రాకపోకలు సాగించే ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పోతినమల్లయ్యపాలెం, ఎండాడ, మధురవాడ, కొమ్మాది కూడలి ప్రజలు డంపింగ్ యార్డు వల్ల మరిన్ని ఇబ్బందులు గురవుతున్నారు.

వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులతో చర్చ

కాపులుప్పాడ డంపింగ్ యార్డులో తడి, పొడి చెత్తను వేరు చేసి వాటితో ఉపయుక్తమైన ఉత్పత్తులు తయారు చేయడానికి జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఇటీవల ఓ కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. ఇది అమలులోకి వస్తే కొంతవరకు సమస్య పరిష్కారమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

కనిపించని స్వచ్ఛ భారత్..

జాతీయ స్థాయిలో నగరానికి స్వచ్ఛ నగరం అవార్డు వచ్చినప్పటికీ డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో ఆనవాళ్లు కూడా కనిపించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. కాలనీల్లో దుర్గంధం వ్యాప్తి చెందుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇదిలావుండగా పందులు, కుక్కలు గుంపులుగా తిరుగుతూ స్థానికులపై దాడులకు పాల్పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోరాటాలకు సిద్ధం



డంపింగ్‌యార్డు కారణంగా వేలాది మంది ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు శ్వాసకోశ, ఉదరకోశ వ్యాధులు బారినపడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి డంపింగ్‌యార్డును ఇక్కడ నుంచి తరలించాలి లేదా పొగ రాకుండా చర్యలు చేపట్టాలి. ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైతే పోరాటాలు చేయడానికైనా సిద్ధపడతాం.

-డాక్టర్ గాదె రోశిరెడ్డి, వైసీపీ నాలుగో వార్డు అధ్యక్షుడు

పొగలో కార్బన్‌మోనాక్సైడ్..



డంపింగ్ యార్డులోని చెత్తలో పాత టైర్లు, ప్లాస్టిక్ వస్తువులతో పాటు విషతుల్యమైన ఇతర సామగ్రి కూడా ఉంటాయి. వీటిని కాల్చినపుడు గాలిలో పొగతో పాటు కార్బన్‌మోనాక్సైడ్ అనే వాయువు కలుస్తుంది. అందువల్ల ఈ పొగను పీల్చితే ఊపిరితిత్తుల వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంటుంది.

-డాక్టర్ వర్మ, ఈఎన్‌టీ వైద్యనిపుణుడు

మరో ఉద్దానం చేయవద్దు..



డంపింగ్ యార్డు వల్ల ప్రజలు అనారోగ్యాల బారినపడుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానంలో కొందరు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నట్టే ఇక్కడ కొందరు శ్వాసకోశ వ్యాధులతో అల్లాడుతున్నారు. ఈ విషయాన్ని మధురవాడ పౌర సంక్షేమ సంఘం తరపున జీవీఎంసీ అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా వారు పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు ప్రజా సమస్యలపై స్పందించాలి.

-మల్లువలస జగదీశ్వరరావు, మధురవాడ పౌరసంక్షేమసంఘం గౌరవాధ్యాక్షుడు

రోగాల బారిన ప్రజలు



కాపులుప్పాడ డంపింగ్‌యార్డును 1995లో ఏర్పాటు చేశారు. ఇక్కడ యార్డు వద్దంటూ అప్పట్లోనే పోరాడడం జరిగింది. కానీ ఎలాంటి ఇబ్బందులు ఉండవని అప్పట్లో అధికారులు హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు ప్రజలకు సమస్యలు తప్పడం లేదు. ఈగలు, దోమలు సమీప ప్రాంతాల ఇళ్లపై స్వైరవిహారం చేస్తుండ డంతో ప్రజలు రోగాల బారినపడుతున్నారు. దాడిచేస్తున్నాయి..ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించకపోతే న్యాయ పోరాటాలకు సిద్ధమవుతాం.

-బోయి వెంకటరమణ (శ్రీనివాస్), పరదేశిపాలెం మాజీ సర్పంచ్

మంత్రి గంటా దృష్టికి సమస్య



కాపులుప్పాడ డంపింగ్‌యార్డు వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు, ఇక్కడ నెలకొన్న సమస్యలను భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర మానవవనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళతాను. అలాగే డంపింగ్‌యార్డు సమీపంలో ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం.

-పిళ్లా నరసింగరావు, టీడీపీ ఐదో వార్డు అధ్యక్షుడు

ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న వీసీ

ఎంవీపీకాలనీ : ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల పోస్టర్‌ను ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి జి నాగేశ్వర రావు మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏయూ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోస్టర్ పెయింటింగ్, క్విజ్, పేపర్ ప్రెజంటేషన్, టూరిజం, ఫొటోగ్రఫీ అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యాటక శాఖ ఆంధ్రవిశ్వవిద్యాలయానికి పోటీల నిర్వహణ బాధ్యత అప్పగించిందన్నారు. విజేతలకు పర్యాటక దినోత్సవం రోజు జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా బహుమతుల అందజేస్తామన్నారు. ఈ ఏడాది పర్యాటక దినోత్సవాన్ని సస్టైనబుల్ టూరిజం-ఏ టూల్ ఫర్ డెవలప్‌మెంట్ అంశంపై నిర్వహిస్తున్నామన్నారు. ఇతర వివరాలను ప్రాంతీయ సమన్వయకర్త ఆచార్య ఎన్ సాంబశివరావు నుంచి పొందాలన్నారు. ఏయూ వెబ్‌సైట్ నుంచి పోటీల గురించిన పూర్తి సమాచారం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు, ఆచార్య సాంబశివరావు పాల్గొన్నారు.

వైద్యులు, స్టాఫ్ నర్సుల మెరిట్ లిస్ట్ విడుదల

విశాఖపట్నం : జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి సంబంధించి మెరిట్ లిస్టును కార్యాలయం నోటీసు బోర్డులో ఉంచారు. ఇందులో అభ్యంతరాలు ఉంటే ఈ నెల 23 నుంచి 26వ తేదీలోగా అభ్యర్థులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ బీకే నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

భీమ్ - యూపీఐ యాప్‌లకు విస్తృత ప్రచారం

● ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఎంఎం నాయక్



మాట్లాడుతున్న సీఎండీ నాయక్

సీతమ్మధార: ఏపీఈపీడీసీఎల్ బిల్లింగ్ వ్యవస్థతో అనుసంధానం చేసిన బిహెచ్ఐఎం-యూపీఐ యాప్‌లకు విస్తృత ప్రచారం కల్పించాలని సిబ్బందికి సంస్థ సీఎండీ ఎంఎం నాయక్ పిలుపునిచ్చారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఈ.ఆర్.ఓ సిబ్బందికి, రెవెన్యూ క్యాషియర్లకు మంగళవారం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని ఏటీసీ భవనంలో భీమ్- యూపీఐ, భారత్ క్యూఆర్ యాప్‌లపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎండీ నాయక్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. భారత ప్రభుత్వ ఆదేశానుసారం చెల్లింపులు వంద శాతం నగదు రహితంగా జరగాలని యాప్‌లను ప్రారంభించామన్నారు. ఈ సదుపాయాన్ని వినియోగదారులకు చేరువ చేయాలన్నారు. గోడపత్రికలు, కరపత్రాల పంపిణీ, అవగాహన శిబిరాల ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. కింది స్థాయి ఉద్యోగుల వరకు అందరికీ ఈ విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. యాప్‌ల వినియోగంలో సందేహాల నివృత్తికి వినియోగదారులు ఈపీడీసీఎల్ కాల్ సెంటర్ 1912కు ఫోన్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఫైనాన్స్ టీవీఎస్ చంద్రశేఖర్, సీజీఎం జి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డి సేవలు ప్రశంసనీయం : కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్

అక్కయ్యపాలెం : పర్యావరణ పరిరక్షణకు స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి చేస్తున్న ప్రయత్నం ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. స్వాతి ప్రమోటర్స్ సంస్థ నగరంలో నిర్వహిస్తున్న మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జరిగింది. రెవెన్యూ ఉద్యోగుల సంఘం వారు ఏర్పాటు చేసిన వేదికపై కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉద్యోగులకు ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతి కృష్ణారెడ్డి ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కోరారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాము నాలుగేళ్లుగా చేస్తున్న ప్రయత్నానికి నగర ప్రజలు మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకుడు వర్మ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణరాయపురం హౌసింగ్ బోర్డు ఇళ్లకు గిరాకీ

● మధురవాడ ఇళ్లకు లభించని ఆదరణ
● రూ.కోటి 95 లక్షల ఆదాయం



వేలం నిర్వహిస్తున్న అధికారులు

వెంకోజిపాలెం: హెచ్‌బీకాలనీలోని హౌసింగ్ బోర్డు కార్యాలయంలో మంగళవారం సంస్థకు చెందిన ప్లాట్‌లకు సంబంధించి వేలంపాట నిర్వహించారు. ఇందులో పెందుర్తి దరి కృష్ణరాయపురం, మధురవాడలోని 12 ఎంఐజీ, హెచ్ఐజీ ఇళ్లకు 9 ప్లాట్‌లు అమ్ముడయ్యాయి. మంగళవారం నిర్వహించిన వేలం ద్వారా సంస్థకు మొత్తం రూ.కోటి 92 లక్షలు ఆదాయం సమకూరింది. కృష్ణరాయపురంలోని ఎంఐజీలకు కనీస ధర రూ.16.60 లక్షలు నిర్ణయించగా రూ. 17.40 లక్షల నుంచి 22.75 లక్షల వరకు లబ్ధిదారులు పాడుకున్నారు. మధురవాడ(కొమ్మాది రోడ్డు)లోని 4 హెచ్ఐజీలకు ఒక్కోదానికి కనీస ధర 30.50 లక్షలు నిర్ణయించగా ఒకటి మాత్రమే అమ్ముడయ్యి రూ.33 లక్షలు ఆదాయం వచ్చింది. మధురవాడ ప్లాట్‌కు ఆశించిన స్థాయిలో ఆదరణ లభించకపోవడంతో అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన వేలానికి విశేష స్పందన లభించడంతో పాటు అధిక ఆదాయం కూడా వచ్చిందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహమూర్తి తెలిపారు. ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన పి.హనుమంతరావు వేలంపాటను పర్యవేక్షించారు. డీఈలు సుధాకర్, జయకుమార్, బాలకృష్ణ, ఏఈలు డీఎస్.ప్రకాశరావు, సౌభాగ్యరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు వేలం వేయనున్న స్థలాలు

హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే వేలం పాటలో కృష్ణరాయపురంలోని 258.61, 255.69, 253.75, 229.44, 204.17, 200.28, 154.17, 476.67 గజాల విస్తీర్ణం కలిగిన స్థలాలు అందుబాటులో ఉన్నాయి. చదరపు గజం కనీస ధరను రూ.15వేలుగా నిర్ణయించారు. అదే విధంగా మధురవాడలో 217.50, 126.66 గజాల స్థలాలకు కనీస ధర రూ.20 వేలు, పోతినమల్లయ్యపాలెంలో 73.33, 82.50 గజాల స్థలాలకు కనీస ధర రూ.25 వేలు నిర్ణయించారు.

28న విద్యుత్ కార్మికుల బహిరంగ సభ

జగదాంబ సెంటర్ : ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని ఐదు జిల్లాల విద్యుత్ కార్మికులతో ఈనెల 28న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇన్‌చార్జి డి.చంద్రశేఖర్ చెప్పారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో సభ జరుగుతుందన్నారు. కమిటీ కన్వీనర్ ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆ రోజు మధ్యాహ్నం కళాభారతి నుంచి ఈపీడీపీసీఎల్ సీఎండీ కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహిస్తామన్నారు.

'పీవీఆర్‌కే ప్రసాద్ గొప్ప వ్యక్తి'

విశాఖపట్నం : అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన విశాఖపట్నం పోర్టుకు పునాది వేసిన పోర్టు మాజీ చైర్మన్ పీవీఆర్‌కే ప్రసాద్ గొప్ప వ్యక్తి అని విశాఖపట్నం పోర్టు రిటైర్డ్ ఆఫీసర్లు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు వి.రొక్కం పేర్కొన్నారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో పీవీఆర్‌కే ప్రసాద్ సంతాప సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రొక్కం మాట్లాడుతూ పీవీఆర్‌కే ప్రసాద్ ఆకస్మిక మరణం రాష్ట్రంతో పాటు దేశానికి తీరని లోటు అన్నారు. ఆయన విశాఖపట్నం పోర్టు ట్రస్టు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మొదటి సంవత్సరంలోనే పోర్టు అభివృద్ధికి బాటలు వేశారన్నారు. వ్యాపారంలో విశాఖ పోర్టుకు మొదటి స్థానాన్ని తెచ్చి భారత ప్రభుత్వం మన్ననలు పొందారన్నారు. కాలుష్య నివారణకు పోర్టు ఆవరణలో గ్రీన్ బెల్ట్ ను అభివృద్ధి చేసిన ఘనత ప్రసాద్‌కే దక్కుతుందన్నారు. అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎస్‌వి భాస్కరరావు మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు అభివృద్ధికే కాకుండా విశాఖ నగర అభివృద్ధికి పీవీఆర్‌కే ప్రసాద్ ఎంతో కృషి చేశారన్నారు. విశాఖ తీరంలో అక్వా స్పోర్ట్సు కాంప్లెక్స్ రావడానికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డాక్టర్ జి.రామాంజనేయులు, పి.మరిడియ్య, పి.బంగారు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

భీమునిపట్నం	9440608900	పద్మనాభం	9866067849
భీమిలి రూరల్	9490300587	తగరపువలస	9440527387
ఆనందపురం	9440133294	సాగర్‌నగర్	7396085775
మధురవాడ	9440326758	సింహాచలం	9397870137
ఎండాడ	7794841122	పీఎం పాలెం	9440131379
		కొమ్మాది	9441663044

జాతీయ రహదారి విస్తరణకు శ్రీకారం

ఆక్రమణల తొలగింపు పనులు ప్రారంభం

తగరపువలస: తగరపువలస జాతీయ రహదారి వెడల్పు చేసే కార్యక్రమాన్ని అధికారులు మంగళవారం నుంచి ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగిస్తున్నారు. ప్రస్తుతం ఈ రహదారి నాలుగులైన్లతో ఉంది. దీనిని ఆరు లైన్లగా విస్తరిస్తుండడం వల్ల ఇరువైపులా ఉన్న దుకాణాలను, గృహాలను పొక్లెయినర్‌తో తొలగిస్తున్నారు. 5వ నంబరు జాతీయ రహదారిలో అనేక ప్రధాన రహదారులు కలిసే ఆనందపురం రాజాపులోవల మధ్య ఉన్న పది కిలోమీటర్లను ముందుగా విస్తరించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం ఇటీవల సర్వే నిర్వహించారు. విస్తరణకు అడ్డంగా ఉన్న దుకాణాలు, ఇళ్ల యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ తొలగింపు కార్యక్రమాన్ని మంగళవారం తగరపువలస వ్యాపార సెలవు దినంగా ఉండటం వల్ల ప్రారంభించారు. ఈ రహదారిలో రెండు షర్సింగ్ హోమ్‌లు, 83 చిన్న దుకాణాలు, ఇతర ముఖద్వారాలను తొలగిస్తున్నారు. ముందుగా తగరపువలస కూడలి ప్రాంతంలో ఉన్నవాటిని తొలగించి తర్వాత ఇతర ప్రాంతాలను విస్తరిస్తారని అధికార వర్గాల ద్వారా తెలిసింది. అధికారులు మార్కింగ్ ఇచ్చిన మేరకు చాలామంది యజమానులు స్వచ్ఛందంగా తొలగించేందుకు ముందుకు వచ్చారు. ఈ రహదారిలో ప్రస్తుతం జాతీయ రహదారికి ఇరు వైపులా 12 అడుగుల వెడల్పుతో రెండు సర్వీసు రోడ్లు ఉన్నాయి వీటిని సాధారణ రోడ్ల మాదిరిగా చేసి, వాటికి అనుబంధంగా మరో రెండు సర్వీసు రోడ్లు నిర్మిస్తారు. అధికారులు రూపొందించిన ఈ అంచనాల వల్ల ప్రస్తుతం తగరపువలస బైపాస్ రోడ్లలో ఉన్న అనేక దుకాణాలు, వ్యాపార సంస్థలను పూర్తిగా తొలగించవలసి ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని వారం పది రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.



ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు

మంత్రి గంటా దృష్టికి స్థానిక సమస్యలు

కొమ్మాది : జీవీఎంసీ నాలుగో వార్డులో నెలకొన్న సమస్యలను స్థానిక నేతలు మంత్రి గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వచ్చారు. వార్డు పరిధిలోని తుమ్మిర గెడ్డ జలాశయంలో పూడికలు తొలగించి, చుట్టూ ఉన్న గట్టు ఎత్తు పెంచితే నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, సుమారు లక్షమంది ప్రజల తాగునీటి అవసరాలకు సరిపోతాయని చెప్పారు. అలాగే నాలుగు, ఐదు వార్డుల్లో ఉన్న మాస్టర్ ప్లాన్ రోడ్డును అభివృద్ధి పరచాలని, రోడ్డుపై ఉన్న ఆక్రమణలు తొలగించాలని, నాలుగో వార్డు రామాలయానికి ఎదురుగా ఉన్న జీవీఎంసీకి చెందిన మూడు వేల గజాల స్థలాన్ని రైతు బజారుకు కేటాయించాలని కోరారు. అనంతరం పై సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాలుగో వార్డు అధ్యక్షుడు గొలగాని సన్యాసిరావు, జిల్లా అర్బన్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మన్యాల సోమయ్య, వార్డు మహిళా అధ్యక్షురాలు బోయ రమాదేవి, జిల్లా ప్రచార కార్యదర్శి షేక్ జహరానా, పార్టీ సీనియర్ నాయకుడు ఈఎన్ఎస్ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న సేవలో అరకు ఎంపీ



సింహాచలం: అరకు ఎంపీ కొత్తపల్లి గీత కుటుంబ సమేతంగా వరాహ లక్ష్మీ నృసింహ స్వామిని మంగళవారం దర్శించుకున్నారు.దేవాలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఎంవీ కృష్ణమాచార్యులు వారికి ఆహ్వానం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు.

'ఏకాగ్రత సాధనకు ధ్యానమే ఏకైక మార్గం'

సాగర్‌నగర్: ఏకాగ్రతను సాధించడానికి, ఒత్తిడి నుంచి దూరంగా ఉండడానికి ధ్యానమే ఏకైక మార్గమని శాస్త్రీయంగా నిరూపితమైందని ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ ఇస్కాన్‌కు చెందిన సెంటర్ ఫర్ హ్యూమనిటీ అండ్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ప్రతినిధి పి.శ్రీనాథ్ తెలిపారు. గీతం విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సదస్సులో మనసును అదుపులో ఉంచుకునే కళ అనే అంశంపై ఆయన ప్రసంగించారు.బాహ్య ప్రపంచంలోని వివిధ రకాల ఆకర్షణలకు తేలికగా లోబడే బలహీనమైన మనసు కలిగిన వారి వల్ల సమాజంలో హింసా ప్రవృత్తి పెరుగుతుందన్నారు. నేటి తరం యువతీ యువకులకు లైఫ్‌స్టైల్ మేనేజ్‌మెంట్ అవసరమన్నారు. భారతదేశ ప్రాచీన సంపదగా పేర్కొనే ధ్యానమార్గం మనసును , ఇంద్రియాలను అదుపులో ఉంచేదిగా విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆస్పత్రికి యాంటీ స్నేక్ వైరల్ అందజేత

తగరపువలస: మండలంలో ఇటీవల పాము కాటు మరణాలు ఎక్కువ కావడంతో దివీస్ యాజమాన్యం తగరపువలస ఈఎస్ఐ ఆస్పత్రికి యాంటీ స్నేక్ వైరల్ వ్యాక్సిన్‌ను మంగళవారం అందించింది. కార్యక్రమంలో దివీస్ తరపున డి.సురేష్ కుమార్, నాగరాజు, పైడినాయుడు, ఈఎస్ఐ వైద్యుడు డాక్టర్ సూర్యారావు పాల్గొన్నారు.

'మంత్రి దృష్టికి గ్రామ కంఠం సమస్య'

సింహాచలం : పంచగ్రామాల్లో మరెక్కడా లేని విధంగా అడివివరంలో మాత్రమే గ్రామకంఠం భూముల విషయంలో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యకు మూలమైన సెక్షన్ 22/ఎ రద్దుకు కృషిచేయాల్సిందిగా మంత్రి గంటా శ్రీనివాసరావును కోరతామని అడివివరం సహకార సంఘం పాలకమండలి అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి తెలిపారు. స్థానిక శ్రీనివాసా కల్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాదాయశాఖకు చెందిన సెక్షన్ 22/ఎ కారణంగా అడివివరం గ్రామకంఠంలో నివసిస్తున్న ప్రజలు సొంత ఆస్తులు ఉన్నా, ఏమీ లేనివారితో సమానంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేవాదాయ శాఖ సెక్షన్ 22/ఎ వల్ల జాతీయ బ్యాంకులు అడివివరం గ్రామ కంఠంలోని భూముల దస్తాలను తనఖా పెట్టుకుని రుణాలు ఇచ్చేందుకు వెనుకాడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలచే గ్రామ ప్రజల కోసమే ఏర్పాటు చేసిన అడివివరం సహకార సంఘం ద్వారా గ్రామస్థులకు రుణాలు మంజూరు చేసేందుకు వీలుగా త్వరలో జరగనున్న పాలకమండలి సమావేశంలో ప్రత్యేక తీర్మానం చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.సమావేశంలో అడివివరం సంఘం డైరెక్టర్లు మజ్జి సూరిబాబు, రాజనాల సత్యారావు, టీడీపీ స్థానిక నేతలు ఎన్. అప్పారావు, తాలాడ రామారావు, ముగ్గు కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కర్రి అప్పలస్వామి

చంద్రన్న బీమా పంపిణీ

కొమ్మాది: బక్కన్నపాలెంకు చెందిన శ్రీరంగం శేషు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో చంద్రన్న బీమా పథకం పరిహారం కింద తొలివిడతగా రూ.5వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. టీడీపీ నాలుగో వార్డు అధ్యక్షుడు గొలగాని సన్యాసిరావు మృతుడి భార్య నీలిమకు మంగళవారం అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యల్లంనాయుడు, గురునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణపై చర్యకు వినతి



తహసీల్దార్ గంగాధరరావుకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

భీమునిపట్నం: భీమిలి మండలం చేపలదిబ్బడిపాలెంలోని ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మిస్తున్న గృహాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోని నాగరాజు తహసీల్దార్ గంగాధరరావును కోరారు. ఈమేరకు మంగళవారం ఆయన తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో గ్రామస్థులు సూరాడ రవి, ఉమ్మిడి ఎల్లాజీ, చినమాన పోతురాజు ఉన్నారు.

గ్రామీణ వైద్యుల సంఘం హర్షం

ఆనందపురం: గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీలకు తగిన గుర్తింపునిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మండల గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

వేములవలసలో మంగళవారం సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వైద్యుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.నారాయణరావు, సుధాకరరెడ్డి మాట్లాడుతూ తమ 40 ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. తమకు ప్రత్యేక శిక్షణ అందించి సర్టిఫికెట్ ఇస్తూ చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొనడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు.

ప్రత్యేక గుర్తింపు కోసం కృషి చేసిన తమ సంఘం రాష్ట్ర ఫెడరేషన్ నాయకులు రాజా, సిద్ధార్థ, గణపతి, అచ్చిరెడ్డి, జంగం జోషిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఉత్సాహంతో అక్టోబర్ 2వ తేదీన నిర్వహించనున్న గ్రామీణ వైద్యుల రాష్ట్ర మహాసభకు విశేషంగా తరలివచ్చి విజయవంతం చేయాలని మండల ప్రతినిధులు కోరారు.

నూతన దంపతులకు మంత్రి గంటా ఆశీర్వాదం

ఆనందపురం: మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన టీడీపీ నేత, మాజీ మండల అధ్యక్షుడు కాకర వెంకటరమణ ఇంటిని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు మంగళవారం సందర్శించారు. ఇటీవల వివాహం జరిగిన కాకర వెంకటరమణ కుమార్తె అనూష, రవికుమార్ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భీమిలి మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ కోరాడ నాగభూషణరావు, ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బి.మణికంఠనాయుడు, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు బమ్మిడి ఉమ, మాజీ మండలాధ్యక్షుడు కోరాడ రాజబాబు, వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, వుడా మాజీ డైరెక్టర్ గంట్రెడ్డి స్వామినాయుడు, తహసీల్దార్ ఈశ్వరరావు, గాడు వెంకటప్పడు తదితరులు పాల్గొన్నారు.



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న మంత్రి గంటా

సినిమా గైడ్

తగరపువలస

తాతా: మాయా మహల్

చిట్టివలస

సప్తగిరి: ఫిదా

గణేష్: గౌతమ్ నంద

మధురవాడ

దుర్గ: నక్షత్రం

ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు


రోగులకు పండ్లు, రొట్టెలు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భీమునిపట్నం: రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ నేత చిరంజీవి జన్మదినవేడుకలు మంగళవారం పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి మైలపల్లి లక్ష్మణరావు, పీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి కదిరి జగన్నాథం, మాజీ కౌన్సిలర్ పాసి స్వర్ణలత, కాంగ్రెస్ నాయకులు పాసి మధు, వాడమొదల సత్తిరాజులు, తెడ్డు రామదాసు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం


టీచర్లను సన్మానిస్తున్న బీమందొరపాలెం గ్రామస్థులు

భీమునిపట్నం (రూరల్): ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదేళ్లపాటు సేవలు అందించి బదిలీ అయిన ఇద్దరు ఉపాధ్యాయులను భీమందొరపాలెం గ్రామస్థులు మంగళవారం సన్మానించారు. గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు వైవీ రమణ, గణేష్‌కుమార్ ఇటీవల ఇక్కడ నుంచి మరో పాఠశాలకు బదిలీ అయ్యారు. పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయిని అరుణాదేవి అధ్యక్షతన గ్రామస్థులు మొల్లి దేముడు, మైలపల్లి నల్లయ్య, జోగనాగరాజు తదితరులు ఆ ఇరువురి ఉపాధ్యాయును సన్మానించి, జ్ఞాపిక అందించారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటుకు నిర్ణయం

పద్మనాభం: వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించిందని వ్యవసాయశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ పి.శివప్రసాద్ చెప్పారు. మండలంలోని కోరాడ గ్రామంలో ప్రకృతి సేద్యం పద్ధతిలో పండించిన పంటలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతివ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండడంతో పాటు తక్కువ నిర్వహణ వ్యయం అవుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని రైతులకు చేరువ చేయడానికి ఇప్పటివరకు జిల్లాలోని 13 మండలాల్లో 20 బ్లాకులను ఏర్పాటు చేసి 7,234 మంది ద్వారా ప్రకృతి వ్యవసాయం చేయిస్తున్నామన్నారు. పురుగుమందులు లేని పంటలు పండించడానికి అవసరమైన మందులు సరఫరాకు 30 షాపులను కూడా ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తదితర ఎరువుల తయారీకి 199 దేశవాళీ ఆవులను రైతులకు సరఫరా చేశామని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట వ్యవసాయశాఖ ఏడీ సీహెచ్ సుబ్రహ్మణ్యం ఏవో ఎల్.ఎ.కాంతమ్మ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

మధురవాడ : మిథిలాపురి వుడాకాలనీ సమీపంలోని రెవెన్యూ కాలనీలో బుధవారం నుంచి గణపతి మట్టి ప్రతిమలను బుధవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు టి.సాయిప్రకాశ్ తెలిపారు. కాలుష్య నియంత్రణ బోర్డు సహకారంతో ప్రకృతి సంస్కృతి సంస్థ ఈ కార్యక్రమం చేపడుతోందని తెలిపారు.

మురుగునీటి మడుగులా చెరువు

గ్రామంలోని మురుగునీరు మళ్లింపు
వ్యర్థాలు పడేస్తున్న గ్రామస్థులు
దుర్గంధభరితంగా పరిసరాలు


మురుగునీటితో నిండిన చెరువు

తగరపువలస: ఒకనాడు మంచినీటితో కళకళలాడిన చెరువు నేడు దుర్గంధభరితమైంది. గ్రామస్థుల వాడుక నీటి వనరుగా ఉపయోగపడిన ఆ చెరువు నేడు భరించలేనంత దుర్గంధం వెదజల్లుతోంది. వివరాలిలా ఉన్నాయి... తగరపువలస గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో 1974లో పంచాయతీ అధికారులు ఈ చెరువును భీమిలి మునిసిపాలిటీకి అప్పగించారు. కానీ అప్పటి నుంచి అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ చెరువు మురుగునీటి మడుగులా తయారైంది. గ్రామంలోని డ్రైనేజీలను ఈ చెరువుకు అనుసంధానం చేయడంతో పెద్ద ఎత్తున మురుగునీరు పేరుకుపోయింది. అంతేకాకుండా స్థానికులు ఈ చెరువులో చెత్తాచెదారం పడేయడంతో డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఇంకొంత మంది చెరువు స్థలాన్ని ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు.

జోనల్ అధికారులు స్పందిం చి గ్రామంలోని డ్రైనేజీలను ఈ చెరువులోకి మళ్లిం చకుండా చేయాలని, చెరువు పూడికలు తొలగించా లని, ఆక్రమణలు తొలగించి, చెరువు అభివృద్ధి పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం

ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్‌మూర్తి


అప్పలనాయుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి

సాగర్‌నగర్: తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి కార్యకర్తలే బలమని, సుశిక్షితులైన కార్యకర్తలను తయారు చేయడానికి పార్టీ నిరంతర శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని టీడీపీ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్‌మూర్తి అన్నా రు.ఉత్తరాంధ్ర జిల్లాలో టీడీపీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమాల ప్రారంభ సందర్భంగా తనను కలిసిన శిక్షణ కేంద్రం అధ్యక్షుడు కలిశెట్టి అప్పలనాయుడిని మంగళవారం ఆయన సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్లాలని, ఎక్కువ మంది ప్రయోజనం పొందేలా కృషి చేయాలని సూచించారు.

గురుకుల ప్రవేశాల దరఖాస్తు గడువు పొడిగింపు

సింహాచలం: జిల్లాలోని మత్స్యకార బాలికల కోసం ప్రత్యేకంగా ఈ ఏడాది నుంచి భీమిలి నియోజకవర్గం అన్నవరం గ్రామంలో ప్రారంభించనున్న బాలికల గురుకుల పాఠశాల ప్రవేశాల దరఖాస్తుల గడువును పొడిగిస్తున్నట్టు సింహాచలంలోని మహాత్మాజ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతలు సంక్షేమ గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, కన్వీనర్ కేబీబీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ప్రకటించిన ప్రకారం సోమవారంతో గడవు ముగిసింది. 5వ, 6వ తరగతులలో ప్రవేశాలకు మత్స్యకార బాలికలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థినుల నుంచి కూడా దరఖాస్తులు స్వీకరించనున్న నేపథ్యంలో ఈనెల 24వ తేదీ వరకు దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్టు తెలిపారు. 9866559620 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

మట్టి గణపతులను పూజిద్దాం..

ఎండాడ: మట్టి గణపతులను పూజిద్దాం...పర్యావరణాన్ని కాపాడుదామని స్వాతి ప్రమోటర్స్ ఎంవీపీ శాఖ జీఎం చంద్రశేఖర్, ఏజీఎం డాక్టర్ నళినీ కుమారి పిలుపునిచ్చారు. ఎండాడ పోలమాంబ ఆలయ ప్రాంగణంలో మంగళవారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏజీఎంలు పద్మ, సత్యనారాయణ, సీతారాం పాల్గొన్నారు.


మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న స్వాతి ప్రమోటర్స్ జీఎం చంద్రశేఖర్

రసాయన విగ్రహాలు వాడొద్దు..

సాగర్‌నగర్: వినాయకచవితి పర్యావరణ హితమైన పండగగా జరపాలని ముఖ్యంగా ప్రమాదకర రసాయనాలతో కూడిన విగ్రహాలను, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసే విగ్రహాలకు దూరంగా ఉండాలని కోరుతూ గీతం విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్ర విభాగం విద్యార్థులు బుధవారం విశ్వవిద్యాలయం ఆవరణలో భారీ ర్యాలీ నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.అరుణలక్ష్మి ర్యాలీని ప్రారంభించారు. గీతం పర్యావరణ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మారుతి మాట్లాడుతూ ఏటా వినాయక చవితి సమయంలో మట్టి ప్రతిమలను విద్యార్థులకు, అధ్యాపకులను పంపిణీ చేస్తున్నామని, ఈఏడాది వెయ్యికి పైగా ప్రతిమలను పంపిణీ చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ స్వామి, సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు

సిట్‌కు ఫిర్యాదుపై దర్యాప్తు


గ్రామస్థులతో మాట్లాడుతున్న రెవెన్యూ సిబ్బంది

కొమ్మాది: మధురవాడ సర్వే నంబర్ 214లోని ప్రభుత్వ భూమిలో కొంత భాగాన్ని గతంలో ప్రభుత్వం పేదలకు పట్టాలు పంపిణీ చేసింది. ఆ స్థలంలో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకున్నారు. కాగా ఖాళీ స్థలాలను కొంత మంది ఆక్రమించుకుని, నకిలీ పట్టాలు సృష్టించి విక్రయాలకు పాల్పడుతున్నారని కిలాని పోలినాయుడు సిట్‌కు ఫిర్యాదు చేయడంతో విశాఖ రూరల్ తహసీల్దార్ భాస్కరరెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ రాంబాయి దర్యాప్తు చేపట్టారు. సర్వేయర్ అప్పన్నతో కలిసి క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేపట్టారు. దీనిపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందిస్తామని ఆర్ఐ తెలిపారు. ఆమె వెంట వీఆర్వో అప్పారావు ఉన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఆనందపురం: మండలంలోని భీమన్నదొరపాలెం పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన బలివాడ గణేష్ పట్నాయక్, వై.వెంకటరమణలను గ్రామస్థులు మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ జోగ నాగరాజు , ఉప సర్పంచ్ మొల్లి దేముడు, వార్డు మెంబరు మైలపల్లి నల్లయ్య, పాఠశాల హెచ్.ఎం.అరుణాదేవి పాల్గొన్నారు.

వరి సాగులో మెళకువలు అవలంబించాలి

ఆనందపురం: వరి సాగులో మెళకువలను అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని వ్యవసాయ సహాయ సంచాలకుడు సీహెచ్.సుబ్రహ్మణ్యం తెలిపారు.మంగళవారం మండలంలోని పొడుగుపాలెం, బి.పి.కల్లాలు పంచాయతీలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో దమ్ము చేసేటప్పుడు ఎకరానికి 50 కిలోలు డీఏపీ, 25 కిలోల యూరియా, 20 కిలోల ఎంవోపీ వేసినట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు.దమ్ములో డీఏపీతో పాటు జింక్ సంబంధిత ఎరువులు వేయకూడదని సూచించారు.అనంతరం వ్యవసాయంలో సమర్ధ సాగు నీటి యాజమాన్యంపై 40 మంది రైతులకు శిక్షణ అందించి, రైతులకు జింక్ సల్ఫేట్ ప్యాకెట్లను అందించారు.

టీడీపీ విజయాన్ని కాంక్షిస్తూ పూజలు



సింహాచలం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సింహాచలం ప్రాంతానికి చెందిన ఆ పార్టీ నేత, అడివివరం సహకార పరపతి సంఘం పాలకమండలి అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి సారధ్యంలో వరాహలక్ష్మీ నృసింహస్వామికి మంగళవారం పూజలు చేశారు. దీనిలో భాగంగా మంగళవారం ఉదయం కొండదిగువ తొలి పావంచా వద్ద కొబ్బరికాయ లు కొట్టి టీడీపీ అభ్యర్థికి విజయం చేకూర్చాలంటూ ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నగర వాణిజ్య విభాగం కార్యదర్శి రాజనాల సత్యారావు, సొసైటీ డైరెక్టర్లు రాజా, గోపీ కిషోర్, మజ్జి సూరిబాబు, ఎన్.అప్పారావు, కొలుసు రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉలిక్కిపడిన ఉద్యోగులు

ఉద్యోగ భద్రతపై షిప్‌యార్డు ఉద్యోగుల్లో ఆందోళన

ఎస్సార్ పెట్రోలియం సంస్థకు ఆస్తుల అటాచ్ ఉత్తర్వులపై చర్చ

ప్రశ్నార్థకంగా రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులు



షిప్‌యార్డు మెయిన్ గేటు

మల్కాపురం: హిందుస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్(హెచ్‌ఎస్‌ఎల్)కు చెందిన పలు ఆస్తులను ఎటాచ్‌మెంట్ చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని తెలియడంతో సంస్థ ఉద్యోగులు ఉలిక్కిపడ్డారు. ఉద్యోగ భద్రత, షిప్‌యార్డు భవితవ్యంపై వారిలో ఆందోళన నెలకొంది. మంగళవారం సంస్థ కార్యాలయంలో ఏ ఇద్దరు కలిసినా దీని గురించే చర్చ సాగింది. కన్నతల్లిలా ఆదరించిన సంస్థకు ఎంత కష్టమొచ్చిందని ఆవేదన చెందారు. షిప్‌యార్డును ఆర్థిక పునర్ వ్యవస్థీకరణ చేయడం ద్వారా సంస్థ పురోగతి సాధిస్తుందని భావిస్తున్న ఉద్యోగులు, గుర్తింపు యూనియన్ నాయకులు, వివిధ కార్మిక సంఘాల నేతలు ఆందోళనకు గురయ్యారు. 2010లో షిప్‌యార్డును రక్షణ శాఖలో విలీనం చేసినపుడు కేంద్రప్రభుత్వం ఆర్థిక పునర్ వ్యవస్థీకరణ కింద రూ.825 కోట్లు మంజూరు చేసినప్పటికీ ఆ నిధులను నేరుగా షిప్‌యార్డుకు ఇవ్వకుండా సంస్థ వివిధ రూపాల్లో ఉన్న అప్పులను తీర్చేందుకు బదలాయించింది. ప్రస్తుతం షిప్‌యార్డులో 11184 నౌక నిర్మాణం పనులు మాత్రమే జరుగుతున్నాయి. ఇంకే పనులు జరగడం లేదు. షిప్‌యార్డును 2010లో రక్షణ శాఖలోకి విలీనం చేశారు. కానీ రక్షణ శాఖ నుంచి ఒక్క ఆర్డరు కూడా లేదు. దీంతో ఆర్డర్లు లేక మరింత ఆర్థిక ఇబ్బందులలో షిప్‌యార్డు కూరుకుపోయింది. అప్పటిలో రక్షణ శాఖ ఎల్‌పీడీసీ అనే నౌక నిర్మాణ ఆర్డర్లు ఇస్తామని ప్రకటించింది. కానీ నేటి వరకు కూడా ఇవ్వలేదు. దీని వల్ల కూడా షిప్‌యార్డుకు నష్టమే కలిగిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రక్షణ రంగంలో ఉన్న గోవా షిప్‌యార్డుకు సుమారు రూ.50వేల కోట్లు, ముంబైలో ఉన్న మజగాన్ డాక్‌కు సుమారు లక్షవేల కోట్ల రూపాయల నౌక నిర్మాణ ఆర్డర్లను ఇచ్చిన రక్షణ శాఖ విశాఖ హిందుస్థాన్ షిప్‌యార్డు విషయానికి వచ్చేసరికి మొండి చేయి చూపించింది. షిప్‌యార్డుకు ఇంతటి మోరమైన పరిస్థితి రావడానికి స్థానిక ప్రజాప్రతినిధులే కారణమని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల్లో ఆందోళన

షిప్‌యార్డు ఆస్తుల అటాచ్‌మెంట్ వార్త వెలుగులోకి రావడంతో విశ్రాంతి ఉద్యోగులు భయాందోళన చెందుతున్నారు. రిటైర్డ్ అయి.... ఏళ్ల గడస్తున్నా, వారికి వేతన ఒప్పందం బకాయిలు, సెలవుల బకాయిలు నేటి వరకు చెల్లించలేదు. పదవీ విరమణ పొంది ఆయా బకాయిల కోసం ఎదురుచూస్తున్న వారు దాదాపు రెండువేల మంది ఉంటారు. వీరికి ఒక్కొక్కరికి వేతన ఒప్పందం కింద రెండులక్షలు, సెలవుల బకాయిల కింద మూడు నుంచి నాలుగు లక్షల రూపాయలను షిప్‌యార్డు యాజమాన్యం చెల్లించాల్సి ఉంది. ఇప్పుడు ఆస్తుల అటాచ్‌మెంట్ వల్ల వీరి బకాయిల చెల్లింపు ప్రశ్నార్థకంగా మారింది. రెండునెలల ముందు ప్రస్తుత ఉద్యోగులకు వేతన ఒప్పందం బకాయిలను ఈ నెలలో చెల్లిస్తామని యాజమాన్యం ప్రకటించింది. కాని ఇప్పటి వరకు చెల్లించకపోవడంతో దాని గురించి కూడా స్పష్టత కానరావడం లేదు.

ఆందోళన కలిగించింది



షిప్‌యార్డు ఆస్తుల అటాచ్‌మెంట్ వార్త ఎంతో ఆందోళన కలిగించింది. తమలాంటి ఉద్యోగులు ఎంతో మంది ఉన్నారు. వారందరికీ లక్షలలో షిప్‌యార్డు బకాయి ఉంది. ఇప్పుడు అటాచ్‌మెంట్ అంటున్నారు. మరి మా పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు.

-బి.సత్యానందరావు, షిప్‌యార్డు రిటైర్డ్ ఉద్యోగి

మా బకాయిలు ఎప్పుడు వస్తాయో..



షిప్‌యార్డు ఆస్తుల అటాచ్‌మెంట్ వార్తతో ఆందోళన చెందాం. ఇప్పటికే అతి తక్కువ పెన్షన్, దీనికి తోడు వైద్యసదుపాయం లేదు. ఈ రెండు ఇబ్బందులు పడుతుండగానే ఆస్తుల అటాచ్‌మెంట్ అనే ప్రకటన వచ్చింది. మరి మా బకాయిలు ఎప్పుడొస్తాయో...

-పంచదార్ల ఎల్లారావు, షిప్‌యార్డు రిటైర్డ్ ఉద్యోగి

షిప్‌యార్డును రక్షించుకోవాలి



షిప్‌యార్డు చాలా ప్రమాదకర పరిస్థితిలో ఉంది. సంస్థలో ఉండే కార్మిక నాయకుల్లో చైతన్యం లేదు. ఇంతటి పరిస్థితి వస్తే మౌనంగా ఉన్నారు. వెంటనే ఆందోళన కార్యక్రమాలు చేపట్టి షిప్‌యార్డును రక్షించుకోవాలి. ఒక్క ఎస్సార్ కంపెనీ కాదు జీఎంఈఎల్ సంస్థ బకాయిలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. దీని నుంచి కూడా ప్రమాదం పొంచి ఉంది. అందువల్ల అధికారులు స్పందించి ప్రభుత్వాలను ఒప్పించే విధంగా కృషిచేయాలి.

-గడసాల అప్పారావు, షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి

పట్టాల పంపిణీలో అక్రమాలపై దర్యాప్తు!

• రెవెన్యూ సిబ్బందిపై విచారణకు కలెక్టర్ ఆదేశం

విశాఖపట్నం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): విశాఖలో నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీలో చోటుచేసుకున్న అక్రమాలపై కలెక్టర్ దర్యాప్తునకు ఆదేశించారు. నగర పరిధిలోని ఏడు మండల రెవెన్యూ కార్యాలయాల పరిధిలో పేదలకు 296 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జూలై నెలలో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పట్టాలు అందజేశారు. సుమారు 21,225 మంది లబ్ధిదారులకు రూ.3,606 కోట్ల విలువైన 16.04 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని అందజేసిన సంగతి తెలిసిందే. పట్టాల పంపిణీలో పారదర్శకత ఉందా లేదా అనే దానిపై రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్‌టీజీ) ద్వారా సర్వే చేయిస్తామని సీఎం చంద్రబాబు ఆ రోజున ప్రకటించారు. ఈ మేరకు సుమారు ఐదు వేల మంది లబ్ధిదారులతో ఆర్‌టీజీ బృందం ఫోన్‌లో సంప్రతించి సర్వే నిర్వహించగా ఎక్కువ శాతం మంది పట్టాల పంపిణీ బాగుందని అభిప్రాయపడినా, రెవెన్యూ శాఖలో వివిధ హోదాలకు చెందిన 30 మంది సిబ్బంది పట్టాల కోసం లంచాలు అడిగారని ఫిర్యాదు చేశారు. ఈ నివేదిక సీఎం చంద్రబాబుకు అందడంతో విచారణ జరిపి లబ్ధిదారులు లంచాలు రూపంలో చెల్లించిన మొత్తాలను సంబంధిత రెవెన్యూ సిబ్బంది నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

వారంలో చర్యలు: కలెక్టర్

పట్టాల పంపిణీ కోసం లంచం తీసుకున్నారని వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వానికి వారం రోజుల్లో పూర్తి నివేదిక అందజేస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అవసరమైతే లబ్ధిదారులను మరోసారి విచారించి సంబంధిత సిబ్బందిని గుర్తిస్తామని చెప్పారు.

ఏడు వికెట్ల తేడాతో చాంపియన్ సీసీ విజయం

విశాఖపట్నం (స్పోర్ట్సు): వీడీసీఏ నిర్వహిస్తున్న జిల్లా ఐదో డివిజన్ లీగ్ టోర్నీలో భాగంగా మంగళవారం ఉక్కు స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో చాంపియన్ సీసీ ఏడు వికెట్ల తేడాతో స్పోర్ట్సు ఎలెవెన్‌పై ఘన విజయం సాధించింది. తొలి బ్యాటింగ్ చేసిన స్పోర్ట్సు ఎలెవెన్ 36.1 ఓవర్లలో 125 పరుగులకు ఆలౌట్ అయింది. సీహెచ్.హేమసుందర్ హాఫ్ సెంచరీ (50), వీసీహెచ్.సందీప్ 28 పరుగులు చేశారు. చాంపియన్ సీసీ బౌలర్లలో పి.సురేష్ నాలుగు, పీవీఎస్.రామారావు రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చాంపియన్ సీసీ 37 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది.

వైసీపీ వైపు మాజీ ఎమ్మెల్యే చూపు?

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

జిల్లాకు చెందిన ఒక మాజీ ఎమ్మెల్యే వైసీపీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలో ఓ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన రాష్ట్ర విభజన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరారు. మళ్లీ అదే స్థానం నుంచి 2014 ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం వస్తుందని భావించారు. అయితే అప్పటికే ఆరోపణలు వుండడంతో తెలుగుదేశం అధిష్ఠానం టిక్కెట్ ఇవ్వలేదు. తరువాత మరో అవకాశం ఇస్తామని పక్కనపెట్టింది. సీనియర్ అయిన తనకు ఎమ్మెల్సీగా అయినా అవకాశం ఇస్తారని ఆయన భావించారు. అది కూడా దక్కలేదు. దాంతో తీవ్రంగా నిరాశ చెందారు. పార్టీ వ్యవహారాలకు దూరంగా వుంటున్నారు. ఏడాదిన్నరలో మళ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. ఈసారైనా బరిలో దిగాలని ఇప్పటినుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రస్తుతం వున్న పార్టీలో టిక్కెట్ లభించే అవకాశాలు పెద్దగా కనిపించడం లేదు. పైగా తనను సిఫారసు చేసే నాయకులు ఎవరూ కనుచూపు మేరలో లేకపోవడంతో సొంత యత్నాలు ప్రారంభించారు. వైసీపీలో చేరితే ఎలా వుంటుందా? అని మంతనాలు సాగించారు. నియోజకవర్గంలో అనుచరులతో చర్చించారు. అంతా అనుకూలంగా వుండడంతో వైసీపీ పెద్దలను కలిశారు. పార్టీలో చేరతానని, తాను రెండుసార్లు గెలిచిన నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని కోరారు. అలా చేస్తే తన ఖర్చులను తానే భరిస్తానని, అంతే కాకుండా పక్కనే వున్న ఎస్‌సీ నియోజకవర్గం ఖర్చు కూడా తానే పెట్టుకుంటానని చెప్పినట్టు సమాచారం. అక్కడ అసెంబ్లీ టిక్కెట్ ఇవ్వడానికి కుదరకపోతే అనకాపల్లి ఎంపీగానైనా పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరినట్టు తెలిసింది. అయితే వైసీపీ అధిష్ఠానం మాత్రం జిల్లాలో కాకుండా విశాఖపట్నంలో ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేయాల్సిందిగా సూచించినట్టు తెలిసింది. ఆ నియోజకవర్గం నుంచి 2014 ఎన్నికల్లో బీజేపీ తరపున రాజుల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి గెలిచినందున, అక్కడ నిల్చొని గెలవాలని కోరినట్టు సమాచారం. దీనికి ఆయన పెద్దగా ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. ఏదేమైనా ముందు పార్టీలో చేరితే..ఆ తరువాత టిక్కెట్ సంగతి చూద్దామని వైసీపీ అధిష్ఠానం చెప్పినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంచి సందర్భం చూసుకొని చేరతానని మాజీ ఎమ్మెల్యే చెప్పినట్టు తెలుస్తోంది. ఈ చర్చల తరువాత కూడా ఆయన నియోజకవర్గంలో తన అనుచరులతో సమావేశమై పార్టీ మారబోతున్నామని, అందరూ సంసిద్ధులుగా వుండాలని కోరినట్టు తెలిసింది.

అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ రిఫరీ పరీక్షలో ఆంధ్ర క్రీడాకారులు ఉత్తీర్ణత

విశాఖపట్నం (స్పోర్ట్సు): ఇటీవల మహారాష్ట్రలో జరిగిన కిక్ బాక్సింగ్ అంతర్జాతీయ రిఫరీ, జడ్జి సెమినార్‌లో ఆంధ్ర క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఉత్తీర్ణత సాధించిన దుర్గా, ఆర్.వేణు, సునీల్ కుమార్, శామ్యూల్‌రాజ్, సంతోష్‌కుమార్, వినోద్ పుష్పలను రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి చేరాలని ఆకాంక్షించారు.

క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నవారికి అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు కరణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ అక్టోబరు 27,28,29 తేదీల్లో రామకృష్ణా బీచ్ వద్ద జాతీయ స్థాయి ప్రొఫెషనల్ కిక్ బాక్సింగ్ టోర్నీ నిర్వహించనున్నామని మంత్రి గంటాకు వివరించారు. ఆ టోర్నీ ట్రోఫీ ఆవిష్కరణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం కార్యదర్శి ఆనందబాలు తదితరులు పాల్గొన్నారు.

దూర ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం: ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తిరుపతి, సికింద్రాబాద్, బెంగళూరు, మల్దా టౌన్, హౌరా ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు ప్రవేశపెడుతున్న వాల్తేరు డివిజన్ డీసీఎం కో ఆర్డినేషన్ జి.సునీల్‌కుమార్ తెలిపారు.

సికింద్రాబాద్-విశాఖ

07016 నంబరు గల రైలు ఈనెల 24న (గురువారం) సాయంత్రం 5.55 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మర్నాడు ఉదయం 6.50 గంటలకు విశాఖ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07015 నంబరు గల రైలు ఈనెల 27న (ఆదివారం) సాయంత్రం 5.00 గంటలకు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 5.50 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది.

విశాఖ-తిరుపతి

07488 నంబరు గల రైలు ఈనెల 25న (శుక్రవారం) రాత్రి 7.20 గంటలకు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 8.10 గంటలకు తిరుపతి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07487 నంబరు గల రైలు ఈనెల 26న (శనివారం) రాత్రి 8.00 గంటలకు తిరుపతిలో బయలుదేరి మర్నాడు ఉదయం 10.30 గంటలకు విశాఖ చేరుతుంది.

బెంగళూరు-హౌరా వయా విశాఖ

02509 నంబరు గల రైలు ఈనెల 23న (బుధవారం) రాత్రి 11.40 గంటలకు కేఎస్ఆర్ బెంగళూరులో బయలుదేరి మర్నాడు రాత్రి 7.15 గంటలకు విశాఖ చేరి తిరిగి 7.35 గంటలకు బయలుదేరి మర్నాడు ఉదయం 10.55 గంటలకు హౌరా చేరుతుంది.

మల్దా టౌన్-బెంగళూరు వయా విశాఖ

02504 నంబరు గల రైలు ఈనెల 23న (బుధవారం) ఉదయం 6.50 గంటలకు మల్దా టౌన్‌లో బయలుదేరి మర్నాడు ఉదయం తెల్లవారు 2.10 గంటలకు విశాఖ చేరి తిరిగి ఇక్కడ నుంచి 2.30 గంటలకు బయలుదేరి అదేరోజు (గురువారం) రాత్రి 9.15 గంటలకు బెంగళూరు క్యాంట్ చేరుతుంది.ఈ మార్పులను ప్రయాణికులు గమనించ వలసిందిగా రైల్వే అధికారులు తెలిపారు.



ట్రిపుల్ తలాక్‌పై భిన్న స్వరాలు

ముస్లిం ధర్మంపై అవగాహన అవసరమంటున్న మతపెద్దలు

ఖురాన్ ఆజ్ఞలకు విఘాతం కలిగించకపోతే చట్టాన్ని స్వాగతిస్తాం

గోపాలపట్నం : కొద్ది నెలలుగా దేశంలో చర్చనీయాంశంగా మారిన ట్రిపుల్ తలాక్ అంశంపై అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ట్రిపుల్ తలాక్ అంశంపై పార్లమెంట్‌లో చట్టం చేయాలంటూ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఇస్లాం ధర్మానుసారం ప్రతి ముస్లిం జీవన విధానం షరియత్ అంటే ఇస్లాం చట్టాన్ని అనుసరించి ఉంటుంది. కుటుంబం, బంధువులు, ఇరుగుపొరుగు వారి హక్కులకు భంగం కలిగించకుండా శాంతియుత జీవనం గడపడం అనేది షరియత్ చెబుతుంది. ఖురాన్, హదీస్ గ్రంథాల ఆజ్ఞలపైనే ముస్లింలు జీవనం సాగిస్తారు. వివాహం, విడాకులు, ఆస్తి పంపకాలు ఇలా అన్ని అంశాలకు సంబంధించిన నిబంధనలతో పాటు, వాటిని ఉల్లంఘిస్తే శిక్షలు కూడా షరియత్‌లో ఉంటాయి. ప్రతి ముస్లిం షరియత్‌ను పాటిస్తారు. భారతదేశంలో కూడా ఇది అమలులో ఉంది. అయితే ఇటీవల ట్రిపుల్ తలాక్ అంశం కోర్టు వరకు చేరి చర్చనీయాంశమయింది. అయితే తలాక్ కోసం ఖురాన్, హదీస్‌లలో ఆజ్ఞలు ఉన్నాయి. ఈ విషయంపై అవగాహన లేకపోవడంతో ఇస్లాం ధర్మంలోని తీన్ తలాక్ వల్ల మహిళలకు అన్యాయం జరుగుతుందనే అపోహ ఉంది.

తలాక్ ఎప్పుడు తీసుకోవచ్చు..

భార్యాభర్తల పరస్పర హక్కులను ఇస్లాం ధర్మం ఎప్పుడూ గౌరవిస్తుంది. భార్య భర్త నుంచి విడాకులు కోరుకోవచ్చు. అదే విధంగా భర్త కూడా భార్య నుంచి విడాకులు కోరుకోవచ్చు. భార్య భర్త నుంచి దూరం కావలనుకుంటే 'ఖులా' అని, అదే భర్త తన భార్య నుంచి దూరం కావాలంటే ఆ ప్రక్రియను 'తలాక్' అని అంటారు. తలాక్ అనేది ఒక రోజులో జరిగే ప్రక్రియ కాదు. మూడుస్సార్లు తలాక్ అని చెప్పి భార్యను విడిచిపెట్టడం లేదా అకారణంగా భార్యను విడిచిపెట్టడాన్ని ఇస్లాం ధర్మం అంగీకరించదు. మూడు సార్లు ఫోన్‌లో లేదా, వాట్సాప్ సందేశాల ద్వారా తలాక్ చెప్పి విడాకులు తీసుకోవడం కూడా ఇస్లాంకు వ్యతిరేకం. భార్యభర్తలు మధ్య సఖ్యత దెబ్బతిని ఎటువంటి సందర్భంలోను ఇరువురు కలిసి ఉండలేమనే భావన ఇరువురిలోను కలిగితే ఖులా లేదా తలాక్‌కు వెళ్లాలి. దీని కోసం ఖురాన్ గ్రంథంలో ఈ విధమైన సూచనలు ఉన్నాయి.

భార్య రుతుస్రావ కాలం ముగిసిన తరువాత మొదటిసారిగా భార్యను విడాకులు కోరాలి. అంటే తలాక్ అడగాలి. అయితే భార్యకు మరుసటి నెల రుతుస్రావం జరిగే వరకూ వేచిచూసి ఒక వేళ భార్యభర్తలు కలిస్తే ఇద్దరు నిరభ్యరంతరంగా కలిసిపోవచ్చు అలా కాకుండా ఇరువురు విడాకులు తీసుకోవాలనే అనుకుంటే భార్య మూడు నెలల పాటు రుతుస్రావం జరిగే వరకూ వేచి ఉండి ప్రతి నెలా రుతుస్రావం కాలం ముగిసిన తరువాత భార్యను విడాకులు కోరాలి. అలా మూడు నెలల తరువాత భార్యకు భరణం ఇచ్చి విడాకులు తీసుకోవాలి. అయితే దీనిపై చాలా మందికి పూర్తిస్థాయిలో అవగాహన లేదు.

తలాక్.. అల్లాకు నచ్చని పని

ఇస్లాం ధర్మం ప్రకారం వివాహం అనేది భార్యభర్తల మధ్య పవిత్రమైన బంధం. భార్యభర్తలు పరస్పర హక్కుల్ని కాపాడుకుని ప్రేమాభిమానాలతో జీవించే విధానం. అయితే ఇలాంటి బంధాన్ని విడదీయడం ధర్మం ప్రకారం అల్లాకు నచ్చని పని. ఎటువంటి కారణం లేకుండా తలాక్ తీసుకోవడం, భార్య నుంచి దూరంగా ఉండటం, భార్యకు కష్టం కలిగించడం అనేది ఇస్లాంకు వ్యతిరేకం.

స్త్రీ హక్కులకు ప్రాధాన్యం

ఇస్లాంలో స్త్రీలకు ఎంతో గౌరవమైన స్థానం ఉంది. భర్త చనిపోతే భార్యకు మరొక వివాహం చేసుకోవడాన్ని ఇస్లాం ధర్మం సమ్మతిస్తుంది. అదే విధంగా వరకట్నం వంటి సామాజిక రుగ్మతులకు ఇస్లాం పూర్తిగా వ్యతిరేకం. అదే విధంగా తల్లిదండ్రుల ఆస్తులపై స్త్రీలకు షరియత్ ప్రకారం హక్కు కల్పిస్తుంది. భర్త నుంచి వేరైతే వారి జీవన భృతి కల్పిస్తుంది. వివాహ సమయంలో కూడా స్త్రీ, పురుషులు ఇద్దరు ఇష్టపడితేనే వివాహం చేస్తారు. అయితే వీటిపై పూర్తి స్థాయిలో పరిజ్ఞానం లేక చాలా మందిలో అపోహలు ఉన్నాయి. ఆ అపోహలు తొలగితే ఇస్లాం ధర్మం స్త్రీలకు ఇచ్చే ప్రాధాన్యత అర్థమవుతుంది.

తలాక్‌పై అపోహలున్నాయి



ట్రిపుల్ తలాక్‌పై జనాల్లో అపోహ ఉంది. తలాక్ అనేది పూర్తిగా ఇస్లాం షరియత్‌కు సంబంధించిన అంశం. మూడు సార్లు తలాక్ అని చెప్పి భార్య నుంచి విడిపోవడం, వాట్సాప్ సందేశాల ద్వారా విడిపోవడం ఇస్లాంకు పూర్తిగా వ్యతిరేకం. తలాక్ సంబంధించి నిబంధనలు ఉన్నాయి. వాటిని కచ్చితంగా పాటించాలి. ఈ విషయాన్ని రాజకీయం చేయరాదు. ఖురాన్ ఆజ్ఞకు భంగం కలుగకుండా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా ముస్లిలందరూ స్వాగతిస్తారు.

సయ్యద్ సంషుద్దీన్, జిల్లా అడిషనల్ ఖాజీ, విశాఖపట్నం

రాజకీయ కోణంలో చూస్తున్నారు



తీన్ తలాక్ అంశాన్ని రాజకీయ కోణంలో చూడడం తగదు. ఇస్లాం షరియత్‌పై ఎటువంటి అవగాహన లేకపోవడంతో చాలా మంది ఇస్లాం ధర్మంపై, ముస్లింల ఆచార వ్యవహారాలపై అపోహపడుతున్నారు. అయితే దేశంలో ఏధర్మంపై లేని విధంగా ముస్లింలు ఏం తినాలి, ఎలా జీవించాలి అనే విషయాలపై కొందరు రాజకీయ నేతలు శ్రద్ధచూపడం రాజ్యాంగ విరుద్ధమని గ్రహించడం లేదు. ముస్లిం పర్సనల్‌లాలో ఉన్న విషయాలను తప్పుబట్టడం ముస్లింల మనోభావాలను దెబ్బతీయడమే. ఇస్లాం షరియత్‌కు, ఖురాన్ ఆజ్ఞలకు ఎటువంటి విఘాతం కలుగకుండా చట్టం చేస్తే అందరం స్వాగతిస్తారు.

షేక్ మౌలా, మాజీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్, విశాఖ జిల్లా

మంత్రి నోట ఎన్నికల మాట

జీవీఎంసీ పోరుకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు మంత్రి గంటా పిలుపు

భీమునిపట్నం, ఆగస్టు 22: మహా విశాఖ నగరపాలక సంస్థ ఎన్నికలకు తెలుగుదేశం కార్యకర్తలు సన్నద్ధం కావాలని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు. మంగళవారం భీమిలి క్యాంప్ ఆఫీసులో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం మాజీ మంత్రి ఆర్ఎస్‌డీపీ అప్పలనరసింహరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి గంటా మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలైన వెంటనే జీవీఎంసీ ఎన్నికలు జరిగే అవకాశాలు వున్నాయన్నారు. జీవీఎంసీలో విలీనానికి బీచ్‌రోడ్‌లో వున్న ఐదు పంచాయతీల ప్రజాప్రతినిధులు సుముఖంగా లేనందున వాటిని మినహాయించడం జరిగిందన్నారు.

సెప్టెంబర్ 3 నుంచి ప్రారంభం కానున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం విజయవంతానికి కార్యకర్తలు కృషిచేయాలని మంత్రి గంటా కోరారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయ కమిటీ సభ్యులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు. నియోజకవర్గంలో ఏ సమస్య వున్నా తన దృష్టికి తీసుకురావడమేగాక, ఆ పని పరిష్కారమయ్యే వరకూ కృషిచేస్తూనే వుండాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన మాజీమంత్రి అప్పలనరసింహరాజు మాట్లాడుతూ..సమన్వయకమిటీ నిర్మాణం, నిర్వహణ గురించి సభ్యులకు విపులంగా వివరించారు. ఈ సమావేశంలో భీమిలి, ఆనందపురం ఎంపీపీలు యరబాల కృష్ణవేణి, చెన్నా వరలక్ష్మి, భీమిలి మాజీ మండలాధ్యక్షుడు గాడు వెంకటప్పడు, భీమిలి, పద్మనాభం జడ్పీటీసీ సభ్యులు ఎస్.అప్పారావు, కె.దామోదరరావు, భీమిలి, తగరపువలస, భీమిలి రూరల్, పద్మనాభం మండలాల టీడీపీ కమిటీ అధ్యక్షులు గంటా నూకరాజు, కొప్పల రమేష్, డి.ఎ.యన్. రాజు, కాళ్ల నగేష్‌కుమార్, ఆనందపురం మాజీ ఎంపీపీ కోరాడ రాజబాబు, జిల్లా పార్టీ నాయకులు బంటుపల్లి మణిశంకరనాయుడు, పార్టీ నాయకులు యరబాల అనిల్ ప్రసాద్, మొల్లి లక్ష్మణరావు, మన్యాల సోంబాబు, గొల్లంగి ఆనందబాబు, చెట్టుపల్లి గోపి, తెలుగుమహిళ జిల్లా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, పివి నరసింహం, పి.నరసింగరావు, శతపతి మంగాదేవి, జహనారా తదితర నాయకులు పాల్గొన్నారు.

ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ నిరోధానికి అవగాహన సదస్సులు

జాయింట్ సీపీ నాగేంద్రకుమార్

విశాఖపట్నం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ నియంత్రణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నగర పోలీసులు నిర్ణయించారు. నగరంలో ఇటీవల ప్రేమోన్మాదులు రెచ్చిపోతుండడంతో మహిళల భద్రత అంశం చర్చకు వచ్చింది. నగరంలోని ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కళాశాలలు, పాఠశాలకు ఆయా పోలీస్‌స్టేషన్ అధికారులు, మహిళా సిబ్బంది వెళ్లి యాంటీర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ వల్ల ఎదురయ్యే పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా ప్రేమ పేరిట యువతులను వేధించినట్టయితే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బందికి ఆదేశించారు. అలాగే 18 ఏళ్ల నిండని యువతులను ప్రేమించి వారి సమ్మతితోనే వివాహం చేసుకున్నా పోస్కో చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నిర్ణయించారు. దీనిపై జాయింట్ పోలీస్‌కమిషనర్ నాగేంద్రకుమార్ వద్ద ప్రస్తావించగా యాంటీర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌పై ఎప్పటి నుంచో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అయితే పోస్కో చట్టం గురించి అవగాహన కల్పించాలని నిర్ణయించామన్నారు. పోస్కో కింద ఎవరిపైనా కేసులకు గురైతే క్రిమినల్ కేసులు ఎదుర్కొనాల్సి వుంటుంది. దీనివల్ల విద్యార్థులైతే వారి భవిష్యత్తు బుగ్గిపాలు అవుతుందని చెప్పారు.

టెక్ హబ్

... మొదటి పేజీ తరువాయి

కంపెనీలకు ఇవ్వడానికి సిద్ధం చేసినట్టు ఏపీ ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ ఆపరేషన్స్ సీఈఓ తిరుమల 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఇందులో మొత్తం 1500 మందికి ఉపాధి లభిస్తుందని, వారంతా తెలుగువారేనని, ఈ ప్రాంత యువతకు ప్రాధాన్యం ఇచ్చామని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ చేతుల మీదుగా ఎనిమిది కంపెనీలు ప్రారంభిస్తారని, వాటిలో ప్రాథమికంగా వేయి మందికి ఉపాధి కల్పించారని వివరించారు. దశల వారీగా మొత్తం 1500 మందికి అవకాశాలు కల్పిస్తారన్నారు. ఎపెక్స్ కంపెనీ ప్రస్తుతం 163 మందికి ఉపాధి కల్పించగా వారు మొత్తం 366 మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. వెంచర్ ఆఫ్‌షోర్ కంపెనీకి 60 సీట్లు కేటాయించగా, వారు 150 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఐడీ ఎనలిటిక్స్‌కు 148 సీట్లు కేటాయించగా, వారు ప్రస్తుతం 100 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. మరో 50 మందికి డిసెంబర్ నాటికి అవకాశం కల్పిస్తామన్నారు. వీజీఎస్ డిజిటల్స్‌కు 343 సీట్లు కేటాయించగా 400 ఉద్యోగాలకు హామీ ఇచ్చారు. ఇన్‌వెంట్రాక్స్‌కు 60 సీట్లు ఇవ్వగా వారు ప్రస్తుతం 33 మందిని తీసుకున్నారు. మిగిలిన వారికి త్వరలోనే ఉపాధి కల్పించనున్నారు. ఎమ్‌జూర్‌కు 80 సీట్లు కేటాయించగా వారు 150 మందికి ఉపాధి ఇస్తామని ప్రకటించారు. జీవ, విస్మయ కంపెనీలు మరో 70 మందికి ఉపాధి కల్పించనున్నాయి.

సినిమా గైడ్



- **ఆనందోబ్రహ్మ :** విమ్యాక్స్-2, శారద, శ్రీకన్య, సత్యం (గోపాలపట్నం)
- **ప్రతిక్షణం :** శ్రీ వెంకటేశ్వర, పరమేశ్వరి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **అనబెల్ :** మెలోడి, రమాదేవి (ఇంగ్లీష్)
- **లై :** వెంకటేశ్వర, సంగం, లక్ష్మీనరసింహా స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, విమ్యాక్స్-3, శ్రీరామ, కామేశ్వరి (2 ఆటలు), ఊర్వశి (గోపాలపట్నం), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, కామేశ్వరి (2 ఆటలు), శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం)
- **ఫిదా :** జగదాంబ, కిన్నెర, సౌజన్య (గోపాలపట్నం)
- **గౌతమ్‌నంద :** లీలామహల్
- **గోకుల్ :** నిన్ను కోరి

రైతు బజార్‌లో ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	50	గోరుచిక్కుడు	24
ఆగాకర	80	చేమదుంపలు	26
ఆగాకర(హైబ్రీడ్)	34	కంద	22
చిలకడదుంప	24	కాకరకాయలు	22
ఆనప	10	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	34
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	22	బంగాళాదుంపలు	11
బెండకాయలు	26	ఉల్లిపాయలు	30
బరబాటి	30	ఉల్లిపాయలు (దేశీవాళి)	26
బీన్స్	42	టమాటా	46
బీన్స్ పిక్కలు	52	టమాటా(హైబ్రీడ్)	50
బీట్‌రూట్	22	మునగకాయలు (కిలో)	30
వంకాయలు (తెలుపు)	24	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	24	పెండలం	24
		చిక్కుడు	40
వంకాయలు (వెల్లంకి)	36	దేవుడు చిక్కుడు	50
క్యారట్	26	పచ్చుబఠాని	95
క్యాబేజీ	18	వెల్లుల్లి	55
క్యాబేజీ (అరకు)	19	కాలీఫ్లవర్	32
కాప్సికమ్	40	మిర్చి (నలుపు)	42
దొండకాయలు	26	మిర్చి (తెలుపు)	22
దోసకాయలు	16	మిర్చి (బజ్జీ)	36
కీరదోస	18	ముల్లంగి	18

చికెన్ ధరలు

	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	90.00
విత్ స్కిన్	130.00	150.00
స్కిన్ లెస్	153.00	160.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం...	139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు	182
విశాఖ రైల్వే పోలీసు స్టేషన్...	0891-2746211

కౌమార దశ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

● **కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 22, (ఆంధ్రజ్యోతి) : కౌమార దశలో ఉన్న బాలబాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించి ఆరోగ్యం, పౌష్టికాహారం, రక్షణ, సామాజిక అంశాలపై వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కిశోరివికాసమ్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో చైర్మన్ హోదాలో కలెక్టర్‌మాట్లాడుతూ ప్రభుత్వ రెసిడెన్షియల్, వసతిగృహాలు, జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న వారికి మహిళా, శిశు సంక్షేమశాఖ, స్కూలు ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్, టెక్నికల్ ఎడ్యుకేషన్, సర్వశిక్షా అభియాన్ సంయుక్తంగా 11 నుంచి 18 ఏళ్లలోపు బాలబాలికలకు కౌమార దశలో వచ్చే మార్పులపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, హింస తదితరాల వల్ల జరిగే నష్టాలను వివరించాలన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ చిన్మయిదేవి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ (ఐసీపీఎస్) కింద జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలకు అన్ని అంశాల్లో అవగాహన కలిగించేందుకు రీసోర్స్ పర్సన్లను ఎంపిక చేస్తామన్నారు. డిగ్రీ, పీజీ, మెడికల్, బీఈడీ కళాశాలలకు చెందిన ఆసక్తి గల సుమారు వేయి మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి 15 అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ పొందిన రీసోర్స్ పర్సన్లు సంబంధిత పాఠశాలలు, కళాశాలల వసతిగృహాలకు వెళ్లి వారితో నాలుగు రోజులపాటు ఉంటూ ఆరోగ్యం, కుటుంబం, సామాజిక, సంప్రదాయ విలువలు, కెరీర్ గైడెన్స్, లైఫ్ స్కిల్స్, కౌమార దశలో కలిగే మార్పుల గురించి అవగాహన కలిగిస్తారన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రమేష్, సర్వశిక్షా భియాన్ పీవో శివప్రసాద్, బీసీ, గిరిజన సంక్షేమ శాఖ డీడీలు నాగేశ్వరరావు, విజయ్‌కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయ ముఠా అరెస్టు



అరెస్టయిన నిందితులు

● **82 కిలోల సరుకు స్వాధీనం**

మధురవాడ : జీవీఎంసీ నాలుగో వార్డులోని రిక్షా కాలనీ సమీపంలో ఒక విల్లాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి గంజాయిని విక్రయిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు. పీఎం పాలెం సీఐ లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో నిందితులను అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి.

రిక్షా కాలనీ సమీపంలోని ఒక విల్లాలో బిహార్‌కు చెందిన బిస్వజిత్‌సింగ్, సుజిత్‌కుమార్‌సింగ్, సంతోష్‌కుమార్ పహల్వాల్, ప్రిన్స్‌కుమార్‌సింగ్‌తో పాటు పాడేరుకు చెందిన రమణమూర్తి ఉంటున్నారు. వీరు విశాఖ జిల్లాలోని ఏజన్సీ ప్రాంతాల నుంచి గంజాయిని తెచ్చి మైదాన ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. ఈ ముఠా కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకొని ఈ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నది. దీనిపై సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు విల్లాపై దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిని పీఎం పాలెం పోలీసులకు అప్పగించారు. పోలీసులు సీఐ ఆధ్వర్యంలో మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి సుమారు రూ.రెండు లక్షల విలువైన 82 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు రూ.8300 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్టు సీఐ లక్ష్మణమూర్తి తెలిపారు.

అక్రమ నిర్మాణాలకు శత శాతం జరిమానా

● **జీవీఎంసీ అధికారులు**

విశాఖపట్నం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : మహా విశాఖ ఐదో జోన్ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్న గృహాలపై సుమారు 87 శాతం మేరకు పెనాల్టీగా పన్నులు విధిస్తున్నామని జీవీఎంసీ అధికారులు వెల్లడించారు. 'అవినీతి అంతస్థులకు రెవెన్యూ అండ' శీర్షికన మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన కథనంపై ఆయన స్పందించారు. జోన్ పరిధిలో 450 అసెస్‌మెంట్లకు 397 భవనాలకు నూరు శాతం జరిమానా విధించామని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించే భవన యజమానులను ఉపేక్షించే ప్రసక్తి లేదని వెల్లడించారు.

శౌర్య మృతదేహం లభ్యం

● **19న సముద్రంలో తండ్రితో పాటు గల్లంతు**



శౌర్య (ఫైల్‌ఫొటో)

పెదగంట్యాడ : యారాడ తీరంలో గల్లంతైన చిన్నారి శౌర్య (4) మృతదేహమై గాలింపు చేపడుతున్న పోలీసులకు లభించాడు. యారాడ తీరంలో సరదాగా గడిపేందుకు శనివారం సాయంత్రం వెళ్లిన ఓ కుటుంబానికి చెందిన తండ్రి రాజశేఖర్‌రెడ్డి, అతడి కుమారుడు శౌర్య (4) రాళ్లపై కూర్చుని ఉండగా, కెరటాల తాకిడికి గల్లంతైన విషయం తెలిసిందే. అదే రోజు రాజశేఖర్‌రెడ్డి మృతదేహం లభించగా, శౌర్య ఆచూకీ మూడు రోజులు తెలియరాలేదు. ఘటన జరిగినప్పటి నుంచి న్యూపోర్టు పోలీసులు, మెరైన్ పోలీసులు, కోస్టుగార్డులు గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో శౌర్య మృతదేహం లభించింది. న్యూపోర్టు పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం శౌర్య మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించినట్టు సీఐ సోమశేఖర్ తెలిపారు.

క్రెడిట్ కార్డు నుంచి 828 డాలర్ల అపహరణ

సీతంపేట : తన ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు నుంచి గుర్తు తెలియని వ్యక్తులు యూఎస్‌ఏకి చెందిన 828 డాలర్లతో మార్కెటింగ్ చేసి తన ఖాతా నుంచి డబ్బులు అపహరించారని ఓ వృద్ధుడు ద్వారకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు వివరాలిలా ఉన్నాయి. సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్స్‌కు చెందిన పోతుల వెంకటసాయి (66) కాంట్రాక్టరు. ఈ నెల 15న ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు ప్రధాన విభాగం నుంచి మాట్లాడుతున్నామంటూ ఓ వ్యక్తి ఫోను చేశాడు. 'మీ క్రెడిట్ కార్డు బ్లాక్ అవుతుందని, వివరాలు తెలిపితే కార్డుకు ఇంకా ఎక్కువ బ్యాలెన్స్‌తో కొత్త కార్డు ఇస్తాం' అంటూ నమ్మబలికాడు. ఇందుకోసం కొన్ని వివరాలు తెలపాలని కోరాడు. ఆ మాటలను నమ్మిన వెంకటసాయి కార్డు వివరాలు, ఓటీపీ నంబరు తదితర సమాచారాన్ని తెలిపారు. దీంతో వెంకటసాయి కెడ్రిట్ కార్డు నుంచి నాలుగు దఫాలుగా 828 యూఎస్‌ఏ డాలర్లతో గుర్తుతెలియిని వ్యక్తులు మార్కెటింగ్ చేశారు. దీనిపై బాధితుడు వెంకటసాయి ద్వారకా పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. సీఐ ఎం.రాంబాబు కేసు దర్యాప్తు చేపట్టారు.

కొనసాగుతున్న గణేశ్వరరావు విచారణ

సిట్ నుంచి కలెక్టరేట్‌కు మరో 12 ట్యాంపరింగ్ రికార్డులు

విశాఖపట్నం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): విశాఖ భూకుంభకోణంలో ప్రధాన నిందితుడు గణేశ్వరరావు విచారణ మంగళవారం కూడా కొనసాగింది. జుడీషియల్ కస్టడీ నుంచి పోలీసు కస్టడీలోకి తీసుకున్న గణేశ్వరరావును మూడు రోజులుగా ఏలేరు అతిథిగృహంలో అధికారులు ఇప్పటికే సంపాదించిన కీలక సమాచారం ఆధారంగా భిన్నకోణంలో ప్రశ్నిస్తున్నారు. విచారణలో భాగంగా అధికారులు అడిగిన ప్రశ్నకు గణేశ్వరరావు ఆచితూచి సమాధానం చెబుతున్నట్టు తెలిసింది.

విశాఖ గ్రామీణ తహసీల్దారుగా పని చేసి ప్రస్తుతం రిమాండ్‌లోవున్న మజ్జి శంకరరావు, భీమిలి తహసీల్దారుగా పనిచేసిన బీటీవీ రామారావుతో సంబంధాలపై సరైన సమాధానం ఇవ్వడం లేదని తెలిసింది. గణేశ్వరరావు కుమారుల పేరుతో జరిపిన భూ సంబంధిత లావాదేవీలపై కూపీ లాగుతున్నట్టు తెలిసింది. మరో రెండు రోజులు విచారించనున్న అధికారులు లైవ్ డిటెక్టివ్ పోలోగ్రాఫీ విచారణకు అనుమతి వస్తే గణేశ్వరరావు నుంచి పూర్తి వివరాలు రాబట్టవచ్చని భావిస్తున్నట్టు సమాచారం.

కలెక్టరేట్‌కు మరో 12 ట్యాంపరింగ్ రికార్డులు..

రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ ఫిర్యాదులపై ముందుగా దర్యాప్తు ప్రారంభించిన సిట్ మరో 12 ట్యాంపరింగ్ రికార్డులపై సంబంధిత రెవెన్యూ ఉద్యోగుల నుంచి వివరణ కోరాలని కలెక్టర్‌ను కోరినట్టు తెలిసింది. ఇప్పటికే 46 ఫిర్యాదుల విషయంలో జిల్లాలో పలువురు రెవెన్యూ ఉద్యోగులకు కలెక్టరేట్ నుంచి నోటీసులు జారీ అయిన సంగతి తెలిసిందే. తాజాగా సిట్ నుంచి కలెక్టరేట్‌కు మరో 12 రికార్డులు రావడంతో మరికొందరు రెవెన్యూ ఉద్యోగులకు నోటీసులు జారీ కానున్నాయి.

మాజీ ఎమ్మెల్యే కేసు విచారణ

సీతమ్మధార : మాజీ ఎమ్మెల్యే కన్నబాబుపై బెదిరింపు కేసు నమోదైన నేపథ్యంలో ద్వారకా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తాను అప్పుగా ఇచ్చిన రూ.50 లక్షలు బాకీ ఇవ్వమని అడగ్గా మాజీ ఎమ్మెల్యే కొట్టి చంపుతానంటూ తనను బెదిరించారంటూ పారిశ్రామికవేత్త రాజన్‌బాబు సోమవారం ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును విచారణ చేపడుతున్న ద్వారకా పోలీసు స్టేషన్ సీఐ రాంబాబు సీతమ్మధాలో గల మాజీ ఎమ్మెల్యే కన్నబాబు ఇంటికి మంగళవారం విచారణ నిమిత్తం వెళ్లారు. ఇంటి వద్ద గల సెక్యూరిటీ గార్డు, అనంతరం కన్నబాబు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, వాటి పనితీరు గురించి వాకబు చేశారు. ఆ సమయంలో మాజీ ఎమ్మెల్యే ఇంట్లో లేకపోవడంతో అందుబాటులో ఉన్న వారినిసీఐ విచారించారు.




మాజీ ఎమ్మెల్యే కన్నబాబు ఇంటి వద్ద విచారణ చేపడుతున్న సీఐ రాంబాబు

పిడుగుపాటుకు ఆవు మృతి

సబ్బవరం - రూరల్ : మండలంలోని బాటజంగాలపాలెం శివారు అజయ్‌నగర్ కాలనీకి చెందిన రైతు బోజంకి సత్యనారాయణ చూడి ఆవు మంగళవారం మధ్యాహ్నం పిడుగుపాటుకు మృతి చెందింది. పొలాల్లో ఆవు మేస్తుండగా భారీగా కురిసిన వర్షానికి పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు ఖరీదు సుమారు రూ.30 వేలు ఉంటుందని రైతు సత్యనారాయణ చెబుతున్నారు. తాను నిరుపేద రైతునని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

విశాఖతో టంగుటూరి అనుబంధం

నాటి ఉమ్మడి జిల్లాలోని ఎస్.కోట ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ● ప్రకాశం పంతులు జయంత్యుత్సవం నేడు



భీమునిపట్నం-రూరల్, ఆగస్టు 22: ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన టంగుటూరి ప్రకాశంపంతులుకు విశాఖ జిల్లాతో ఎనలేని అనుబంధం ఉంది. ఆయన రాజకీయ ప్రస్థానం ఇక్కడ నుంచే ప్రారంభమైంది. స్వాతంత్ర్య సమరయోధునిగా ప్రసిద్ధిగాంచిన టంగుటూరి జయంత్యుత్సవాన్ని బుధవారం అన్ని పాఠశాలల్లో అధికారికంగా నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. టంగుటూరి ప్రకాశం పంతులు పుట్టి.. పెరిగింది.. రాజకీయంగా అడుగులు వేసింది.. ప్రకాశం జిల్లాలో అయినా... ఆయన శాసనసభ్యునిగా పోటీ చేసి గెలుపొందింది మాత్రం విశాఖ జిల్లాలోనే అనే విషయం చాలామందికి తెలియదు. ఆంధ్ర మొదటి ముఖ్యమంత్రికి విశాఖ జిల్లాతో చాలా అనుబంధం ఉంది. 1979 సంవత్సరానికి ముందు విజయనగరం జిల్లా ఏర్పడక ముందు ఈ ప్రాంతమంతా విశాఖపట్నం జిల్లాగానే కొనసాగేది. ప్రకాశం పంతులు రాష్ట్ర శాసనసభలో సభ్యుడు కాకుండానే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. పదవీ బాధ్యతలు చేపట్టాక ఆరు నెలల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ఎమ్మెల్యేగా గెలుపొందవలసిన అవసరం ఏర్పడింది. అప్పుడు ఆయన శాసన సభ్యునిగా పోటీ చేయడానికి విశాఖ జిల్లానే ఎంచుకున్నారు. ఆనాడు విశాఖ జిల్లాలో భాగంగా ఉన్న శృంగవరపుకోట (ప్రస్తుతం విజయనగరం జిల్లా) నుంచి ఉప ఎన్నికల్లో పోటీ చేసి శాసనసభకు ఎన్నికయ్యారు. అందువల్ల ఉత్తరాంధ్రతో ఆయనకు ఎనలేని అనుబంధం ఉందని చెప్పవచ్చు.



టంగుటూరి గురించి..

టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగస్టు 23న ప్రకాశం జిల్లాలోని ఒక కుగ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గోపాలకృష్ణయ్య, సుబ్బమ్మలు. తండ్రి పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేసేవారు. చిన్నతనం నుంచి స్వాతంత్ర్య భావాలు కలిగిన ఆయన బార్ ఎట్‌లా వంటి ఉన్నత చదువులు చదివారు. మద్రాసులో ఆనాటి సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేశారు. బ్రిటిష్ వారిని ఎదిరించి 'ఆంధ్రకేసరి'గా పేరు సంపాదించారు. మద్రాస్ ప్రెసిడెన్సీలో ఆంధ్రప్రదేశ్-మద్రాస్ కలిసివున్న సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి 30-4-1946 నుంచి 23-3-1947 వరకు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అనంతరం 1952లో ప్రజాపార్టీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఆంధ్ర రాష్ట్రం ఏర్పడగా... 1953 అక్టోబర్ ఒకటిన మొదటి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఆయన హయాంలోనే ప్రకాశం బ్యారేజీ వంటి అనేక నిర్మాణాలు జరిగాయి.

ఎలా గెలిచారు..

అప్పట్లో శృంగవరపుకోట నియోజకవర్గం రిజర్వ్‌డ్ స్థానంలో లేదు. ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తి ప్రకాశంపంతులు పోటీ చేయడానికి వీలుగా తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నికలు నిర్వహించగా... ప్రకాశం పంతులు శృంగవరపుకోట నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన గెలుపొందిన నాలుగు నెలల్లోనే రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం నెలకొని మళ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో టంగుటూరి పోటీ చేయలేదు. కాగా ఆయన 1967 మే 20న మృతి చెందారు. తాను ముఖ్యమంత్రిగా ఉండడానికి అవకాశం కల్పించిన నాటి విశాఖ జిల్లాలో ఉన్న శృంగవరపుకోటను అభివృద్ధి చేయడానికి ఆయనెంతో సహకరించారు. ప్రకాశం పంతులు జన్మ దినాన్ని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం 2014 ఆగస్టు పదిన ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఆయన చేసిన సేవలకు గుర్తుగా తపాలాశాఖ ప్రకాశం పంతులు చిత్రంతో స్టాంపును కూడా విడుదల చేసింది.



క్రీడల్లోకి ప్రవేశించి అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేసే ప్రతి క్రీడాకారుడు ఒలింపిక్స్‌లో ప్రాతినిథ్యం వహించి దేశానికి పతకం అందించడం... ప్రతిభ గల క్రీడాకారులకు భారత ప్రభుత్వం ఇచ్చే అత్యుత్తమ అవార్డులను పొందడమే అంతిమ లక్ష్యంగా భావిస్తారు. అంతర్జాతీయ పోటీల్లో సాధించిన పతకాలు దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తే...ప్రభుత్వం అందించే అత్యుత్తమ పురస్కారాలు క్రీడాకారుని వ్యక్తిగత గౌరవానికి నిదర్శనంగా నిలుస్తాయి. విశ్వ క్రీడారంగంలో ఒలింపిక్ గేమ్స్, ఏషియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్ అత్యంత ప్రతిష్ఠాత్మక టోర్నీలుగా నిలుస్తాయి. అలాగే ప్రతిభ గల క్రీడాకారులకు భారత ప్రభుత్వం అందించే అత్యుత్తమ పురస్కారాల్లో రాజీవ్ ఖేల్ రత్న, అర్జున అవార్డు అత్యంత ప్రతిష్ఠాత్మకమైనవి. ఈ ఏడాది భారత ప్రభుత్వం ప్రకటించిన అర్జున అవార్డును విశాఖ నగరానికి చెందిన అంతర్జాతీయ టెన్నిస్ స్టార్ సాకేత్ మైనేని దక్కించుకోవడం గర్వకారణం.

అర్జునుడైన సాకేత్

● టెన్నిస్ స్టార్, విశాఖ యువకుడు 'మైనేని'ని వరించిన అర్జున అవార్డు ●

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఆగస్టు 22: ఈ ఏడాది క్రీడాకారులకు భారత ప్రభుత్వం ప్రకటించిన అత్యుత్తమ అవార్డుల్లో ఒకటైన అర్జున అవార్డును విశాఖ నగరానికి చెందిన సాకేత్ మైనేని సొంతం చేసుకున్నాడు. సుమారు 19 ఏళ్ల తర్వాత ఉత్తరాంధ్ర క్రీడాకారునికి అర్జున అవార్డు రావడం విశేషం. 1997-98లో వెయిట్ లిఫ్టింగ్‌లో నీలంశెట్టి లక్ష్మి అర్జున అవార్డు పొందగా... ఆమె తర్వాత అర్జున అవార్డును అందుకుంటున్న క్రీడాకారుడు సాకేత్ మైనేని కావడం గమనించదగ్గ విషయం. కొన్నేళ్లుగా టెన్నిస్ క్రీడా రంగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్న సాకేత్ మైనేనిని ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డుతో గౌరవించడం విశేషం. చిన్నతనం నుంచి టెన్నిస్ క్రీడపై మక్కువ పెంచుకున్న సాకేత్ మేనేని... తొలి రోజుల్లో విశాఖలో సాధన చేస్తూ ఒకస్థాయికి చేరిన తర్వాత మెరుగైన శిక్షణ కోసం హైదరాబాద్ వెళ్లి అక్కడ శిక్షణ పొందాడు. తాను నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరుకోవాలంటే ఆ శిక్షణ కూడా సరిపోదని విదేశాలకు వెళ్లి అక్కడ తర్ఫీదు పొందాడు. నిరంతరం సాధన చేస్తూ ప్రతిష్ఠాత్మక టోర్నీల్లో తనదైన శైలిలో ప్రతిభను కనబరిచి భారత టెన్నిస్ రంగంలో ఉన్నత ఆటగాళ్లలో ఒకడిగా గుర్తింపు పొందాడు.

టెన్నిస్ ఆడడమే సర్వస్వం

రాకెట్ పట్టుకున్న తొలి క్షణం నుంచి అత్యుత్తమ టోర్నీల్లో ప్రాతినిథ్యం వహించడం... దేశానికి పతకాలు అందించడమే లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాడు. మెరుగైన వ్యక్తిగత ర్యాంకు కోసం ఏళ్ల తరబడి సాధన చేయడమే కాకుండా అనేక విజయాలను సొంతం చేసుకుని ప్రపంచ టెన్నిస్ క్రీడారంగాన్ని ఆకర్షించాడు. అంకితభావం, సంకల్పం, లక్ష్యానికి చేరుకోవాలనే తపనతో చేసిన కృషి, సాధన సాకేత్‌ను ఉన్నత స్థానానికి చేర్చింది.

ఏషియన్ గేమ్స్ పతకాలు

2014లో దక్షిణ కొరియాలో జరిగిన ఏషియన్ గేమ్స్ టెన్నిస్‌లో డబుల్స్ రజత పతకం, మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతకం సాధించాడు. డబుల్స్‌లో సాకేత్‌కు జతగా సనమ్ సింగ్, మిక్స్‌డ్ డబుల్స్‌లో సానియా మీర్జా ఆడడం విశేషం. అంతేకాక గతేడాది ప్రతిష్ఠాత్మక డేవిస్ కప్ విజేతగా నిలిచిన భారత జట్టు సభ్యునిగా సాకేత్ ప్రతిభను ప్రదర్శించాడు.

మరో మైలురాయి

టెన్నిస్ క్రీడారంగంలో ప్రతి ఆటగాడు ఒలింపిక్స్‌లో ప్రాతినిథ్యం వహించి పతకం సాధించడంతో పాటు ప్రపంచ టెన్నిస్ క్రీడారంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక గ్రాండ్‌స్లామ్ టోర్నీలైన వింబుల్డన్, ఆస్ట్రేలియా ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్, యూఎస్ ఓపెన్‌లో ఆడడమే అంతిమ లక్ష్యంగా భావిస్తారు. ఈ టోర్నీల్లో ప్రవేశించాలంటే అసాధారణ ప్రతిభతో పాటు మెరుగైన వ్యక్తిగత ర్యాంకు తప్పనిసరి. ఆ మైలురాయిని కూడా అందుకున్న ప్రతిభ గల ఆటగాడిగా సాకేత్ గుర్తింపు తెచ్చుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్‌లో రెండో రౌండ్ క్వాలిఫైయింగ్ రౌండ్ మ్యాచ్‌లో, ఆస్ట్రేలియా ఓపెన్‌లో మూడో రౌండ్ క్వాలిఫైయింగ్ మ్యాచ్‌లో పరాజయం పొందిన సాకేత్..యూఎస్ ఓపెన్‌లో మెయిన్ డ్రాలోకి ప్రవేశించి రికార్డు నెలకొల్పాడు. 2013 తర్వాత యూఎస్ ఓపెన్‌లో మెయిన్ డ్రాకు అర్హత సాధించిన భారత క్రీడాకారునిగా సరికొత్త రికార్డు సృష్టించాడు.

బలమైన ప్రత్యర్థులను సైతం..

యూఎస్ ఓపెన్ క్వాలిఫైయింగ్ రౌండ్ మ్యాచ్‌ల్లో పటిష్ఠమైన ప్రత్యర్థులను మట్టికరిపించి మెయిన్ డ్రాకు చేరాడు. క్వాలిఫైయింగ్ రౌండ్ తొలి మ్యాచ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన ఆల్బనో ఆలివెట్టి, రెండో మ్యాచ్‌లో యూఎస్‌ఏకు చెందిన మిచెల్‌పె గెలుపొందిన సాకేత్...కీలకమైన మూడో మ్యాచ్‌లో సెర్బియాకు చెందిన పెడ్జాక్రిస్టన్‌ను కేవలం 56 నిమిషాల్లో 6-3, 6-2 స్కోరుతో వరుస సెట్లతో సునాయాసంగా ఓడించాడు. ఈ మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించిన సాకేత్... తొలి సెట్‌ను 30 నిమిషాల్లో, రెండో సెట్‌ను కేవలం 26 నిమిషాల్లో దక్కించుకోవడం విశేషం.!

ప్రధాన బలం సర్వీసు..

సర్వీసే... ప్రధాన బలంగా కోర్టులో ప్రత్యర్థులను హడలెత్తించే సాకేత్ గత ఏడాది ఏప్రిల్‌లో అత్యుత్తమ ర్యాంకింగ్‌కు (113) చేరాడు. డబుల్ హ్యాండెడ్ బ్యాక్ హ్యాండ్ షాట్‌లో అద్భుతమైన పవర్ గేమ్ ఆడే సాకేత్‌కు గత ఏడాది రియో ఒలింపిక్స్‌లో ప్రాతినిథ్యం వహించే అవకాశం అనూహ్యంగా చేజారింది. ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత టెన్నిస్ జట్టులో సాకేత్‌ను ఎంపిక చేసినా చివరి నిమిషాల్లో అనూహ్యంగా తప్పించడం క్రీడాభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. అయితే భారత్ ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డును సాకేత్‌కు ప్రకటించడం క్రీడాభిమానులను ఆనందడోలికల్లో ముంచెత్తింది.

అసాధారణ ప్రతిభకు నిదర్శనం



దేశంలో క్రీడాకారులకు అందించే అత్యుత్తమ పురస్కారమైన అర్జున అవార్డు ఈ ఏడాది విశాఖకు చెందిన సాకేత్ దక్కడం గర్వించదగ్గ విషయం. సాకేత్‌లోని అసాధారణ ప్రతిభకు అర్జున అవార్డు నిదర్శనంగా నిలుస్తుందని చెప్పవచ్చు. నిరంతర సాధన, లక్ష్యం దిశగా చేసిన శ్రమకు తగిన ప్రతిఫలం దక్కింది. రియో ఒలింపిక్స్‌లో కూడా పాల్గొనే అవకాశం వచ్చి అనూహ్యంగా చేజారినా... భారత ప్రభుత్వం అర్జున అవార్డు ప్రకటించి అరుదైన గౌరవాన్ని అందించింది.

-ఒలింపియన్ ఎంవీ.మాణిక్యాలు

సాకేత్‌కు అభినందనలు..



చాలా ఆనందంగా ఉంది. సుమారు 19 ఏళ్ల తర్వాత ఇక్కడి క్రీడాకారునికి అర్జున అవార్డు రావడం సంతోషించదగ్గ విషయం. టెన్నిస్‌లో అద్భుతంగా రాణించి ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించి, గ్రాండ్ స్లామ్ యూఎస్ ఓపెన్‌లో మెయిన్ డ్రాకు ప్రవేశించి రికార్డు నెలకొల్పిన సాకేత్ మైనేని అర్జున అవార్డుకు అర్హుడు. సాకేత్ సాధించిన అర్జున అవార్డు ఉత్తరాంధ్ర క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. భవిష్యత్తులో అన్ని క్రీడాంశాలలో సాకేత్ వంటి క్రీడాకారులు తయారవ్వాలి.

-అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మి

చాలా ఆనందంగా ఉంది..



భారత క్రీడారంగంలో అత్యుత్తమ పురస్కారాల్లో ఒకటైన అర్జున అవార్డును సాకేత్‌కు ప్రకటించడం చాలా ఆనందంగా ఉంది. ఈ స్థాయికి రావడానికి సాకేత్ చాలా కష్టపడ్డాడు. ఏషియన్ గేమ్స్‌లో డబుల్స్‌లో రజత పతకం, మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణం సాధించినప్పుడు చాలా ఆనందించాడు. అలాగే యూఎస్ ఓపెన్‌లో 2003 తర్వాత మెయిన్ డ్రాకు ప్రవేశించిన భారత టెన్నిస్ ఆటగాడిగా సాకేత్ రికార్డు నెలకొల్పినపుడు సంతోషించాను. అయితే అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారమైన అర్జున అవార్డు దక్కడం మరింత ఆనందంగా ఉంది. ఈ సమయంలో నేనిక్కడ, నా భార్య యూఎస్‌లో, అబ్బాయి హైదరాబాద్‌లో వుండడంతో నేరుగా ఆనందాన్ని పంచుకోలేకపోతున్నాం.

-సాకేత్ తండ్రి ప్రసాద్

విశాఖకు గర్వ కారణం



టెన్నిస్ స్టార్ సాకేత్ మైనేనికి అర్జున అవార్డు రావడం విశాఖకు గర్వకారణం. భారత ప్రభుత్వం క్రీడాకారులకు ఇచ్చే అత్యుత్త అర్జున అవార్డు పొందడానికి సాకేత్ సాధించిన విజయాలు, దేశానికి అందించిన పతకాలు కారణమని చెప్పవచ్చు. అర్జున అవార్డును పొందే స్థాయికి రావడానికి సాకేత్ చాలా కష్టపడ్డాడు. అంకితభావం, పట్టుదలతో సాధన చేస్తే అత్యుత్తమ శిఖరాలకు చేరుతామని రుజువు చేశాడు.

-ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special


1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు
2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు
6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people
7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck
8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156
9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5
10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18
11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM
13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529
14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్
15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు
16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు
17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు
18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) 260 బి) 220 సి) 280 డి) 240
19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196
21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు
22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు
23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV
24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP
25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV
26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు
27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు
28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం
29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19
30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు
31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.
32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు
33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు
34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు
35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు
36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పార్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు
37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin
38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు
39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు
40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు
42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు
43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు
44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు
45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు
46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సోం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి
2) బి	9) డి	16) ఎ
3) సి	10) డి	17) సి
4) సి	11) ఎ	18) ఎ
5) సి	12) సి	19) ఎ
6) బి	13) డి	20) సి
7) ఎ	14) బి	21) బి

22) డి	31) బి	40) డి
23) సి	32) బి	41) ఎ
24) సి	33) డి	42) ఎ
25) ఎ	34) ఎ	43) బి
26) బి	35) బి	44) సి
27) డి	36) సి	45) సి
28) బి	37) ఎ	46) సి
29) ఎ	38) సి	47) ఎ
30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్‌ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్‌ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

పేదల ఇళ్లు అన్యాక్రాంతం



తాము కొనుగోలు చేసినట్టు పత్రాలు చూపుతున్న బాధితురాలు

(ఆంధ్రజ్యోతి-గాజువాక)

పేదల కోసం నిర్మించిన గృహాలను దళారులు గుట్టు చప్పుడు కాకుండా అమ్ముకున్నారు. జీవీఎంసీ 55వ వార్డు పరిధిలోని మదీనాబాగ్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం 2,048 ఇళ్లను 64 బ్లాకులుగా నిర్మించింది. అందులో 1248 ఇళ్ల అర్హులైన వారికి 2013లో ఇళ్లు కేటాయించింది. మిగిలిన 780 ఖాళీగానే వున్నాయి. ఆయా గృహాలను ఎక్కడా ఏ ఆధారం లేని పేదలకు, హుద్‌హుద్ తుపానులో ఇళ్లు కోల్పోయిన వారికి, ఆక్రమణలు తొలగించినప్పుడు నిరాశ్రయులైన వారికి, రహదారుల విస్తరణలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయిన వారికి కేటాయించాలి. అయితే కొందరు జీవీఎంసీ సిబ్బంది, రియల్ ఎస్టేట్ బ్రోకర్లు, అధికారులు కుమ్మక్కై అందులో 350 గృహాలను అమ్మేసుకున్నారు.

కొనుగోలుదారులను వెదికే బాధ్యత దళారులదే...

సొంత ఇల్లు ఆశిస్తున్నవారు, రూ.లక్ష, రెండు లక్షలు చెల్లించగలిగేవారిని లక్ష్యంగా చేసుకుని దళారులు ఈ వ్యవహారాన్ని నడిపారు. ఇందులో ఒక మహిళ కూడా చక్రం తిప్పింది. రూ.యాభై వేల నుంచి రూ.లక్షన్నర వరకూ విక్రయించారు. ఎక్కడా అనుమానం రాకుండా జీవీఎంసీ పేరుతో అధికారికంగా చెల్లించాల్సిన రూ.20,300 డీడీ బాధితులతో కట్టించారు. దాని ఆధారంగా నకిలీ పత్రాలు జారీచేసేశారు. వాటి సాయంతో విద్యుత్ కనెక్షన్ కోసం రూ.ఐదు వేల నుంచి రూ.పది వేలు ఖర్చు చేసి ఆ సౌకర్యాన్ని కల్పించారు. జీవీఎంసీలో కాంట్రాక్ట్ లేబర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి, మరో 30 మంది వరకు దళారులు ఈ వ్యవహారంలో చక్రం తిప్పారు. వీరికి యూసీడీ శాఖలో ఏపీడీ స్థాయి అధికారులు సహకరించారు. ఇలా వందలాది మంది నుంచి వసూళ్లు చేపట్టి రూ.కోట్లు వెనకేసుకున్నారు.

సుమారు 40 మంది వరకు దళారులు

ఈ మొత్తం వ్యవహారంలో సుమారు నలభై మంది వరకు దళారులు వున్నట్టు తెలుస్తోంది. పోలీసులు ఇప్పటికే సుమారు ఇరవై మందిని విచారించినట్టు తెలుస్తోంది. వీరు బాధితుల నుంచి సుమారు రూ.రెండున్నర కోట్లు వరకు వసూలు చేసినట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. పోలీసుల విచారణ పూర్తయితే ఇందులో కీలక సూత్రధారులతో పాటు ఎంతమేరకు అక్రమ వసూళ్లు జరిగాయన్నది కూడా నిగ్గు తేలనుంది.



గృహాల తలుపులపై పోలీసులు నోటీసులు అంటించిన దృశ్యం

మరికొందరికి కేటాయించే క్రమంలో...

హుద్‌హుద్ తుపాను సమయంలో ఆశ్రయం కోల్పోయిన కొందరికి తాత్కాలికంగా ఇక్కడ గృహాలు కేటాయించాలని అధికారులు భావించారు. అందులో భాగంగా ఆయా గృహాలను పరిశీలించిన అధికారులకు కళ్లు బైర్లు కమ్మాయి. ఆయా గృహాల్లో అప్పటికే పలువురు పాగా వేసి వుండడాన్ని చూసి విస్తుపోయారు. వారికి అధికారికంగా ఎటువంటి పత్రాలు జారీ చేయకపోయినా.. వారి వద్ద కేటాయింపు పత్రాలు కనిపించడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో విచారణ చేపట్టారు. నిందితుల నిగ్గు తేల్చేందుకు దువ్వాడ పోలీసులకు గత నెలలో ఫిర్యాదు చేశారు. ఆయా గృహాల్లో వుంటున్న వారికి ఖాళీ చేయాలంటూ నోటీసులు అందజేశారు. ఈ క్రమంలోనే ఏపీడీ అధికారులు గత నెలలో పోలీసుల సహాయంతో జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం గృహాల వద్దకు చేరుకున్నారు. నోటీసులు అందుకున్న వారంతా ఖాళీ చేయాలని హుకుం జారీచేయడంతో బాధితులంతా తాము కొనుగోలు చేసుకున్నామని, ఎందుకు ఖాళీ చేస్తామని, తమ వద్ద పత్రాలు వున్నాయని ఎదురు తిరిగారు. బ్యాంకు చలానాలు, విద్యుత్ మీటరు బిల్లులు చూపారు. గత రెండేళ్లుగా ఇంటి పన్నులు, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని చెప్పుకొచ్చారు. జీవీఎంసీ అధికారులకు తెలియకుండా తమకు ఎలా పత్రాలు వస్తాయని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో కొనుగోలుదారులను తీసుకువచ్చిన వారికి దళారులు రూ.ఐదు వేలు చొప్పున కమీషన్ ఇచ్చి లక్షలు దోచుకున్నారు. కాగా బాధితుల తరపున ఓ దళారిగా వ్యవహరించిన ఓ మహిళ కోర్టును ఆశ్రయించి గృహాలు ఖాళీ చేయకుండా వుండేలా ఉత్తర్వులు తెచ్చుకున్నట్టు సమాచారం.

నీరుగారిన మహా లక్ష్యం!

... మొదటి పేజీ తరువాయి

జోనల్ కార్యాలయాల్లోకి ఎవరి వాహనాలను అనుమతించరు. మొదట్లో దీనిని పక్కాగా పాటించినప్పటికీ ప్రస్తుతం అందరూ తమ వ్యక్తిగత వాహనాలపైనే రాకపోకలు సాగిస్తున్నారు.

వాహన కాలుష్యం తీవ్రంగా పెరుగుతుండడంతో సమస్య నివారణకు తమ వంతు బాధ్యతగా ఏదో ఒకటి చేయాలని జీవీఎంసీ అధికారులు భావించారు. రామాంజనేయులు కమిషనర్‌గా వున్న సమయంలో ప్రతి సోమవారం 'వెహికల్ ఫ్రీ డే'గా ప్రకటించారు. ఆ రోజు కమిషనర్ నుంచి కార్మికుడి వరకూ ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద నుంచి సైకిల్ లేదా ఆటో, ఆర్టీసీ బస్సులో విధులకు హాజరుకావాలని నిర్ణయించారు. ఇందుకోసం అధికారులు, సిబ్బందికి లక్షలాది రూపాయలు వెచ్చించి జీవీఎంసీ సైకిళ్లను సమకూర్చింది. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంతోపాటు జోనల్ కార్యాలయాలకు పనులపై వచ్చే సందర్శకుల వాహనాలను కూడా లోపలకు అనుమతించకుండా బయటే నిలిపివేయాలని ఆదేశించారు. మొదట్లో దీనికి అందరి నుంచి సానుకూల స్పందన వచ్చింది. అధికారులు, ఉద్యోగులు తమ వాహనాలను పక్కన పెట్టి సైకిళ్లు, బస్సుల్లో విధులకు హాజరయ్యేవారు. అయితే కమిషనర్లు మారిపోవడంతో రానురాను దీనిపై శ్రద్ధ తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు అధికారులంతా తమ అధికారిక, వ్యక్తిగత వాహనాలపైనే విధులకు హాజరవుతున్నారు. కార్యాలయం గేటు వద్ద వాహనం దిగిపోయి అక్కడి నుంచి తమ ఛాంబర్‌కు నడుచుకుంటూ వెళ్లిపోతున్నారు. ఆ వాహనాలను మాత్రం ప్రధాన కార్యాలయం సెల్లార్‌లో పార్కింగ్ చేస్తున్నారు. అధికారుల వాహనాలు కావడంతో సెక్యూరిటీ సిబ్బంది కూడా అడ్డుచెప్పలేకపోతున్నారు. అయితే సందర్శకుల వాహనాలను మాత్రం సెల్లార్‌లోకి అనుమతించకపోవడంతో వారంతా ప్రధాన కార్యాలయం చుట్టూ రోడ్డుపైనే పార్కింగ్ చేసేస్తున్నారు. వందలాది వాహనాలను రోడ్డుకు ఇరువైపులా కార్యాలయం చుట్టూ నిలిపేస్తుండడంతో ఆ ప్రాంతంలో సోమవారం వస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వెహికల్ ఫ్రీ డే వల్ల ఆశించిన ప్రయోజనం నెరవేరకపోగా, కొత్త సమస్య మొదలైంది. దీనిపై సందర్శకుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఆశయం అమలు కానప్పుడు వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయడం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

క్షేత్రస్థాయి పర్యటనకు మినీ బస్సు

- సంజయ్‌జాజు కమిషనర్‌గా వున్న సమయంలో క్షేత్రస్థాయి పర్యటన కోసం ఒక మినీ బస్సును వాడేవారు. కమిషనర్‌తోపాటు హెచ్ఓడీలంతా ఆ వాహనంలో తనిఖీలకు వెళ్లేవారు. క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లాల్సిన అధికారులంతా కమిషనర్ బంగ్లాకు చేరుకుంటే అక్కడి నుంచి బస్సు బయలుదేరేది. ఒకవేళ సందర్శనకు వెళ్లే దారిలో ఎవరైనా అధికారుల ఇళ్లు వుంటే వారిని అక్కడే పికప్ చేసుకునేవారు. దీనివల్ల వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గేది. ఇంధనం ఆదా అయ్యేది. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడేది.
- జీవీఎంసీ ప్రధాన కార్యాలయంతోపాటు జోనల్ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలి. దీనివల్ల వారంతా ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుంది.
- గతంలో సైకిళ్లు అందుకున్న అధికారులంతా పక్కాగా వాటిని వినియోగించేలా కమిషనర్ చర్యలు తీసుకోవడం వల్ల కొంత ప్రయోజనం వుంటుంది.

24న మంత్రి లోకేష్ రాక

టెక్‌హబ్ కార్యక్రమానికి హాజరు



విశాఖపట్నం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ఈనెల 24న విశాఖలో ఏపీ ఎలక్ట్రానిక్స్, ఐటీ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించే టెక్‌హబ్ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. రేషపువానిపాలెంలో ఏర్పాటుకానున్న సదస్సుకు మంత్రి హాజరై ప్రసంగించనున్నారు.

సిటీ డైరీ

- ఉదయం 10 గంటలకు నక్కవానిపాలెంలో గల వివేకానంద కల్యాణ మండపంలో చైల్డ్ రైట్ ప్రొటక్షన్ ఫోరం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- ఉదయం 10 గంటలకు జడ్పీ హాల్‌లో సర్వసభ్య సమావేశం
- ఉదయం 10.30 గంటలకు లాసెన్స్ బే కాలనీ శివశివాని స్కూల్‌లో మట్టితో వినాయక విగ్రహాల తయారీపై అవగాహన
- సాయంత్రం 4 గంటలకు ఎన్ఏడీ వద్ద గల హస్మి భవన్‌లో ప్రభుత్వ రంగ పరిశ్రమల అవగాహనా సదస్సు
- సాయంత్రం 5 గంటలకు పెద్దవాల్తేరులో గల కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో గురుపూజోత్సవం
- సాయంత్రం 5 గంటలకు వైఎంసీఏలో నాన్ రెసిడెంట్ ఇండియన్స్ పెరెంట్స్ అసోసియేషన్ సమావేశం
- సాయంత్రం 6 గంటలకు కళాభారతిలో సంగీత విభావరి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సూక్తి

మనకోసం చేసే పని
మనతోనే
అంతరించిపోతుంది.
పరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▶ ....
2. DYUT ▶ ....
3. ALTS ▶ ....
4 RCKO ▶ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం
కేసులో 14 ఉడతలను
ఇరాన్ పోలీసులు
అరెస్టు చేశారు.




పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER
CROCUS
DAFFODIL
DAISY
GERANIUM
HONEYSUCKLE
LAVENDER
LILAC
LILY
MARIGOLD
ORCHID
PANSY
SUNFLOWER
TULIP
VIOLET

దారి కనుక్కోండి



పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటిరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. ష్యభవిత్తు ▶ ....
2. మాణంరాయ ▶ ....
3. వృఅభిద్ధి ▶ ....
4. సంవరంత్స ▶ ....

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసాహారా? శాకాహారా?

బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్ !

టీచర్ : !!!!!!!!


జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం

చెప్పగలరా? :
మందారం

బొమ్మ గీయండి



రంగులు వేయండి



తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 21 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 21 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 21 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: సెప్టెంబర్ 6 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 19, 23, 27, 28, 29, 30, అక్టోబర్ 1, 7, 14 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : అక్టోబర్ 23న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్

ఉష్ణోగ్రత	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	32.3	26.8
విమానాశ్రయం	35.2	26.8

బుధవారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ మంగళవారం ఉదయం 7.30 గంటలకు 75, ఎయిర్ పోర్టులో 76, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 91, ఎయిర్‌పోర్టులో 80 శాతంగా నమోదైంది.

మట్టి గణేశుడే..మహా గణపతి

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి', శ్రీప్రకాష్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమల తయారీపై అవగాహన..


గణనాథుని తయారీలో నిమగ్నమైన విద్యార్థిని

సీతమ్మధార, ఆగస్టు 22: పర్యావరణ పరిరక్షణ కోరుతూ 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి', శ్రీప్రకాష్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మట్టి వినాయకుల తయారిపై అవగాహన కల్పించేందుకు 'మట్టి గణపతే.. మహా గణపతి' పేరుతో బృహత్తర కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గత కొన్నేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దామంటూ ప్రజలకు అవగాహక కల్పిస్తూ వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తూ వస్తున్న 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'...ఇప్పుడు మరో అడుగు ముందుకేసి మట్టి వినాయక విగ్రహాల తయారీపై అవగాహన కల్పిస్తోంది. ఇందులో భాగంగా సీతమ్మధారలోని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమల తయారీపై అవగాహన కల్పించారు. విగ్రహాలను ఏ విధంగా తయారుచేయాలో 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ప్రతినిధి రామకృష్ణ విద్యార్థులకు నేర్పించారు.

అబ్బురపరిచిన చిన్నారులు రూపొందించిన విగ్రహాలు

విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా మట్టి విగ్రహాలను రూపొందించారు. క్లేతో చిన్నారులు తీర్చిదిద్దిన గణేశుని విగ్రహాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇటువంటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణకు ఉపకరిస్తాయన్నారు. తాము సొంతంగా తయారుచేసిన విగ్రహాలనే వినాయక చవితి పండుగ రోజున పూజిస్తామని విద్యార్థులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీప్రకాష్ విద్యాసంస్థ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రతిమల తయారీ గురించి వివరిస్తున్న 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ప్రతినిధి రామకృష్ణ


చవితి పండుగకు నా విఘ్నేశ్వరుడు రెడీ..


తయారుచేసిన వినాయక విగ్రహాలతో శ్రీప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులు

బ్యాంకులన్నీ బంద్

నిలిచిన లావాదేవీలు • విలీనం, నిరర్ధక ఆస్తులు వద్దని బ్యాంకు ఉద్యోగ సంఘాల డిమాండ్


సీతమ్మధారలో మూతపడిన ఆంధ్రా బ్యాంకు

విశాఖపట్నం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ప్రజా వ్యతిరేక బ్యాంకింగ్ రంగ సంస్కరణలను నిరసిస్తూ బ్యాంకు ఉద్యోగ సంఘాలు మంగళవారం నిర్వహించిన ఒకరోజు సమ్మె విజయవంతమైంది. బ్యాంకు ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొనడంతో మొత్తం ప్రభుత్వ రంగ బ్యాంకులన్నీ మూతపడ్డాయి. దీంతో వందల కోట్ల రూపాయల లావాదేవీలు నిలిచిపోయాయి. నగదు లభించక సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. డిపాజిట్ చేసిన చెక్‌లు వసూలైతే చెల్లింపులు చేయాలని ఎదురుచూసిన వ్యాపారులకు తీవ్ర నిరాశ ఎదురైంది. ఇదిలావుండగా బ్యాంకు ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు అన్ని సంఘాలకు చెందిన బ్యాంకు ఉద్యోగులు జీవీఎంసీ ఎదురుగా వున్న గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ఉదయం సమావేశమై ప్రభుత్వ, బ్యాంకింగ్ యజమాన్యాలపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు... విధానాలను దుయ్యబట్టారు. దీనికి యూఎఫ్‌బీయూ నగర కన్వీనర్ సీఏఎస్ ప్రభాకర్ నాయకత్వం వహించి ప్రసంగించారు. ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనం, నిరర్ధక ఆస్తుల విలీనం, కార్పొరేట్ సంస్థల రుణ మాఫీలను వ్యతిరేకిస్తూ బ్యాంకు ఉద్యోగులు ఈ సమ్మెను చేపట్టారని వివరించారు. ఫైనాన్షియల్ రిజల్యూషన్ డిపాజిట్ ఇన్సూరెన్స్ బిల్లు-2017ను ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదించిందని, , ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందితే డిపాజిట్‌దార్లకు గ్యారెంటీగా వున్న బీమా, క్రెడిట్ గ్యారెంటీ సదుపాయాలు ఇక లభించవని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థల మొండి బకాయిల వల్ల బ్యాంకుల మనుగడే ప్రశ్నార్థకంగా మారనుందని ఆందోళన వ్యక్తం చేశారు. రుణాలు ఎగవేసిన వారి పేర్లను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పెద్దనోట్ల రద్దు సందర్భంగా బ్యాంకు ఉద్యోగులు ఎంతో శ్రమించి, కష్టనష్టాలకోర్చినా ప్రభుత్వం తగిన విధంగా స్పందించలేదని ఆరోపించారు. ఆయా ఖర్చులను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. జీఎస్‌టీ పేరుతో బ్యాంకు చార్జీలను పెంచవద్దని, ఖాతాదారులపై భారం పడుతుందని పేర్కొన్నారు. బ్యాంకు పాలక మండళ్లలో డైరెక్టర్ల ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్‌సీబీఈ నుంచి ఎన్. సాంబశివరావు, ఏఐబీఈఏ తరపున యుగంధర్, రవికుమార్, ఏఐబీఓసీ నుంచి వాసుదేవరావులు మాట్లాడారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని, బ్యాంకింగ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు చేపట్టాలని యూఎఫ్‌బీయూ కన్వీనర్ ప్రభాకర్ కోరారు.



ఆందోళన కార్యక్రమానికి హాజరైన వారినుద్దేశించి మాట్లాడుతున్న బ్యాంకు ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు

ఊరెళ్లినా ఇల్లు సేఫ్

- చోరీలకు చెక్
- తాళం వేసి ఉన్న ఇళ్ల భద్రతకు ప్రత్యేక యాప్
- స్మార్ట్ ఫోన్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి
- ఊరెళ్లినప్పుడు యాప్‌లో వివరాలు నమోదు చేస్తే చాలు
- ప్రత్యేక పరికరం అమర్చడం ద్వారా పోలీస్ నిఘా
- నగరంలో విజయవంతంగా అమలు
- ఇప్పటికే 260 మంది రిజిస్ట్రేషన్
- సేవలన్నీ ఉచితం



ఏదైనా శుభకార్యానికో, విహారానికో ఇంటిల్లపాది బయటకు వెళితే ధ్యాసంతా ఇంటి మీదే ఉంటుంది. ఎవరైనా దొంగలు చొరబడి లూటీ చేసేస్తారేమోనన్న భయం ఒక్క పట్టాన మనసును కుదురుగా ఉంచదు. దీని వల్ల ఆనందకరమైన సమయాన్ని ఆస్వాదించలేని పరిస్థితి. అలా కాకుండా ఇంటికి తాళం వేసుకుని ఎంతదూరం వెళ్లినా అక్కడి నుంచే ఇంటిని సెల్‌ఫోన్‌లోనే వీక్షించగలిగితే.. అంతకంటే సంతోషకరమైన విషయం మరేముంటుంది... సరిగ్గా అలాంటి సదుపాయాన్నే నగర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు. ఇళ్ల చోరీల నియంత్రణ కోసం 'లాక్డ్ హౌస్ మానెటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్)' పేరుతో ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. - ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం



పోలీసులు ఇంటి వద్ద అమర్చే కెమెరాలు


ప్రశాంత నగరంగా పేరొందిన విశాఖలో శాంతిభద్రతల సమస్య పెద్దగా ఉండదు. ఎప్పుడో ఒకసారి హత్యలు వంటి వి జరుగుతున్నా ఫ్యాక్షనిజం వంటి సంస్కృతి కనిపించదు. దీంతో పోలీసులకు నేరాల నియంత్రణే ప్రధాన సవాల్‌గా మారింది. నగరంలో ప్రతి ఏటా సగటున 1700 వరకూ వివిధ రకాల చోరీలకు సంబంధించిన కేసులు నమోదవుతుంటాయి. వీటిలో సుమారు 400 వరకు ఇళ్లలో దొంగతనాలు జరుగుతుండగా, దోపిడీలు మరో 50 వరకూ ఉంటాయి. అంటే ఏడాదిలో నమోదయ్యే మొత్తం చోరీల కేసుల్లో దాదాపు మూడో వంతు కేసులు ఇళ్లలో జరిగే పగటి, రాత్రి పూట దొంగతనాలు, దోపిడీలే ఉంటున్నాయి. వీటికి అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు నిత్యం అనేక ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేస్తుంటారు. అయినప్పటికీ నగరవాసుల నుంచి సరైన సహకారం లభించకపోవడం, అప్పుడప్పుడూ నిఘా లోపించడం వంటి కారణాలతో దొంగలు తమ చోరకళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంటారు. నగరంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉండడంతో రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ఎన్.సాంబశివరావు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఇళ్ల చోరీలకు అడ్డుకట్ట వేయడంపై దృష్టి సారించారు. కొంతమంది నిపుణుల సహకారంతో ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను రూపొందించారు. దీనిని స్మార్ట్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటే ఎవరైనా ఊరెళ్లినప్పుడు ఆ వివరాలను యాప్‌లో నమోదు చేస్తే పోలీసులు ఆ ఇంట్లో ఒక సాంకేతిక పరికరం అమర్చుతారు. దీని వల్ల ఇంట్లో ప్రతి కదలికను ఇంటి యజమానులతో పాటు పోలీస్ కంట్రోల్‌రూమ్ సిబ్బంది ప్రత్యక్షంగా వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. దీని వల్ల దొంగలెవరైనా ఇంట్లోకి చొరబడినట్టయితే వెంటనే వారిని అదుపులోకి తీసుకోవడం ద్వారా నేరం జరగకుండా నియంత్రించినట్టవుతుంది. దీనిని రాష్ట్రంలోని అన్ని పోలీస్ యూనిట్లలో ప్రారంభించాలని ఆయా యూనిట్ల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 15 నుంచి దీనిని ప్రారంభించారు. ఇప్పటి వరకూ 260 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలిలా..

స్మార్ట్ ఫోన్ ఉన్నవారెవరైనా గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న తరువాత ఇంటి నుంచి యాప్‌లో తమ ఇంటి చిరునామా, తమ వ్యక్తిగత వివరాలు, సెల్‌ఫోన్ నంబర్‌ను అందులో ఎంటర్ చేస్తే పోలీసుల వద్ద ఆ వివరాలు రిజిస్టర్ అయిపోతాయి. ఎప్పుడైనా ఇంటికి తాళం వేసి ఊరెళ్లాల్సి వస్తే రెండు రోజులు ముందుగా యాప్‌ను ఓపెన్ చేస్తే అందులో 'వాచ్' అనే ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి. ఎప్పుడు ఊరెళ్లేది?, తిరిగి ఎప్పుడు వస్తున్నారనే విషయాన్ని అందులో తెలపాలి. ఆ వివరాలు నేరుగా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు చేరతాయి. దీంతో సంబంధిత పోలీస్ స్టేషన్ నేర పరిశోధన విభాగం సిబ్బంది ఇంటికి వచ్చి ఒక ప్రత్యేకమైన పరికరాన్ని బయటకు కనిపించని విధంగా ఇంట్లో ప్రధానమైన ప్రదేశంలో అమర్చుతారు. ఆ పరికరం 200 డిగ్రీల కోణంలో దృశ్యాలను రికార్డు చేస్తుంది. ఈ తరహా పరికరాలు తొలివిడతగా నగరానికి 75 పంపించారు. అవసరమైతే మరికొన్ని పంపించేందుకు రాష్ట్ర పోలీస్ అధికారులు సుముఖత వ్యక్తం చేశారు.



కంట్రోల్ రూం



ఎలా పనిచేస్తుందంటే..



యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న తరువాత ఇంటి వద్ద నుంచే ఇంటికి సంబంధించిన వివరాలను అందులో రిజిస్టర్ చేయడం వల్ల గూగుల్ మ్యాప్‌లో ఆ ఇంటి లోకేషన్ కంట్రోల్ రూమ్‌లోని మానెటర్‌పై ప్రత్యక్షమవుతుంది. దీంతో కంట్రోల్ రూమ్ సిబ్బంది రిజిస్టర్ చేసుకున్న ఇల్లు ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుందో గుర్తించి ఆ పోలీస్‌స్టేషన్ రిజిస్టర్‌లో నమోదు చేసుకునేందుకు సిబ్బందికి ఉపయోగపడుతుంది. ఊరెళుతున్నట్టు రెండురోజుల ముందుగానే యాప్‌లో సమాచారం నింపడం వల్ల పోలీస్ సిబ్బంది ఒక పరికరాన్ని ఇంట్లో అమర్చుతారు. ఆ పరికరానికి ఎయిర్‌టెల్ కంపెనీకి చెందిన ఒక సిమ్‌కార్డు లాంటి కార్డుని ఏర్పాటు చేస్తారు. ఆ కార్డు ద్వారా కెమెరాలో రికార్డవుతున్న దృశ్యాలను కంట్రోల్‌రూమ్‌కి ఎప్పటికప్పుడు పంపించేస్తుంది. ఒకవేళ విద్యుత్ సరఫరా ఆగిపోయినా పరికరం పనిచేయడానికి ఎలాంటి ఇబ్బందిలేకుండా ఉండేందుకు ఆరు గంటలపాటు బ్యాకప్ కలిగిన యూపీఎస్ ఆ పరికరంలో ఉంటుంది. దీనికి పోలీసులు ఎలాంటి చార్జీలను వసూలు చేయరు. అయితే ఆ కెమెరాలో రికార్డవుతున్న దృశ్యాలను ఎవరైనా సెల్‌ఫోన్ ద్వారా వీక్షించాలనుకుంటే మాత్రం ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ విధించే చార్జీలను చెల్లించాల్సి వుంటుంది.

అందరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



ఇళ్ల చోరీలతోపాటు ఇంట్లో జరిగే దోపిడీలను నియంత్రించేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌లో తమ ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. దీని వల్ల ఇంటికి తాళం వేసుకుని ఎక్కడికి వెళ్లినా... ఎన్ని రోజులు రాకపోయినా ఇంటి గురించి బెంగలేకుండా ప్రశాంతంగా గడపవచ్చు. పోలీస్‌శాఖ పరంగా అందించే సదుపాయాలకు ఎలాంటి చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే సెల్‌ఫోన్‌లో కూడా తమ ఇంటిని నిరంతరం పరిశీలించాలనుకుంటే మాత్రం నెట్‌వర్క్ కంపెనీకి కొంత మొత్తాన్ని చార్జీగా చెల్లించాల్సి ఉంటుంది. - **నాగేంద్రకుమార్,** జాయింట్ సీపీ



చిన్నప్పటి నుంచే పిల్లలకు ఐఐటీ కోచింగ్. ఉదయం 7 నుంచి రాత్రి 7 గంటల వరకు స్కూల్. ఆదివారం కూడా పుస్తకాలతో కుస్తీ. క్షణం తీరిక ఉండదు. కాస్త సమయం దొరికితే టీవీతో కాలక్షేపం..కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి ఇది. వీరికి ఆటలపై అవగాహన ఉండదు. ఆడుకుందామనుకుంటే మైదానం ఉండదు. ఎటువంటి శారీరక శ్రమ లేకపోవడంతో అనారోగ్యం పాలవుతున్నారు. ఒత్తిడితో చిత్తవుతున్నారు. పిల్లలకు వ్యాయామం తప్పనిసరని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. - కూర్మన్నపాలెం



ఆటలెరుగని బాల్యం

- చదువుపైనే ధ్యాస
- కార్పొరేట్ పాఠశాలల్లో పుస్తకాలతో కుస్తీ
- నిత్యం మానసిక ఒత్తిడి
- వేసవి సెలవుల్లోనూ ఖాళీగా ఉంచని తల్లిదండ్రులు
- ర్యాంకులపైనే శ్రద్ధ
- ఊబకాయం, వ్యాధులతో చిన్నారులు సతమతం
- పిల్లలకు వ్యాయామం తప్పనిసరని వైద్య నిపుణుల సూచన

పిల్లలు చురుకుగా ఉండాలంటే ఆటలాడాలి. శారీరక శ్రమ ఉంటేనే ఉత్సాహంగా కనిపిస్తారు. గతంలో చిన్నారులు ఎప్పుడూ నవ్వుతూ, తుళ్లుతూ, కేరింతలు కొడుతూ ఒకరితో ఒకరు సరదాగా ఆడుకునేవారు. రోజంతా ఆటలపైనే ఆసక్తి కనబరిచేవారు. శరీరం అలసిపోయేదాకా ఆడుకుని, ఇంటికి వచ్చి శుభ్రంగా స్నానం చేసి, భోజనం ముగించి, తొందరగా నిద్రించేవారు. ఉదయం 6 గంటలకే నిద్రలేచి అక్షరాలు దిద్దేవారు. అమ్మమ్మ, తాతయ్య, నాన్నమ్మల పర్యవేక్షణలో ఆరోగ్యంగా ఉండేవారు. ప్రస్తుత తరుణంలో తల్లిదండ్రులు కార్పొరేట్ పాఠశాలల మోజులో పడి కేవలం చదువు గురించే ఆలోచిస్తున్నారు. ఆ స్కూల్‌కు క్రీడా మైదానం ఉందా?, ఆటలాడిస్తారా? వంటివి అసలు పరిగణనలోకే తీసుకోవడం లేదు. పిల్లలను అటువంటి పాఠశాలల్లో చేర్చి బాల్యంలోని మాధుర్యాన్ని దూరం చేస్తున్నారు. పిల్లలకు రోజంతా పుస్తకాలతో కుస్తీ, పాఠశాల అయ్యాక ట్యూషన్ల గోల. ఇంటికి వచ్చాక హోం వర్కులు చేసి నిద్రపోయే సరికి అర్ధరాత్రి అవుతుంది. దీని వలన బాల్యంలోనే మానసిక ఒత్తిడి. ఈ ఒత్తిళ్లతో అనేక మంది చిన్నారులు వ్యాధుల బారినపడుతున్నారు. శారీరక శ్రమ లేకపోవడంతో ఊబకాయులుగా మారుతున్నారు. నగరంలో మూడో వంతు పాఠశాలలకు ఆట స్థలాలు లేవు. గ్రేడింగ్‌లు, ర్యాంకులు ఎలా వస్తున్నాయి?, ఏ పాఠశాల ఎన్ని గంటలు ఎక్కువ ఉంచుతుంది?.. అనే ధ్యాసలో తల్లిదండ్రులు ఉంటున్నారు. దీనికి అనుగుణంగా పాఠశాల యాజమాన్యాలు కూడా ప్రవర్తిస్తున్నాయి.

వేసవిలో సైతం

విద్యార్థులకు సుమారు 45 రోజులు వేసవి సెలవులు ఉంటాయి. వేసవిలో పిల్లలు ఎండ బారిన పడకుండా ఉండడంతో పాటు సంవత్సరమంతా చదువుతో ఒత్తిడికి గురైన విద్యార్థులు ఉపశమనం పొందేందుకు ప్రభుత్వం ఈ సెలవులు ఇస్తుంది. అయితే ఆ సమయంలో కూడా పిల్లలను తల్లిదండ్రులు ఖాళీగా ఉంచడం లేదు. చేతి రాతను మెరుగుపరచాలని ఒకరు, సులువు పద్ధతుల్లో గణితం అని ఒకరు, అబాకస్ ఒకరు, పద్యాలు, శ్లోకాలు, చిత్రలేఖనం, నృత్యాలు.. అంటూ మరొకరు ఎవరికి నచ్చిన పంథాల్లో వారు పోటీ పడి పిల్లలను చేర్పిస్తున్నారు. వేసవిలో ఎక్కడికక్కడ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నా వాటిలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. దీంతో చిన్నారుల ఆటలు కాస్తా అటకెక్కాయి.



తీవ్ర ఒత్తిడిలో చిన్నారులు

నిరంతరం విద్యాభ్యాసం వలన, సరైన ఆటలు లేకపోవడంతో చిన్నారులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. తీరిక లేని చదువు వలన వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అధిక సమయం కింద కూర్చొని చదవడం వలన వెన్నునొప్పి, కంటికి విశ్రాంతి లేకపోవడంతో కంటి జబ్బులు, తలనొప్పి తీవ్రమవుతున్నాయి. ఇటీవల చిన్న పిల్లల వైద్యుల వద్దకు కనీసం రోజుకు 15 నుంచి 20 మంది చిన్నారులు ఇటువంటి సమస్యలతో వస్తున్నారు.



పిల్లలకు ఆటలు ముఖ్యం



పిల్లలు ఆటలకు దూరం కావడంతో సహజ సిద్ధంగా శరీరం తయారు చేసుకునే విటమిన్లను కోల్పోతారు. శారీరక వ్యాయామం కొరవడుతుంది. ఆటల వలన సిద్ధించే నాయకత్వ లక్షణాలు కరువవుతాయి. ఆరు బయట ఆటల వలన సూర్యరశ్మి సోకి విటమిన్- డి లభించి ఎముకల్లో దృఢత్వం పెరిగి రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఆటలు లేకుంటే మానసిక ఎదుగుదలకు దూరమవుతారు. ఆటలాడేటప్పుడు మనసు, మెదడుకు ఆహ్లాదం చేకూరి ఉత్తేజితులవుతారు. ఆలోచన జ్ఞానం పెరుగుతుంది.

- డాక్టర్ ఎన్.ఎల్.నరసింహారావు, చిన్న పిల్లల వైద్య నిపుణులు

క్రీడలతో ఉజ్వల భవిత



క్రీడల వలన విద్యార్థులకు శారీరక ఎదుగుదలతో పాటు మానసిక పరిపక్వత ఉంటుంది. క్రీడాకారులకు ప్రభుత్వం మంచి తోడ్పాటు అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. క్రీడలు జయాపజయాలను సమానంగా స్వీకరించే గుణాన్ని నేర్పుతాయి. క్రీడలు ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని, భవిష్యత్తులో ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనే మానసిక స్థయిర్యాన్ని ఇస్తుంది. విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యమిచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలి. **- సాంబశివరావు,** ఎంఈవో



ఆటలు లేకుంటే అనర్థం

ఆటలు ఆడకపోతే తీవ్ర అనర్థాలు చోటు చేసుకోవడం ఖాయమని పలువురు వైద్యులు చెబుతున్నారు.


- జ్ఞాపక శక్తి మందగించి మతిమరుపు అధికమై శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.
- శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఎదుగుదల మందగిస్తుంది.
- ఊబకాయం పెరిగి పలు రోగాలు దరికి చేరతాయి.
- సూర్యరశ్మి తగలకపోవడంతో అతి నీల లోహిత కిరణాలు సోకక కంటి, చర్మ వ్యాధులు వచ్చే అవకాశం మెండుగా ఉంది.





సాగర తీరంలో సందడి

పర్యాటకులను విశేషంగా ఆకర్షించే ప్రదేశాల్లో ఆర్కే బీచ్ రోడ్డు ఒకటి. దేశ, విదేశీ పర్యాటకులు విశాఖ సాగర తీరం ఎంతో ఉల్లాసంగా గడుపుతారు. బీచ్ రోడ్డు ఫుట్‌పాత్‌పై వాకింగ్ చేస్తారు. కెరటాలకు కేరింతలు కొడతారు. విశాఖ నగరానికి విదేశీ పర్యాటకుల తాకిడి ఎక్కువైంది. రష్యన్ పర్యాటకులు మంగళవారం ఉదయం కాళీమాత ఆలయం నుంచి బీచ్ రోడ్డులో వాకింగ్ చేస్తూ సందడి చేశారు. సముద్రపు అలలు కాళీమాత గుడి నుంచి వైఎంసీఏ వరకు ఫుట్‌పాత్‌ను తాకేలా ముందుకు వచ్చాయి. దీంతో సందర్శకులు ఎంజాయ్ చేశారు. - బీచ్ రోడ్డు



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

● రైతుబజారు చుట్టూ పశువులే

ఎంవీపీ రైతు బజారు చుట్టూ పశువులే ఉంటున్నాయి. ఆవులు,గేదెలు ఇక్కడ గుంపులుగా సంచరిస్తున్నాయి. కొను గోలుదారులు రైతుబజారుకు రాకపోకలు సాగించే మార్గంలో ఇవి ఉంటున్నాయి. రైతు బజారులోని కూరగాయల స్టాల్స్ నుంచి వెలువడిన వ్యర్థాలు రైతులు బయట పడేయడంతో వాటిని తినేందుకు ఎగబడుతున్నాయి. ఇవి పార్కింగ్ స్థలం వద్ద ఉంటూ వాటిలో అవి పోట్లాడుకుని బైక్‌ల మీద పడుతు న్నాయి. దీనితో బైక్‌లు పాడవుతున్నాయి. అక్కడకు వచ్చిన కోనుగోలుదారులు కూడా ఇబ్బందిపడుతున్నారు. రైతు బజారు పరిసరాల్లోనికి పశువులు రాకుండా నియంత్రించాలని రైతు బజారు ఎస్టేట్ అధికారులకు విజ్ఞప్తి చేశాం. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

టి. ఉషారాణి, ఎంవీపీకాలనీ

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

జీవీఎంసీ ఉపాధ్యాయులకు 'స్మార్ట్ క్లాసులు'

పెదవాల్తేరు: నగరంలోని ఆరు జీవీఎంసీ పాఠశా లల ఉపాధ్యాయులకు ఈనెల 21నుంచి 24వ తేదీ వరకు స్మార్ట్ క్లాస్‌లు నిర్వహిస్తున్నట్టు కేడీపీఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీఏ నాయుడు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 నుంచి 3 గంటల వరకు స్మార్ట్ క్లాసులు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలి పారు. అయన మాట్లాడుతూ గూగుల్ ఐఎల్, ఎఫ్ఎస్ సంస్థ సహకారంతో విద్యాబోధన చేస్తున్నారన్నారు. ఒక ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు, హైస్కూల్‌లో నాలుగురు ఉపాధ్యాయులు చొప్పున ఆరు పాఠశాలల్లో 16 మంది ఉపాధ్యాయులకు స్మార్ట్ క్లాస్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నగరంలో విశాఖ, అనకాపల్లి భీమిలిలలో జీవీఎంసీ కమిషనర్ హరినారా యణన్ అదేశాలతో 27 హైస్కూల్‌లు, 150 ప్రాథమిక పాఠశాలల్లో తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.



ఉపాధ్యాయులకు తరగతులు నిర్వహిస్తున్న గూగుల్ ఐఎల్, ఎఫ్ఎస్ సంస్థ ఇన్‌స్ట్రక్టర్లు

వీ టీం ఆధ్వర్యంలో వినాయక మట్టి ప్రతిమల పంపిణీ

బీచ్ రోడ్డు: వీరుమామ విటీం ఈవెంట్ మేనే జ్‌మెంట్ సంస్థ, గ్రీన్ దునియా సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఆర్కేబీచ్ కాళీమాత గుడి వద్ద ప్రజలకు ఎమ్మెల్సీ మాధవ్ మట్టి వినాయక విగ్ర హాలను పంపిణీ చేశారు. మొదటి ప్రతిమను మిసెస్ సౌత్ ఇండియా గాయత్రికి అందించారు. కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాధవ్ మాట్లాడుతూ విశాఖ నగర కలుషితం కాకుండా కాపాడం ప్రతి ఒక్క రి బాధ్యత అన్నారు. వీరుమామా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం సమాజానికి ఉపయోగపడేదిగా ఉందన్నా రు. మరో అతిథి లక్ష్మీభార్గవి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ఇలా మట్టి గణపతి ప్రతిమలను పం చడం మంచి పరిణామం అన్నారు. సుమారు 2000 విగ్రహాలుపంపిణీ చేసినట్టు సంస్థ అధినేత విరు మా మా తెలిపారు. కార్యక్రమంలో గ్రీన్ దునియా ప్రతినిధి వంశీ, వి టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మిసెస్ సౌత్ ఇండియా గాయత్రికి మట్టి గణపతిని ఇస్తున్న ఎమ్మెల్సీ మాధవ్



ఏఎస్‌రాజా కళాశాలలో మట్టి విగ్రహాల పంపిణీ

పర్యావరణ విశాఖ, గ్రీన్ క్లైమెట్ ఆధ్వర్యంలో..

ఎంవీపీకాలనీ: ఎంవీపీకాలనీలోని ఏఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులకు పర్యావరణ విశాఖ, గ్రీన్ క్లైమేట్ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వినాయకచవితి పర్వదినాన్ని పర్యావరణ హితంగా చేసుకోవాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తదితర రసాయనా లను వాడిన వినాయక ప్రతిమలను పూజకు ఉపయో గించరాదని, మట్టి విగ్రహాలు పర్యావరణ హితంగా ఉంటాయని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవీ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

మట్టి వినాయకులతో కాలుష్యాన్ని అరికడదాం: ఎమ్మెల్యే

వెంకోజీపాలెం: ఈ వినాయక చవితికి ప్రతిఒక్కరు మట్టి వినాయకులను ఉపయోగించి వాతావరణ కాలు ష్యాన్ని పారదోలాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు సూచించారు. స్వాతి ప్రమోటర్స్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్త వెంకోజీపాలెం ఆంజనేయస్వామి ఆలయం వద్ద జరిగిన వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని కాపా డేందుకు స్వాతి ప్రమోటర్స్ చేస్తున్న కార్యక్రమం అభినందనీయమన్నారు. అందరూ మట్టి విగ్రహాలనే వాడాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో స్వాతి ప్రమోటర్స్ డీజీఎం సుబ్బలక్ష్మి, ఏజీఎం పీలా సుబ్ర హ్మణ్యం, టీడీపీ నాయకులు మళ్ల అప్పలరాజు, బుగత సత్యనారాయణ, బైరెడ్డి పోతనరెడ్డి, శరగడం నాగేశ్వర రావు, గ్రామ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కరకచెట్టు పోలమాంబ ఆలయంలో...

పెదవాల్తేరు: మట్టి వినాయక విగ్రహాలను విని యోగించాలని తెలుగుదేశం పార్టీ నగర కార్యదర్శి చోడె వెంకట పట్టాభిరామ్ అన్నారు. స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పెదవాల్తేరు కరక చెట్టు పోలమాంబ దేవాలయంలో 400 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. పట్టాభిరామ్ మాట్లాడుతూ కాలుష్యాన్ని తరిమికొడదాం అనే నినాదంతో స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ కృష్ణారెడ్డి మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బైరెడ్డి పోతన్నరెడ్డి, డీజీఎం ఎం.వేణుగోపాల్, అలయం ఈవో పీవీవీ సత్యనారాయణ, కృష్ణాచార్యులు, దేవాలయం సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

బీచ్ రోడ్డు: గణనా థుని నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం ట్రాఫిక్ ఏడీ సీపీ మహేంద్ర పాత్రుడు పరిశీలించారు. నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా చర్యలు నగర పోలీసు అధికారులు ప్రణాళికను రూపొందించారు. అందులో భాగంగా మంగళవారం సాగరతీరం లోని హవామహల్ ఎదురుగా నిమజ్జన ఏర్పాట్లను ట్రాఫిక్ ఏడీసీపీ మహేంద్ర పాత్రుడు పరిశీలించారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఏడీసీపీ



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ నాగేశ్వరరావు

'హక్కులపై అవగాహన పెంచుకోవాలి'

ఎంవీపీకాలనీ: దివ్యాంగులకు రాజ్యాంగం కల్పించిన హక్కు లపై అవగాహన పెంచుకోవాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఏయూ సెల్ ఫర్ డిఫరెంట్లీ ఏబుల్డ్ పర్సన్స్‌లో నిర్వహించిన రైట్స్ ఆఫ్ ద డిఫ రెంట్లీ ఏబుల్డ్ పర్సన్స్ సదస్సును ఆయన ప్రారంభించారు. పారా బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సత్తిబాబు, తెలంగాణ పారా బ్యాడ్మిం టన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సంజీవయ్యను వీసీ సత్కరిం చారు. కార్యక్రమంలో డీటీసీ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు

జన జాగరణ సమితి ధర్నా

ఎంవీపీకాలనీ: ఫీజు రీయింబర్స్‌మెంట్ అక్రమాలకు పాల్పడు తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు జనజాగ రణ సమితి ఆధ్వర్యంలో బీసీ సంక్షేమశాఖ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. వినతిపత్రాన్ని బీసీ సంక్షేమశాఖ ఉపసంచాలకులు లేకపోవడంతో ఆయన కుర్చీకి అందజేశారు.

కనకమ్మ మారువారం పండుగ

వెంకోజీపాలెం: పాతవెంకోజీపాలెంలోని గొల్లవీ ధిలో ఉన్న కనకమ్మ అమ్మవారి మారువారం పండుగ మంగళవారం కన్నుల వేడుకగా జరిగింది. తెల్లవారు జాము నుంచి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించారు. రాధా కృష్ణ యాదవ సేవా సంఘం ఆద్వర్యంలో మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం జరిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, టీడీపీ నాయ కులు మళ్ల అప్పలరాజు తదితరులు పాల్గొని అన్న సమారాధన చేశారు. సంఘం అధ్యక్షులు పల్లా చిన్నా రావు మాట్లాడుతూ వైభవంగా అమ్మవారి పండుగను నిర్వహించామని, దీనికి సహకరించిన సీతారామ సేవా సంఘం, శెట్టిబలిజ సేవా సంఘం కార్యవర్గ సభ్యులు, గ్రామాల పెద్దలు, భక్తులకు కృతజ్ఞతలు తెలియజే శారు. సాయంత్రం అమ్మవారి పెద్దింటి నుంచి పసుపు, కుంకుమను కొత్తవెంకోజీపాలెంలోని భూలోకమాత అమ్మవారికి ఊరేగింపుగా తీసుకువెళ్లి సమర్పించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఒమ్మి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఉమా, కోశాధికారి ఒమ్మిశ్రీను, ఇతర కార్యవర్గ సభ్యులు, నమ్మి చిన్నరాజు, ఒమ్మి గోవింద్, ఇతర గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న సంఘం సభ్యులు

విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పోటీలు

ఎంవీపీకాలనీ: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ను పురస్కరించుకుని ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివిధ అంశా లలో పోటీలను నిర్వహిస్తున్నట్టు ఎంవీపీకాలనీ శాఖా గ్రంథాలయం అధికారి ఉమామహేశ్వరరావు తెలిపారు. విద్యార్థులకు సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో స్టోరీ టెల్లింగ్, డ్రాయింగ్, ఎస్సే రైటింగ్, ఎలక్యూషన్ అంశాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యా యులు, స్కూల్ అసిస్టెంట్లకు పొయెట్రీ, ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్స్, బుక్‌రివ్యూస్, పేపర్ ప్రజంటేషన్ తదితర అంశాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు.

ఏయూ పాఠశాల విద్యార్థులకు టీకాలు

ఎంవీపీకాలనీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం పాఠశాల విద్యార్థులకు మంగళవారం మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినే షన్ (టీకాలు) వేశారు. కార్యక్రమాన్ని ఆంధ్రవిశ్వవి ద్యాలయం రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు, లయన్స్ క్లబ్ గవర్నర్ బీఎస్‌వీడీ వర్మ ప్రారంభించారు.

చిన వాల్తేరులో పట్టపగలే చోరీ

పది తులాల బంగారం, రూ.7వేల నగదు అపహరణ

ఆశీల్‌మెట్ట: పట్టపగలే ఇంటితలుపులు పగలగొట్టి బంగారంతోపాటు నగదును కాజేసిన సంఘటన చిన వాల్తేరులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చిన్న వాల్తేరు నేతాజీనగర్‌లో శారదాంబ భర్త, కుమారునితో ఉంటున్నారు. శారదాంబ కొటక్ స్కూల్‌లో ఉపాధ్యాయి నిగా పనిచేస్తున్నారు. ఆమె భర్త కూడా ఒక కాలేజీలో లెక్చర్‌గా పనిచేస్తున్నారు. కుమారుడు ఇంటర్ చదువు తున్నాడు వీరందరూ మంగళవారం ఉదయం 8.30 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లారు. సాయంత్రం 4.30 గంటలకు శారదాంబ పాఠశాల నుంచి ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూస్తే బీరువాలో ఉండవల సిన 10 తులాల బంగారంతోపాటు ఏడు వేల రూపా యలు నగదు చోరీ అయినట్టు గుర్తించారు. దీనిపై శారదాంబ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడో పట్టణ ఎస్ఐ హరికృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

వన్‌టౌన్ / పూర్ణామార్కెట్	8333872166
జగదాంబ సెంటర్	9949131679
డాబాగార్డెన్స్	9705295939
జ్ఞానాపురం/ అల్లిపురం	9440190905
మహారాణిపేట	8341632746
దొండపర్తి	9177967694

శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం 24 గంటలు తెరిచే వుంటుంది. ఫోన్ నంబర్లు : 0891- 2731250, 2711725



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

● ఏవీఎన్ కళాశాల డౌన్‌లో కుక్కల బెడద

ఏవీఎన్ కళాశాల డౌన్ రోడ్డులో ఊర కుక్కల బెడద ఎక్కువగా ఉంది. పదేసి కుక్కలు ఒక్కో గుంపుగా ఉంటున్నాయి. ఇలాంటివి రెండు మూడు గుంపులు రోడ్డులో ఉంటున్నాయి. రోడ్డు నుంచి రాకపోకలు సాగించే పాదచారులను, వాహనచోదకులను వెంబడించి వారిని భయపెడుతున్నాయి. ఇవి వెంబడించడం వల్ల ద్విచక్ర వాహనచోదకులు మరింత ఆందోళన పడి రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. పాఠశాలలకు వెళ్లే చిన్నారులను వెంబడించి మరీ భయపెడుతున్నాయి. వీటిని దూరంగా తరిమేయాలని ప్రయత్నిస్తే ఎదురు తిరుగుతున్నాయి. జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకుని వీటిని నియంత్రించాలని కోరుతున్నాం.

\- టి.వరలక్ష్మి, ఏవీఎన్ కళాశాల డౌన్

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

ఎట్టకేలకు మంచినీటి బోర్ల వద్ద చప్టాల నిర్మాణం

డాబాగార్డెన్స్, ఆగస్టు 22 : జీవీఎంసీ 27వ వార్డులో పలు మంచి నీటి బోర్లకు చప్టాలను ఎట్టకేలకు సంబంధిత అధికారులు నిర్మించారు. ఇటీవల ఈ సమస్యపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం వెలువడడంతో అధికారులు స్పందించి పలు మంచినీటి బోర్ల వద్ద చప్టాల నిర్మాణం చేపట్టారు. నీళ్ల కోసం వచ్చేవారికి సౌకర్యవంతంగా ఉండడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

చంద్రన్న బీమాతో కొండంత భరోసా

ఎమ్మెల్యే వాసుపల్లి

దొండపర్తి, ఆగస్టు 22: చంద్రన్న బీమా పేద కుటుంబాలకు కొండంత భరోసా అందిస్తోందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కమార్ తెలిపారు. స్థానిక పరదేశమ్మ ఆలయం పక్కన మంగళవారం 15, 31, 44 వార్డుల ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల ప్రజల నుంచి ఎమ్మెల్యే ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు టీడీపీ ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుం దన్నారు. రైల్వేన్యూకాలనీ శివాలయం వెనుక వీధికి చెందిన విరోతి వెంకటరమణ ప్రమాదంలో మృతి చెందడంతో అతని కుటుంబానికి చంద్రన్న బీమా పథకం కింద రూ.4.97 లక్షల చెక్కును అందజేశారు. అతని పిల్లల చదువు నిమిత్తం రూ.2500లు సొంత నిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల టీడీపీ అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరెడ్డి, నున్న నాగేంద్ర, ఇరోతి చిన్నకుమార్, బొట్ట పరదేశి యాదవ్, బీమా మిత్ర సూర్యకుమారి, నాయకులు దువ్వి కాళీప్రసాద్, కన్నం వెంకటరమణారావు, జనపాల కృష్ణ, ముక్కి రామకృష్ణ, డీజీ ప్రసాద్, ఎం.వెంకట సత్యనారాయణ, లక్ష్మీ శివప్రసాద్, రాపేటి రామారావు, గోపాలస్వామి, ఎం.రమేష్, పిళ్లా నాగేశ్వరరావు, పి.రమణమ్మ, జోనల్ కమిషనర్లు నల్లనయ్య, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో...

పూర్ణామార్కెట్: వన్‌టౌన్‌లోని ఫిషింగ్ హార్బర్ , లక్ష్మీటాకీస్ వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా ప్రాంతాల ప్రజల నుంచి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంట్లో ఫాగింగ్ చేయిస్తున్న ఏఎంహెచ్‌ఓ మురళీమోహన్

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జ్ఞానాపురం: వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జీవీఎంసీ ప్రజారోగ్యశాఖ అదనపు వైద్యాధికారి డాక్టర్ మురళీమోహన్ అన్నారు. జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం జ్ఞానాపురంలో ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉంచరాదని స్థానికులకు సూచించారు. ఆయన వెంట మలేరియా ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.శివ కుమార్ తదితరులున్నారు.



రేడియో పాఠాలు వింటున్న విద్యార్థులు

జీవీఎంసీ స్కూల్‌లో రేడియో పాఠాలు

జ్ఞానాపురం: 'విందాం- నేర్చుకుందాం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మనోరమ థియేటర్ వద్ద ఉన్న అచ్చియ్యమ్మపేట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు రేడియో ద్వారా పిల్లలకు పాఠాలు వినిపించారు. అలాగే మధ్యలో వారికొచ్చిన సందే హాలను నివృత్తి చేశారు. మంగళవారం 1, 2 తరగతుల పిల్లలకు రేడియో పాఠాలు వినిపించారు.

కొనసాగుతున్న మద్యం ఉద్యమం

జ్ఞానాపురం: స్థానికంగా ఉన్న మద్యం దుకాణాలను సుదూర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు చేస్తున్న ఉద్యమం కొనసాగుతోంది. ఆందోళనకారులు మంగళవారం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రెవరెండ్ ఫాదర్ రాజ్‌కుమార్, మహిళలు పాల్గొన్నారు.

నేడు మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

అల్లిపురం: అల్లిపురం సౌత్‌జైలురోడ్డులోని బీజేపీ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉదయం 11 గంటలకు మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేయనున్నట్టు పార్టీ దక్షిణ నియోజకవర్గం కన్వీనర్ ఎన్.విజయానందరెడ్డి తెలిపారు.

చినవాల్తేరులో పట్టపగలే చోరీ

పది తులాల బంగారం అపహరణ

ఆశీల్‌మెట్ట: పట్టపగలే ఇంటి తలుపులు పగులగొట్టి బంగారంతోపాటు నగదును కాజేసిన సంఘటన చినవాల్తేరులో చోటు చేసుకుంది. చిన్నవాల్తేరు నేతాజీనగర్‌లో శారదాంబ భర్త, కుమారునితో ఉంటున్నారు. శారదాంబ కొటక్ స్కూల్‌లో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. ఆమె భర్త కూడా ఒక కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. కుమారుడు ఇంటర్ చదువుతున్నాడు. వీరందరూ మంగళవారం ఉదయం 8.30 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లారు. సాయంత్రం 4.30 గంటలకు శారదాంబ పాఠశాల నుంచి ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూస్తే బీరువాలో ఉండవలసిన 10 తులాల బంగారంతోపాటు రూ.7 వేల నగదు చోరీ అయినట్టు గుర్తించారు. దీనిపై శారదాంబ పోలీసులకు ఫిర్యాదు చేశారు. త్రీటౌన్ ఎస్‌ఐ హరికృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఉపాధ్యాయులకు తరగతులు నిర్వహిస్తున్న గూగుల్ ఐఎల్, ఎఫ్‌ఎస్ సంస్థ ఇన్‌స్ట్రక్టర్లు

జీవీఎంసీ ఉపాధ్యాయులకు స్మార్ట్ క్లాస్‌లు

విశాఖపట్నం: నగరంలోని ఆరు జీవీఎంసీ పాఠశాలల ఉపాధ్యాయులకు ఈనెల 21నుంచి 24వ తేదీ వరకు స్మార్ట్ క్లాస్‌లు నిర్వహిస్తున్నట్టు కేడీపీఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీఏ నాయుడు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 నుంచి 3 గంటల వరకు స్మార్ట్ క్లాసులు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. అయన మాట్లాడుతూ గూగుల్ ఐఎల్, ఎఫ్‌ఎస్ సంస్థ సహకారంతో విద్యాబోధన చేస్తున్నారన్నారు. ఒక ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు, హైస్కూల్‌లో నాలుగురు ఉపాధ్యాయులు చొప్పున ఆరు పాఠశాలల్లో 16 మంది ఉపాధ్యాయులకు స్మార్ట్ క్లాస్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నగరంలో విశాఖ, అనకాపల్లి భీమిలిలలో జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ అదేశాలతో 27 హైస్కూల్‌లు, 150 ప్రాథమిక పాఠశాలల్లో తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

గుర్తింపు లేని సంఘాలతో మోసపోవద్దు

- శిష్ఠకరణాలు ఏకతాటిపై ఉండాలి
- సమస్యలపై పోరాడాలని

నాయకుల పిలుపు

అల్లిపురం: విశాఖ జిల్లా శిష్ఠకరణ సంఘం సమ్మతి లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసుకున్న సంఘాల మాయలో పడి ఎవరూ మోసపోవద్దని విశాఖపట్నం జిల్లా శిష్ఠకరణ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఎన్‌కె మహంతి సూచించారు. జిల్లా శిష్ఠకరణ సంఘం కమ్యూనిటీ హాలులో మంగళవారం అనుబంధ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సంఘం ఆమోదం లేకుండా ఇటీవల గాజువాకలో కొందరు నిబంధనలకు విరుద్ధంగా సంఘం ఏర్పాటు చేశారన్నారు. పైగా దానిని జిల్లా సంఘంగా ప్రకటించుకోవడాన్ని తామంతా ఖండిస్తున్నామన్నారు. 24 సంఘాలు కలిసి జిల్లా సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నాయని చెప్పారు. ప్రధాన కార్యదర్శి మంత్రి నర్సింహమూర్తి మాట్లాడుతూ ఎవరికి వారు సంఘాలు ఏర్పాటు చేసుకుంటూ పోతే శిష్ఠకరణాల సమస్యలు పక్కదారి పడతాయన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు హరనాథ్, కంచరపాలెం, ఆరిలోవ, సీతమ్మధార, అల్లిపురం, అనకాపల్లి, ఎలమంచిలి, సీతమ్మధార, రైల్వే సంఘం నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహంతి

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన

దొండపర్తి, ఆగస్టు 22: బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైల్డ్ రైట్స్ ఫౌండేషన్ నగర కమిటీ అధ్యక్షుడు గంట్యాడ శంకరరావు కోరారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదని, అది అందరి బాధ్యత అని అన్నారు. చదవుకోవాల్సిన పిల్లలను బాలకార్మికులుగా మార్చి వారి జీవితాన్ని నాశనం చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు వంకర ఆనంద్, పెద్దాడ పైడిరాజు, ముక్కి రామకృష్ణ, జి.శాంతకుమారి, ఎండీ జామిలా, యార్ర గౌరీ, జి.సత్యవతి పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

సీతమ్మధార	9440190878	మురళీనగర్	9885388552
అక్కయ్యపాలెం	9177967694	మర్రిపాలెం	9948416655
కంచరపాలెం	7386125891	సీతంపేట	9440190878
తాటిచెట్లపాలెం	9393114030	మాధవధార	9951558663

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

కాలనీ ఒక్కటే.. వార్డులు రెండు

- సంకట స్థితిలో శివనగర్ కాలనీ వాసులు
- గెడ్డకు ఇవతల 40వ వార్డు.. అవతల 42వ వార్డులో పరిధిలోకి..
- సంక్షేమ పథకాల విషయంలో గందరగోళం
- గ్రూపులుగా ఏ పథకం పొందలేని పరిస్థితి
- ఏదో ఒక వార్డులో ఉంచాలని స్థానికుల వినతి



40, 42 వార్డుల పరిధిలో ఉన్న గెడ్డకు రెండు వైపులా ఉన్న శివనగర్ కాలనీ

మర్రిపాలెం : జీవీఎంసీ పరిధిలోని (40వ వార్డు) మర్రిపాలెంలోగల శివ నగర్ కాలనీలో చెరో రెండు వార్డులకు కేటాయించడంతో స్థానికులు పాలనా పరంగా పలు ఇబ్బందులకు గురవు తున్నారు. ముఖ్యంగా.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎవరికి ఏ వార్డులో వర్తిస్తా యో తెలియని గందరగోళానికి గురవు తున్నారు. ఈ కాలనీలోని రెండు లైన్ల మధ్యలో ఉన్న గెడ్డకు ఇవతల ప్రాంతం 40వ వార్డులోకి, అవతల ప్రాంతం 42వ వార్డు పరిధిలోకి వస్తుంది.

శివనగర్ కాలనీ రెండు వేల సంవత్సరం వరకూ 42వ వార్డులో ఉండే ది. ఆ తరువాత గాజువాక ప్రాంతం కార్పొరేషన్‌లో విలీనం అయినప్పుడు జరిగిన వార్డుల విభజనలో ఈ కాలనీ ఉన్న రెండు లైన్లలో ఒక లైను 40వ వార్డులో.., మరో లైను 42వ వార్డు పరిధిలోకి వెళ్లాయి. దీంతో కాలనీలోని వారు ఏ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేయాలన్నా అవస్థలు పడుతున్నారు. కాలనీలోని రెండులైన్లలో ఉన్న మహిళలు గ్రూప్‌లుగా ఏర్పడి డ్వాక్రా రుణాలు పొందేందుకు వెళ్లేట పుడు సంబంధిత పత్రాలు పరిశీలించిన అధికారులు ఒక వార్డు వారు మాత్రమే గ్రూప్‌గా ఏర్పడాలని, లేని పక్షంలో రుణాలు, పథకాలు వర్తింపజేయలేమని తిరస్కరిస్తున్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం కుట్లు అల్లికలు తదితర వృత్తి శిక్షణ కార్యక్రమాలను చేపడుతుందని, అవేవీ తమ కాలనీ వాసులకు అందడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలనీలో దాదాపు 90 శాతం మంది కుల వృత్తులు, కూలీపనులు చేసుకొని జీవనం సాగిస్తున్న వారేనని కానీ ఏ పథకాలు సక్రమంగా అందకపోవడంతో బతుకు భారంగా సాగుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఎటువంటి కల్యాణ మండపం లేకపోవడంతో ఇళ్ల వద్దనే శుభకార్యాలు చేసుకోవాల్సి వస్తున్నదని, ఇరుకుగా ఉండే సందుల్లో ఏ కార్యం చేపట్టాలన్నా ఇబ్బందిగా ఉంటున్నదని వాపోతున్నారు. అలాగే గ్రంథాలయం సౌకర్యం లేకపోవడంతో విజ్ఞాన సముపార్జనకు వీలు లేకుండా పోతున్నదని యువత వాపోతున్నారు.

కాలనీ రెండు వార్డుల్లో ఉండడమే కారణం...

తమ కాలనీ అభివృద్ధికి నోచుకోకపోవ డానికి కారణం కాలనీ రెండు వార్డుల పరిధుల్లో ఉండడమేనని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక కాల నీ రెండు వార్డుల్లో ఉండడంతో రూ.లక్ష ల్లో వెచ్చించి రెండులైన్లలో రెండు కల్యాణ మండపాలు, సామాజిక భవనాలు వంటి అభివృద్ధి పనులు చేయాల్సి ఉంటున్నదని, దీనివల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు వెనుకంజ వేస్తున్నారని అంటున్నారు.

ఇటువంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని కాలనీలోని రెండులైన్లను ఏదో ఒక వార్డు పరిధిలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

ఒకే వార్డులోకి మార్చాలి

- ఆర్వీఎస్ మోహన్, శివనగర్



కాలనీలోని కొందరు వృద్ధులు, నిరక్షరాస్యులు ప్రభుత్వ పథకాలను పొందేం దుకు ఎక్కడకు వెళ్లాలో తెలి యక అవస్థలు పడుతు న్నారు. అంతేగాకుండా కాలనీ అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే కాలనీని ఒకేవా ర్డులోకి తీసుకువస్తే మంచిది.

ఐక్యంగా ఏమీ చేయలేని పరిస్థితి..

- ఎండీ జాకీరుద్దీన్, టీడీపీ నేత



ఒక కాలనీ రెండు వార్డుల్లో ఉండడం వల్ల పాలనాపరంగా సమస్యలు ఎదురవుతున్నాయి. దీనివల్ల వీరిలో ఐక్యత కూడా లేకుండా పోతున్నది. ఏ పథకం దరఖాస్తు ఏ వార్డు కార్యాలయంలో లభిస్తుందో తెలియని గందరగోళ పడుతున్నారు.

చాలా ఇబ్బందిగా ఉంది..

- తాతాజీ, శివనగర్



అంతా గందరగోళంగా ఉంటున్నది. ఏ పని చేయాలన్నా కాలనీ వాసుల మంతా కలిసి చేయలేక పోతున్నాం. డ్వాక్రా గ్రూపులు, సంక్షేమ పథకాల కోసం వేర్వేరు కావాల్సి వస్తున్నది. ఇది ఒకింత ఇబ్బందిగా ఉంది. మా కాలనీ ఏదో ఒక వార్డులోకి మార్చాలి.

కొమ్మలు నరికి వదిలేశారే..



జీవీఎంసీ 39వ వార్డు అప్పయ్యనగర్‌లో ప్రధాన రహదారి, వీధిరోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను ఈపీడీసీఎల్ సిబ్బంది తొలగించారు. విద్యుత్తు లైన్లను తాకుతున్నాయని వీటిని నరికేశారు. పది రోజులు అయినా రోడ్డు పక్కన పడి ఉన్న కొమ్మలను ఇప్పటి వరకు తొలగించలేదు. దీంతో రోడ్డు చెత్తమయంగా తయారైంది. కొమ్మలుఎండిపోవడంతో గాలులకు ఆకులు రోడ్డు మీదకు చేరుతున్నాయి. ఈ పరిస్థితి రోడ్డు మీద నుంచి రాకపోకలు సాగించే పాదచారులు, వాహనచోదకులకు ఇబ్బందికరంగా మారింది. జీవీఎంసీ ప్రజారోగ్యశాఖ అధికారు లకు ఫిర్యాదు చేశాం. ఏ అధికారులు స్పందించడం లేదు. ఇప్పటికైనా పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. **- వి.రామారావు, అప్పయ్యనగర్**

వాహనాల చోరీపై అప్రమత్తం చేస్తూ
స్టిక్కర్లు అతికించిన పోలీసులు



స్టిక్కర్లు అతికిస్తున్న పోలీసులు



తాటిచెట్లపాలెం : నగరంలో పలు చోట్ల ద్విచక్ర వాహనాలు చోరీ జరుగుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు పాటించాలని వాహన దారులకు అప్రమత్తం చేస్తూ మంగళవారం పలు ప్రాంతా ల్లో ఎయిర్‌పోర్టు జోన్ పోలీసులు వాహనాలపై స్టిక్కర్లు అతికించే కార్యక్రమాన్ని చేపట్టారు. నగర పోలీసు కమిషనర్ యోగానంద్ ఆదేశాల మేరకు పోలీసులు పరిసర ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వాహనం పార్కింగ్ చేసేటప్పుడు అదనపు తాళం వేయా లని, ఇగ్నిషన్ వేయాలని సూచిస్తూ మర్రిపాలెం, శాంతినగర్, ఎన్‌ఏడీ జంక్షన్, తదితర ప్రాంతాల్లో 150 వాహనాలకు స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో సీఐ ప్రభాకర్‌తో పాటు ఎస్ఐలు నాగే శ్వరావు, నర్సింహరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ పటిష్టానికి కృషిచేయాలి

- ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి సోమయాజులు

కంచరపాలెం : బీజేపీ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజ లకు వివరించాలని ఆ పార్టీ ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి సురేష్ సోమయాజులు పేర్కొన్నారు. బీజేపీ సంకల్పం పేరుతో జీవీఎంసీ 37వ వార్డులో మంగళ వారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయాజులు మాట్లాడుతూ బీజేపీని వాడవాడలో పటిష్ఠం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర కార్యదర్శి వి.అప్పలకొండ యాదవ్ మాట్లాడుతూ వార్డు స్థాయిలో పార్టీని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తు న్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ కార్యకర్తలు శంకరరావు, లక్ష్మి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అక్కయ్యపాలెంలో..

అక్కయ్యపాలెం : నగర పరిధి 32వ వార్డులో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవ్ పిలుపునిచ్చా రు. ఆ వార్డు బీజేపీ అధ్యక్షుడు మోకిని సత్తిబాబు అధ్యక్షతన శ్రీనివాసనగర్‌లోని దాడి రామ్మూర్తి కల్యాణ మండపంలో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే జీవీఎంసీ ఎన్నికలకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు సమాయత్తం కావాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి డాక్టర్ సురేష్ సోమయాజులు, వార్డు నాయకులు మీసాల అప్పారావు, ఎం.చిన్నబాబు, ఎన్.రఘునాథ్, చిన్నబాబు, ప్రకాష్, కొయిలాడ వెంకటేష్, రామరాజు, జగదీష్, వాసు, వెంకటరావు, సూర్యారావు, సుజాత, గులాబి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సోమయాజులు

వేధింపులపై ఫిర్యాదు

తాటిచెట్లపాలెం : ఫోన్‌లో వేధిస్తున్న వ్యక్తిపై ఓ మహిళ ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాధవధార వుడా కాలనీలో ఉంటున్న మహిళను రాజు అనే వ్యక్తి తరచూ ఫోన్ చేయడం, అసభ్య పద జాలంతో మెసేజ్‌లు వేధిస్తుండడంతో ఆమె ఫిర్యాదు చేసింది. ఎయిర్‌పోర్టు సీఐ ప్రభాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మోసకారి ప్రియుడిపై ఫిర్యాదు

తాటిచెట్లపాలెం : పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై యువతి ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మర్రిపాలెంలోని మహారాణి వీధికి చెందిన యువతిని గత ఏడాది కాలంగా పంజాబ్‌హోటల్ సమీపంలో ఉంటున్న ఆశోక్ అనే యువకుడు పరిచయం పెంచుకుని ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. శరీర వాంఛ తీర్చుకొని తనను మోసం చేశాడని బాధితురాలు ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ప్రభాకర్ కేసు నమోదు చేశారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
98482 12243 ikm.krishnamurty@gmail.com

● పరవాడలో పారిశుధ్య పనులు చేపట్టాలి

పరవాడ గ్రామంలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపరచాలి. వీధుల్లోను, శివారు ప్రాంతాల్లోను చెత్త పేరుకుపోయింది. ఇందులో వ్యర్థాలను వెతుకుతూ పందులు, కుక్కలు చెత్తను మరింతగా విరజిమ్ముతున్నాయి. దీనివల్ల ఆప్రాంతమంతా చెత్తమయంగా తయారవుతుంది. ఎక్కడికక్కడే చెత్త ఉండటం వల్ల దుర్వాసన వ్యాపిస్తుంది. దోమలు విపరీతంగా వృద్ధి చెంది స్థానికులు దోమకాట్లకు గురవుతున్నారు. పరవాడలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యమివ్వాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం

- వి దినేష్, పరవాడ

● వీధి దీపాలు వెలగడంలేదు

కోటనరవ సంతోషిమాత ఆలయం నుంచి రామాలయం వరకు ఉన్న రోడ్డులో సుమారు పది వీధి దీపాలు వెలగడం లేదు. వీటితో పాటుగా రోడ్డులోని రెండు జంక్షన్‌లలో ఉన్న హైమాస్ట్ లైట్లు కూడా వెలగడం లేదు. దీంతో రాత్రి అయ్యే సరికి రోడ్డు అంతా చీకటిమయంగా తయారవుతుంది. పాదచారులు, వాహనచోదకులు రోడ్డు నుంచి ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో ఇదే రోడ్డుమీదకు పాములు ఇతర కీటకాలు వస్తున్నాయి. విషయాన్ని, జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

- సత్యనారాయణ, కోటనరవ

సబ్బవరంలో ఐదు సెంటీమీటర్ల వర్షపాతం


సాయినగర్ కాలనీలోని ఓ ఇంట్లో చేరిన నీరు


సబ్బవరంలో వర్షం కురుస్తున్న దృశ్యం

సబ్బవరం : మండల కేంద్రం సబ్బవరంలో మంగళవారం సాయంత్రం 5 సెంటీమీటర్లు వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆయా ప్రాంత ప్రజలు ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా సాయినగర్‌కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. దీంతో అక్కడి ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గెడ్డల ఆక్రమణలు వల్లే కాలనీ జలమయం అయ్యిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం 5 సెంటీమీటర్లు వర్షానికే ఇలా జరిగితే తుఫాన్ వస్తే పరిస్థితి ఏంటనీ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి గెడ్డల బాగోగులపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

కూరగాయల ధరల్లో స్వల్ప మార్పు

పరవాడ: మండల కేంద్రం పరవాడలో మంగళవారం నిర్వహించిన వారపు సంతలో కూరగాయల ధర పెరుగుదల కొనసాగుతూనే ఉంది. గత వారం ధరలతో పోల్చుకుంటే ఈ వారం ధరల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. టమాటా కిలో రూ.60, వంగ రూ.30, బెండ రూ.40, బీరకాయలు రూ.30, ఉల్లిపాయలు రూ.30, బంగాళాదుంపలు రూ.16, దొండకాయలు రూ.25, క్యారెట్ రూ.30, బీట్‌రూట్ రూ.50, క్యాప్సికం రూ.40, అల్లం రూ.60, పచ్చిమిర్చి రూ.50, క్యాలీఫ్లవర్ రూ.40, బీన్స్ రూ.80, దోసకాయలు రూ.30, ఆకాకర రూ.40, కాకర రూ.30, సోరకాయలు రూ.20 చొప్పున విక్రయాలు సాగాయి. ఇటీవల కాస్తున్న ఎండల కారణంగానే ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.


వారపు సంతలో కూరగాయలు విక్రయిస్తున్న దృశ్యం

గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వీర్యానికి ప్రత్యేక చర్యలు


మాట్లాడుతున్న ఎంపీపీ ఉమామహేశ్వరరావు

సబ్బవరం : బెల్టుషాపుల నిర్వీర్యానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సబ్బవరం ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బెల్టుషాపులను నిర్వీర్యం చేసేందుకు సంకల్పించిన విషయం అందరికీ తెలుసన్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇంకా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని, వాటిని మూయించడానికి మండల మహిళా సమైక్య కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని కోరారు. మండలస్థాయిలో ఏర్పాటు చేస్తున్న కమిటీలు బెల్టు షాపులను గుర్తించి తమకు ఫిర్యాదు చేస్తే ఎక్సైజ్ శాఖ సాయంతో చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సీఐ నర్సింగరావు, లా అండ్ ఆర్డర్ ఎస్సై టీ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే చోరీ

ఆశీల్‌మెట్ట: పట్టపగలే ఇంటితలుపులు పగలగొట్టి బంగారంతోపాటు నగదును కాజేసిన ఘటన చిన్నవాల్తేరులో జరిగింది. చిన్నవాల్తేరు నేతాజీనగర్‌లో శారదాంబ భర్త, కుమారునితో ఉంటున్నారు. శారదాంబ కొటక్ స్కూల్‌లో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు. ఆమె భర్త కూడా ఒక కాలేజీలో లెక్చర్‌గా పనిచేస్తున్నారు. కుమారుడు ఇంటర్ చదువుతున్నాడు వీరందరూ మంగళవారం ఉదయం 8.30 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లారు. సాయంత్రం 4.30 గంటలకు శారదాంబ పాఠశాల నుంచి ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూస్తే బీరువాలో ఉండవలసిన 10 తులాల బంగారంతోపాటు ఏడు వేల రూపాయలు నగదు చోరీ అయినట్టు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

యువత స్వయం సమృద్ధి సాధించాలి


మాట్లాడుతున్న అశోక్

సబ్బవరం,రూరల్ : యువత స్వయం సమృద్ధి సాధించి పది మందికి ఉపయోగపడాలని ఆరిపాక శివారు లగిశెట్టిపాలెంలో ఉన్న ఆర్యభట్ట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ అన్నారు. నెహ్రూ యవ కేంద్రం, యువజన సర్వీసులు శాఖ సౌజన్యంతో సత్యసాయి గ్రామ కల్యాణ యువతీ సేవా సంఘం ఆధ్వర్యంలో కళాశాలలో మంగళవారం నేషనల్ యూత్ లీడర్ షిప్ మెగా ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి విద్యానంతరం తన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలబడాలన్నారు. తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు కె.సూర్యనారాయణ, ఆర్ సంధ్య, వి.అప్పారావు, పి. సురేష్, పి.రామారావు, ప్రదీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు


బహుమతి అందజేస్తున్న డాక్టర్ ఎస్‌వీహెచ్ రాజేంద్ర

వేపగుంట : ఆర్‌ఆర్‌వీపురంలో ఉన్న ఎస్‌వీఎల్‌ఎన్ జూనియర్ కాలేజి, ఎస్‌వీవీపీ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. అళ్వార్‌దాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్‌విహెచ్.రాజేంద్ర ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్, డిగ్రీ కీలకమన్నారు. ఈ దశలో కనబరిచిన ప్రతిభ భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నారు. అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన అలరించింది అనంతరం అకడమిక్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎల్‌ఎన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీవీవీ ప్రసాద్, ఎస్‌వీవీపీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

నరవ : బెహరా పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నరవ గ్రామంలో బుధవారం మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తామని కళాశాల డైరెక్టర్ బెహరా విజయ చైతన్య తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే వినియోగించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో జరిగే వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ వినాయ ప్రతిమలు పొందాలని పిలుపునిచ్చారు.

ఊరు వెళ్లినా సమాచారమివ్వండి

● ఎస్సై టీ మల్లేశ్వరరావు

సబ్బవరం : చుట్టం చూపుకని ఇళ్ల తాళం వేసి వేరే ప్రాంతానికి వెళ్లినా సరే ప్రజలకు స్థానిక పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వండని ఎస్సై టీ మల్లేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. దొంగతనాల నియంత్రణ కోసం ఎల్‌హెచ్‌ఎంఎస్ అనే యాప్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ యాప్‌ను ప్రతీ ఒక్కరూ తమ సెల్‌ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు ఎక్కడ తలెత్తినా యాప్ ద్వారా వెంటనే తమకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఉచిత కంటి పరీక్షలు


విద్యార్థులతో ట్రస్ట్ ప్రతినిధులు

వేపగుంట : ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ వైవీఎస్ మూర్తి 90 జన్మదినం సందర్భంగా వైవీఎస్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తవల ప్రభుత్వ పాఠశాలలో నేత్ర వైద్య శిబిరం జరిగింది. నాయుడుతోట శంకర్ ఫౌండేషన్ వైద్యులు సుమారు 805 మంది విద్యార్థులకు ఉచితం కంటి పరీక్షలు చేశారు. 72 మందికి కళ్లద్దాలు అవసరం ఉందని గుర్తించారు. ఐదుగురికి కళ్లద్దాలు అందజేశారు.మిగిలిన వారికి త్వరలో అందజేస్తామని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ సీఈవో ఆనంద్ సుదాన్, ట్రస్ట్ సభ్యులు సీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో జామియా స్కూల్ విద్యార్థుల ప్రతిభ


పతకాలు సాధించిన విద్యార్థులు

నరవ : ఈ నెల 19న గాజువాకలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో స్థానిక జామియా ఇస్లామియా అష్రఫుల్ ఉలూమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రిన్సిపాల్ అతావుర్రెహ్మాన్ విద్యార్థుల్ని అభినందించారు. క్రీడల ద్వారా ఉన్నత శిఖరాలు చేరవచ్చని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.

9848212243 ikm.krishnamurty@gmail.com

• శ్రీహరిపురంలో మందుబాబుల బెడద

శ్రీహరిపురం జీవీఎంసీ ఆస్పత్రి మందుబాబులకు అడ్డాగా మారింది. ఆస్పత్రి సమయం ముగిశాక మందుబాబులు అక్కడకు చేరుకుంటారు. దగ్గరలోని షాపుల నుంచి బీరు, విస్కీ వంటివి కొని తెచ్చుకొని ఆస్పత్రి ఆవరణలో కూర్చొని కబుర్లు చెప్పుకుంటూ మందు కొడుతున్నారు. రెండు మూడు ఆకతాయి బృందాలు రాత్రి వేళల్లో ఇలాంటి పనులు చేస్తున్నాయి. తాగిన తరువాత ఖాళీసీసాలు అక్కడే వదిలేయడం, కొన్నింటిని అక్కడే పగుల కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. పరిసరాల వారు, రోగులు దేవాలయంగా భావించే ఆస్పత్రి ఆవరణలో మద్యం సీసాలు ఉండటంతో రోగులు, ఆస్పత్రి సిబ్బంది ఇబ్బందిపడుతున్నారు. పోలీసులు నైట్ పెట్రోలింగ్ చేసేటప్పుడు ఆస్పత్రిని కూడా గమనించాలని కోరుతున్నాం.

- జీఎస్ ప్రసాద్, శ్రీహరిపురం

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నంబర్: 70136 42413

చినుకుపడితే బీఆర్‌టీఎస్ రహదారి చెరువే!

- కాలువల్లోకి వర్షం నీరు చేరే దారి లేక ఇబ్బందులు
- ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించని అధికారులు

గోపాలపట్నం: ఏకదాటిగా గంటసేపు వర్షం కురిస్తే బీఆర్‌టీఎస్ రహదారిపై వర్షంనీరు చేరి రహదారి జలమయమై వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వర్షం తగ్గిన చాలాసేపటి వరకూ రహదరిపై వర్షంనీరు స్తంభించడంతో స్థానిక శ్మశాన వాటిక కూడలి వద్ద ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గోపాలపట్నం కొండవాలు పాంతానికి దిగువున బీఆర్‌టీఎస్ రహదారి ఉండటంతో వర్షం కురిస్తే కొండవాలు ప్రాంతం నుంచి వచ్చే వర్షంనీరు కాలువల నుంచి పొంగి ప్రవహించి బీఆర్‌టీఎస్ రహదారిపైకి చేరుతుంది. అయితే బీఆర్‌టీఎస్ రహదారిపైకి చేరే వర్షంనీరు రహదారికి ఆనుకుని ఉన్న కాలువలోకి చేరడానికి అనువుగా సరైన మార్గం లేకపోవడంతో పల్లంగా ఉండే చోట వర్షంనీరు స్తంభించి పోతున్నది. ఇదే తరహాలో గోపాలపట్నం శ్మశానవాటిక కూడలిలో కూడా వర్షం కురిస్తే ఈ ప్రాంతం పల్లంగా ఉండటంతో బీఆర్‌టీఎస్‌పై వర్షంనీరు చేరి స్తంభించి పోయి ఈ ప్రాంతం చెరువును తలపిస్తుంది. చాలా కాలంగా ఈ సమస్య ఉన్నప్పటికీ సమస్య పరిష్కారానికి మాత్రం చర్యలు చేపట్టకపోవడంతో వర్షం కురిస్తే చాలు ఈ కూడలిలో ప్రమాదాలు పరిపాటిగా మారాయి.



శ్మశాన వాటిక కూడలిలో స్తంభించిన వర్షంనీరు(ఫైల్)



వర్షం నీరు కాలువలకు చేరే రంధ్రం

ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టిసారించి బీఆర్‌టీఎస్‌పై స్తంభిస్తున్న వర్షంనీరు కాలువల్లోనికి సజావుగా వెళ్లే విధంగా తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

జడ్‌పీ స్థలం ఆక్రమణదారుల్లో గుబులు

అధికారులు పరిశీలించడంతో గుబులు

గోపాలపట్నం: సింహాచలం రైల్వే స్టేషన్ సమీపంలో గల జిల్లా పరిషత్ స్థలాన్ని జిల్లా పరిషత్ అధికారులు పరిశీలించిన విషయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఆక్రమణకు గురౌతున్న జిల్లా పరిషత్ స్థలాన్ని రెవెన్యూ సిబ్బందితో పూర్తిస్థాయిలో సర్వే చేసి ఆక్రమణలు తొలగిస్తామని అధికారులు చెప్పడంతో స్థానికుల్లో ఆందోళన మొదలైంది. సుమారు ఆరు దశాబ్దాల క్రితం గోపాలపట్నం పరిసర ప్రాంతాలకు సింహాచలం రైల్వే స్టేషన్ ప్రధాన కూడలి. ఈ ప్రాంతంలో రైల్వేస్టేషన్ ఉండటంతో పలు నివాసాలు, దుకాణాలు నెలకొనడంతో ఈ ప్రాంతం పరిసర ప్రాంతాలకే ప్రధాన కేంద్రంగా మారింది. దీంతో కాలక్రమేణా ఈ ప్రాంతం వ్యాపార కూడలిగా మారింది. అయితే నగరం అభివృద్ధి చెందుతున్న క్రమంలో అప్పట్లో ప్రధాన కూడలిగా ఉన్న గోపాలపట్నంలో గల జిల్లా పరిషత్ స్థలంలో కూడా నిర్మాణాలు వెలిశాయి. అయితే జడ్‌పీ స్థలాల్లో జరుగుతున్న నిర్మాణాలపై జిల్లా పరిషత్ అధికారులు కూడా పట్టించుకోపోవడంతో సుమారు రెండెకరాలకు పైగా ఉన్న స్థలం 500 గజాలకు కుదించుకుపోయింది. అయితే మిగిలి ఉన్న స్థలంలో కూడా ఆక్రమణలు జరుగుతున్నా జడ్పీ అధికారులు కూడా పట్టించుకోపోవడంతో దఫదఫాలుగా ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయి. కాగా ఈ జడ్పీ స్థలంలో జరుగుతున్న ఆక్రమణలపై ఎట్టకేలకు జిల్లా పరిషత్ అధికారులు దృష్టిసారించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

స్థానికుల్లో ఆందోళన

కాగా జిల్లా పరిషత్ స్థలాన్ని ఇటీవల అధికారులు పరిశీలించడం, త్వరలో సర్వే చేసి ఆక్రమణలు తొలగిస్తామని ప్రకటించడంతో స్థానికుల్లో ఆందోళన మొదలైంది. ఈ ప్రాంతంలో గల జిల్లా పరిషత్ స్థలంలో దాదాపుగా 50 వరకూ నిర్మాణాలు ఉంటాయని అంచనా. అయితే అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేపడతారా లేక మిగిలి ఉన్న స్థలాన్నే సర్వేచేస్తారా అనే విషయంపై చర్చ జరుగుతుంది. ఒకవేళ జిల్లా పరిషత్ స్థలాన్ని పూర్తిస్థాయిలో సర్వే చేస్తే జడ్పీ స్థలంలో గల ఆక్రమణల పరిస్థితి ఏంటనే విషయం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది.



గోపాలపట్నంలోని జిల్లా పరిషత్ స్థలం

కాగా ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన 296 జీవో కింద జడ్‌పీ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారు కూడా పట్టాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అయితే వీటిలో దాదాపుగా దరఖాస్తులన్నీ తిరస్కరించబడ్డాయి. ఈ క్రమంలో జడ్పీ అధికారులు రంగంలోకి దిగడం స్థల పరిశీలన చేసి ఆక్రమణలు తొలగిస్తానని ప్రకటించడం పట్ల స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

దశాబ్దాల కాలంగా ఈ ప్రాంతంలో నివసిస్తున్న వారిని పరిగణలోకి తీసుకుని చర్యలు చేపడితే స్థానికులు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అభిప్రాయపడుతున్నారు.

చినవాల్తేరులో పట్టపగలే చోరీ

పది తులాల బంగారం అపహరణ

విశాఖపట్నం: పట్టపగలే ఇంటి తలుపులు పగులగొట్టి బంగారంతోపాటు నగదును కాజేసిన సంఘటన చినవాల్తేరులో చోటు చేసుకుంది. చిన్నవాల్తేరు నేతాజీనగర్‌లో శారదాంబ భర్త, కుమారునితో ఉంటున్నారు. శారదాంబ కొటక్ స్కూల్‌లో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. ఆమె భర్త కూడా ఒక కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. కుమారుడు ఇంటర్ చదువుతున్నాడు. వీరందరూ మంగళవారం ఉదయం 8:30 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లారు. సాయంత్రం 4:30 గంటలకు శారదాంబ పాఠశాల నుంచి ఇంటికి వచ్చి చూసే సరికి తలుపులు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూస్తే బీరువాలో ఉండవలసిన 10 తులాల బంగారంతోపాటు రూ.7 వేల నగదు చోరీ అయినట్టు గుర్తించారు. దీనిపై శారదాంబ పోలీ సులకు ఫిర్యాదు చేశారు.

రేడియో పాఠాలు

విశాఖపట్నం: 'విందాం- నేర్చుకుందాం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మనోరమ థియేటర్ వద్ద ఉన్న అచ్చియ్యమ్మపేట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు రేడియో ద్వారా పిల్లలకు పాఠాలు వినిపించారు. అలాగే మధ్యలో వారి కొచ్చిన సందే హాలను నివృత్తి చేశారు. మంగళవారం 1, 2 తరగతుల పిల్లలకు రేడియో పాఠాలు వినిపించారు.

కొనసాగుతున్న బెల్ట్ షాపులు

ఏకేసీ, ఏఎస్ఆర్ కాలనీల్లో గుట్టుగా అమ్మకాలు

సింధియా: విచ్చలవిడిగా మద్యం విక్రయాలను అరికట్టేందుకు ప్రభుత్వం బెల్ట్ షాపులను ఎత్తివేసినా పారిశ్రామిక ప్రాంతం మారుమూల ఏకేసీ, ఎఎస్ఆర్ కాలనీలో మాత్రం కొనసాగుతున్నాయి. ఈ కాలనీల్లో రోజువారీ కూలీలు అధిక శాతం మంది నివసిస్తూ ఉంటారు. అయితే ఇక్కడికి స్థానికేతరులే ఎక్కువగా కొనుగోళ్లకు వస్తుంటారు. కాలనీని ఆనుకొని ఉన్న ఆయిల్ రిఫైనరీ ప్రహరీ నుంచి పాదచారులకు వీలుగా దారి ఉండటమే. ఈమార్గం గుండా ఆయిల్ ట్యాంకర్లతో చమురు లోడింగ్‌కు వచ్చే లారీ డ్రైవర్లు, క్లీనర్లు రోజుల కొద్ది వేచిఉంటారు. వీరిలో కొందరు ఏకేసీ కాలనీకి ఆనుకుని మార్గం గుండా అల్పాహారం, భోజనలతోపాటూ సమీపంలో గుట్టుగా లభించే మద్యం బాటిళ్లను కొనుగోలు చేస్తుంటారు. ఇప్పటికైనా జనావాసాల్లో గుట్టుగా సాగుతున్న మద్యం విక్రయాలను అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులో పడిన మతిస్థిమితం లేని యువకుడు

- రెండు గంటలు శ్రమించి ప్రాణాలతో కాపాడిన పోలీసులు, రెస్క్యూ టీం సిబ్బంది

విశాఖపట్నం :మతిస్థిమితం లేని యువకుడు మంగళ వారం సాయంత్రం ప్రమాదవశాత్తూ వాటర్ హెడ్ ట్యాంకులో పడిపోగా పోలీసులు, రెస్క్యూ టీం ప్రాణాలతో కాపాడారు. వివరాలిలా ఉన్నాయి.

పాత రైల్వే ఎగ్జిబిషన్ గ్రౌండ్ సమీపంలో రైల్వేకు సంబంధించిన సుమారు అరవై ఆరు అడుగుల వాటర్ హెడ్‌ట్యాంక్ బావిలో మతిస్థిమితం లేని ఓ యువకుడు పడిపోయాడు. రైల్వే సీనియర్ వాటర్ సెక్షన్ ఇంజనీర్ సత్యబలరాం గమనించి 100 సమా చారం అందించారు. మంగళవారం సాయంత్రం అగ్నిమాపక సిబ్బంది ఏడీఎఫ్‌వో సురేంద్రఆనంద్, లీడింగ్ ఆఫీసర్ పి.వెంకటేశ్వరరావు, కంచరపాలెం ఎస్ఐ పిసూర్యనారాయణ సిబ్బంది, ఆర్పీఎఫ్ సిబ్బంది చేరుకుని యువకుడిని పైకి తీసేందుకు చర్యలు తీసుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది స్కై లిఫ్ట్‌తో బావిలో వున్న యువకుడిని బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు, రెస్క్యూ సిబ్బందిని పలువురు అభినందించారు.

జీవీఎంసీ ఉపాధ్యాయులకు స్మార్ట్ క్లాస్‌లు



ఉపాధ్యాయులకు తరగతులు నిర్వహిస్తున్న గూగుల్ ఐఎల్, ఎఫ్ఎస్ సంస్థ ఇన్‌స్ట్రక్టర్లు

విశాఖపట్నం: నగరంలోని ఆరు జీవీఎంసీ పాఠశాలల ఉపాధ్యాయులకు ఈనెల 21నుంచి 24వ తేదీ వరకు స్మార్ట్ క్లాస్‌లు నిర్వహిస్తున్నట్టు కేడీపీఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీఏ నాయుడు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 నుంచి 3 గంటల వరకు స్మార్ట్ క్లాసులు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. అయన మాట్లాడుతూ గూగుల్ ఐఎల్, ఎఫ్ఎస్ సంస్థ సహకారంతో విద్యాబోధన చేస్తున్నారన్నారు. ఒక ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు, హైస్కూల్‌లో నాలుగురు ఉపాధ్యాయులు చొప్పున ఆరు పాఠశాలల్లో 16 మంది ఉపాధ్యాయులకు స్మార్ట్ క్లాస్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నగరంలో విశాఖ, అనకాపల్లి భీమిలిలలో జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ అదేశాలతో 27 హైస్కూల్‌లు, 150 ప్రాథమిక పాఠశాలల్లో తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు బీహెచ్‌ఈఎల్ తోడ్పాటు



సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

బీహెచ్‌ఈఎల్ జీఎం శ్రీనివాసరావు

ఆటోనగర్: సూక్ష్మ, చిన్న పరిశ్రమలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటివని అటువంటి పరిశ్రమలకు ప్రోత్సాహం అందించి ముందుకు నడిపించవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని బీహెచ్‌ఈఎల్ జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు అన్నారు. ఆటోనగర్ వాసివా కార్యాలయంలో మైక్రో అండ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నిర్వాహకులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ బీహెచ్‌ఈఎల్ కర్మాగారానికి అవసరమైన ఉత్పత్తులను సకాలంలో తయారు చేసి ఇవ్వగలిగే సంస్థల సేవలను అందిపుచ్చుకుంటామన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించే సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు బీహెచ్‌ఈఎల్ నుంచి తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. ఆటోనగర్ పరిశ్రమలలో తయారయ్యే ఉత్పత్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాసివా అధ్యక్షులు ఏ.కృష్ణబాలాజీ మాట్లాడుతూ బీహెచ్‌ఈఎల్‌కు అవసరమైన ఉత్పత్తులను నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎంఎస్‌ఎంఈ కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాసివా కోశాధికారి కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి సీహెచ్. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి డి.వినోద్, ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్లు కేఆర్కే.ప్రసాద్, జీవీఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


పొదుపు ఆవశ్యకతను వివరిస్తున్న సిడిఒ సూర్యనారాయణ

'పొదుపుపై మహిళలు అవగాహన కల్పించుకోవాలి'

అక్కిరెడ్డిపాలెం: మహిళలు పొదుపుపై అవగాహన కల్పించుకోవడంతోపాటు దానిని ఆచరించేందుకు ప్రయత్నించాలని జీవీఎంసీ కమ్యూనిటీ డెవలప్ అధికారి సూర్యనారాయణ అన్నారు. వెంకటేశ్వరకాలనీలో మంగళవారం జరిగిన స్లమ్-2 డ్వాక్రా మహిళల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొదుపు చేసే మహిళలకు మరింత ప్రోత్సాహన్నించేందుకు ప్రభుత్వం పలు రాయితీలతోపాటు రుణాలను కూడా అందిస్తోందన్నారు. ఈ పథకాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. సమావేశంలో డ్వాక్రా సంఘ నాయకులు ఈగలపాటి యువశ్రీ తదితరులు పాల్గొన్నారు.



వార్షికోత్సవంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రత్నకుమారి

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

పెదగంట్యాడ: నిత్యం ధ్యానం చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా వుంటారని మాజీ ఎమ్మెల్సీ రత్నకుమారి అన్నారు. మంగళవారం అహింస పిరమిడ్ ధ్యానకేంద్రం వార్షికోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ వయస్సుతో తారతమ్యం లేకుండా ప్రతీ ఒక్కరు ధ్యానం చేయాలని, ధ్యానం చేయడం దినచర్యగా మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తిప్పల దేవన్ రెడ్డి, శివగణేష్, వనిత, వాణి, జయలక్ష్మి, సుజాత, ఈశ్వరరావు, నీలకంఠం, అరుణ తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

అగనంపూడి: అగనంపూడి కూడలిలోని అభయాంజనేస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు ప్రారంభించారు. తెల్లవారుజామునుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో భక్తి గీతాలు, భజనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

స్వచ్ఛంద సంస్థలు పేదలను ఆదుకోవాలి

శ్రీనగర్: పేదలకు సేవ చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కుందేటి బాబూరావు అన్నారు. జీవీఎంసీ 61వ వార్డు శ్రీనగర్ అఫీషియల్ కాలనీలోని డిజైర్ సొసైటీ చిన్నారులకు మంగళవారం భోజనం, విద్యా సామగ్రి, ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజైర్ సొసైటీ లోని ముగ్గురు చిన్నారులకు ఏడాదిపాటు స్కూల్ ఫీజును అందజేస్తానని తెలియజేసారు. అనంతరం తన మనుమరాలు తన్వి జన్మదినం సందర్భంగా కేకును కట్ చేసి చిన్నారులతో పంచుకున్నారు. కార్యక్రమంలో వెంకటరాజు, దేవి, మంగతాయారు, వాసు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.


వసతి గృహానికి డోర్‌లను అందచేస్తున్న గల్లా శంకరసాయిరామ్

బాలికల వసతిగృహానికి చేయూత

పెదగంట్యాడ: సిద్ధేశ్వరంలోని బాలికల ప్రభుత్వ వసతి గృహానికి వెంపళ్లనగర్ సత్యసాయి భజనామండలి ప్రతినిధి గల్లా శంకరసాయిరామ్ ఐదు ఫ్యాన్లు, 20 కొత్త డోర్‌లను అందజేశారు. అదేవిధంగా పది వాటర్ ట్యాప్ కనెక్షన్లకు మరమ్మతులు చేయించారు. భజనామండలి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు


గాయపడిన బాధితులు

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ వద్ద మంగళవారం సాయంత్రం లారీ ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు సైక్లిస్టులు తీవ్రంగా గాయపడ్డారు. అక్కిరెడ్డిపాలెంకు చెందిన సుధాకర్, జింకగేటు ప్రాంతానికి చెందిన బంగార్రాజు షీలానగర్ నుంచి అక్కిరెడ్డిపాలెం వైపు సైకిల్ పై వెళుతుండగా గాజువాక నుంచి వస్తున్న లారీ షీలానగర్ జంక్షన్ వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి వీరిని ఢీకొంది. ప్రమాదంలో సుధాకర్ తలకు, కాళ్లకు, బంగార్రాజు కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి, క్షతగాత్రులను చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించి గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

అక్కిరెడ్డిపాలెం: గౌతులచ్చన్న బలహీన వర్గాల సంక్షేమ సంఘం(గ్లో) ఆధ్వర్యంలో షీలానగర్‌లోని అనురాధ పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని సౌత్ ఏసీపీ రామ్మోహన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాల వినియోగం వలన పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందన్నారు. గ్లో ఛైర్మన్ యార్లగడ్డ వెంకన్నచౌదరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీపీసీఎల్ అధికారులు సుభేష్, గున్నాజి రావు, గాజువాక సీఐలు ఇమ్మానుయల్ రాజు, రమణ బంక్ సిబ్బంది పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.


షీలానగర్ పెట్రోల్‌బంక్ వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఏసీపీ రామ్మోహన్‌రావు తదితరులు

చెరువు అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలి

జీవీఎంసీ కమిషనర్‌కు టీడీపీ నేత వినతి


జీవిఎంసి కమిషనర్ హరినారాయణ కు తుంగ్లాం చెరువు సమస్యను వివరిస్తున్న కాకి గోవిందరెడ్డి

అక్కిరెడ్డిపాలెం: తుంగ్లాం చెరువు ఆధునీకరణకు మరిన్ని నిధులు కేటాయించాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్‌కు మంగళవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకి గోవిందరెడ్డి తదితరులు విన్నవించారు. కమిషనర్ కార్యాలయంలో ఆయనను కలసిన తుంగ్లాం నాయకులు ప్రస్తుతం జరుగుతున్న చెరువు అభివృద్ధి పనులను వివరించారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్‌తోపాటు విద్యుత్ సౌకర్యం, పిల్లలు, పెద్దలు సాయంత్రం సేదతీరేందుకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటుకు మరిన్ని నిధులుకేటాయించాలని వారు కోరారు. చెరువు అభివృద్ధి పనులను పరిశీలించి మరిన్ని నిధులు కేటాయించేందుకు ప్రయత్నిస్తానని కమిషనర్ హరినారాయణన్ వారికి హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో గిడుతూరి అప్పారావు, పి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: జయ జానకీ నాయక
స్క్రీన్-2: దర్శకుడు
శ్రీకన్య స్క్రీన్-3: జయ జానకీ నాయక
విశేష్: దండుపాళ్యం-2,
లక్ష్మి: నేనే రాజు.. నేనే మంత్రి
లక్ష్మీకాంత్: నేనే రాజు.. నేనే మంత్రి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): నక్షత్రం
అరుణ(పెదగంట్యాడ): నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో); జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో) నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో)
ఎస్‌వీసీ లిఖిత (శ్రీహరిపురం): జయ జానకీ నాయక **ఎస్‌టీబీఎల్ స్క్రీన్1:** నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్క్రీన్2:** జయ జానకీ నాయక (ఆల్ షోస్) **స్క్రీన్3:** లై


ఖాళీగా ఉన్న స్థలంలో పోసిన డెబ్రీస్


స్టీల్‌ప్లాంట్ స్థలంలో చెత్తా,చెదారం

ప్రభుత్వ శాఖలకు పారిశుధ్యం పట్టదా?

◆ డంపింగ్‌యార్డును తలపిస్తున్న ప్రభుత్వ స్థలాలు ◆ కానరాని స్వచ్ఛ భారత్ లక్ష్యం ◆ పట్టించుకోని అధికారులు

వెంకోజీపాలెం: సాధారణంగా ఇళ్ల మధ్య ప్రైవేటు వ్యక్తుల ఖాళీ స్థలం ఉండి, అందులో చుట్టు పక్కల వారు చెత్తా చెదారం వేస్తే జీవీఎంసీ అధికారులు వారికి వెంటనే నోటీసులు పంపిస్తారు.. జరిమానాలు విధిస్తారు... కానీ ఇక్కడున్న రెండు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఖాళీ స్థలాలు డంపర్ బిన్‌లను తలపిస్తున్నా ఆ శాఖలపై మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది జీవీఎంసీ 9వ వార్డులోని హెచ్‌బీకాలనీలో స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్, హౌసింగ్ బోర్డు క్వార్టర్స్‌లో నెలకొన్న పరిస్థితి. గతంలో ఇక్కడ చిన్నారుల ఆటలు, వృద్ధుల కబుర్లతో ఈ ప్రాంతమంతా సందడి గా ఉండేది. ప్రస్తుతం దానికి భిన్నంగా ఇక్కడ డెబ్రీస్, చెత్తా చెదారం తాండవిస్తోంది. హౌసింగ్ బోర్డు సంస్థ తమ క్వార్టర్స్ ను పడగొట్టకుండా వదిలేస్తే, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం మాత్రం క్వార్టర్స్‌ను పడగొట్టి చుట్టూ ప్రహరీగోడ నిర్మించి వదిలేసింది. దీంతో ఈ ప్రాంతంలో పిచ్చిమొక్కలు పెర గడం, చట్టుపక్కల వారు ఇంటిలోని డెబ్రీస్, స్థానిక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల వారు చెత్తా చెదారాన్ని ఇందులో పడేస్తున్నారు. దీంతో ఈ స్థలాలు డంపింగ్‌యార్డులను తలపిస్తు న్నాయి. దీంతో స్థానికులు దుర్వాసన భరించ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సహజంగా ఇళ్ల మధ్య ఖాళీ స్థలంలో చుట్టు పక్కల వారు చెత్తా చెదారం వేస్తే జీవీఎంసీ పారిశుధ్య విభాగం అధికారులు ఆ స్థలయజమానికి నోటీసులు జారీ చేసి జరిమానా విధిస్తుంటారు. అటువంటిది ఇక్కడ ప్రభుత్వ సంస్థలకు చెందిన స్థలాలు చెత్త చెదారానికి నిలయంగా మారుతుంటే మాత్రం ఎటు వంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసు కోవాలని స్థానికులు కోరుతున్నారు.

నోటీసులు జారీ చేస్తాం

ఖాళీ స్థలం ఎవరిదైనా దాని పరిశుభ్రత బాధ్యత వారే వహించాలి. ప్రైవేటు వ్యక్తులదైనా, ప్రభుత్వ యాజమాన్యాలదైనా ఎవరిని ఉపేక్షించేది లేదు. ఇప్పటికే ఆయా శాఖలకు నోటీసులు ఇచ్చాం. వారి నుంచి స్పందన లేదు. ఇకపై ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాము.

శ్యామ్‌సుందర్,
వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్


మట్టి వినాయక ప్రతిమలు తయారు చేస్తున్న విద్యార్థులు

మట్టి వినాయక ప్రతిమలతో పర్యావరణ పరిరక్షణ

వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్

మద్దిలపాలెం: వినాయకచవితికి మట్టి ప్రతిమలకు పూజ చేయడం వలన పర్యావ రణ పరిరక్షణకు నాంది పలికినట్టవు తుందని డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మద్దిలపాలెంలోని కృష్ణా కళాశాలలో మంగళవారం గ్రీన్ క్లైమేట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక ప్రతిమల తయారీ కార్యక్రమంలో ఆయనపాల్గొని మాట్లాడారు. రసాయనాలతో తయారు చేసిన ప్రతిమలకు పూజలు చేస్తే పర్యావరణానికి ముప్పు కలుగుతుందని పేర్కొన్నారు. రసాయనాలతో కూడిన వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడం వల్ల వాతావరణం కాలుష్యమవుతుందన్నారు. సముద్రపునీరు కలుషితమై చేపలకు, ఇతర జలచరాలకు ప్రాణాపాయంగా మారుతుందన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన మట్టి ప్రతిమలను స్థానికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు వి.రత్నభారతి, విష్ణు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి చేసిన ఆటో డ్రైవర్ అరెస్టు

ఆరిలోవ: వ్యక్తిపై దాడిచేసి గాయపరిచిన ఆటో డ్రైవర్‌ను ఆరలోవ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పిల్లి జగన్నాథరావు అనే ఆటో డ్రైవర్ ఆరిలోవ కనకదుర్గానగర్ కానీలో తనపై దాడి చేసి గాయపరిచాడంటూ బోర సంతోష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈనెల 18న ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న ఆటో స్టాండ్‌కి చెందిన జగన్నాథరావు(జగ్గు) తన స్నేహితులతో కలిసి ఆరిలోవ కనకదుర్గానగర్‌లో గృహ ప్రవేశం కార్యక్రమానికి వచ్చారు. ఈ సందర్భంలో మజ్జి చిన్నారావుకు జగన్నాథానికి చిన్న ఘర్షణ జరిగింది. ఈసమయంలో అడ్డుకునేందుకు వెళ్లిన సంతోష్‌పై జగన్నాథరావు దాడి చేసి గాయపరిచాడు. గాయపడిన సంతోష్ ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేయగా జగన్నాథరావును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

మోటార్‌సైకిల్ ఢీకొని మహిళకు గాయాలు

ఆరిలోవ: చినగదిలి సాయిబాబా గుడిసమీపంలోని సర్వీసు రోడ్డులో మోటారుసైకిలిస్టు అదుపు తప్పి మహిళను ఢీకొనడంతో ఆమెకు తీవ్రంగా గాయాలయ్యాయి. రోక్కం సరస్వతి (50)అనే మహిలకు తలకు తీవ్ర గాయం అయిందిం. చినగదిలి కొండావాలు ప్రాంతంలో ఉన్న రొక్కం సరస్వతి(50) విమ్స్ వైద్యశాలకు వెళుతుండగా సాయి బాబా గుడి సమీపంలో సర్వీసు రోడ్డు వద్ద మోటార్‌సైకిల్‌పై వస్తున్న పి.రవికుమార్ అదుపుతప్పి ఢీకొన్నాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సరస్వతిని ఆస్పత్రికి తరలించారు. ఆమె భర్త మోహనరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆరిలోవ ఏఎస్‌ఐ మోహనరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మందుబాబులపై కేసుల నమోదు

ఆరిలోవ: ఆరిలోవలో మద్యం తాగి వీరంగం సృష్టిస్తున్న పలువురిని ఆరిలోవ పోలీసులు అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు. మద్యం మత్తులో రోడ్డుపైన అల్లరిచేస్తున మందుబాబులను పట్టుకొని వారిపై కేసులు నమోదు చేసినట్టు ఆరిలోవ పోలీసులు తెలిపారు. అదేవిధంగా నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపిన వారిపైన, రహదారిపై ఆకతాయి పనులు చేస్తున్న వారిపైన మొత్తం 20 మందిపైన కేసులు నమోదు చేసినట్టు ఆరిలోవ పోలీసులు తెలిపారు.

సాలిపేటలో తాగునీటి ఇబ్బందులు

రెండు రోజులుగా సరఫరా లేదని మహిళల ఆవేదన

ఆరిలోవ: జీవీఎంసీ 3వ వార్డు సాలిపేట, ఈశ్వర దేవీనగర్‌లో కోళాయిల నుంచి రెండు రోజలుగా తాగు నీరు సరఫరా కావడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈప్రాంతంలో తాగు నీరు ఎప్పుడు వస్తుందో కూడా తెలియని పరిస్థితి నెల కొందని వాపోతున్నారు. నీటి సరఫరా నిలిపివేస్తే ముందుగానే సమాచారం తెలియజేస్తే బాగుంటుందని పేర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో నీటి సరఫరా విభాగంసిబ్బంది ఎప్పుడు సరఫరా నిలిపివేస్తారో తెలియజేయకపోవడంతో కూలి పనులను మానుకోని నీరిక్షించవలసి వస్తోందని పలువురు వాపోతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే కొళాయిలతో తాగు నీరు సరఫరా చేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ప్రత్యామ్నయ ఏర్పాట్లయినా చేయాలని కోరుతున్నారు.

మహిళలపై దాడులను అరికట్టాలి

ఏఐఎంఎస్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ ప్రమీల

ఆశీల్‌మెట్ట: మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆల్ ఇండియా మహిళా సాంస్కృతిక సంఘం (ఏఐఎంఎస్‌ఎస్) రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ ప్రమీల డిమాండ్ చేశారు. మంగళవారం మహిళలపై జరుగుతున్న దాడులపై జీవీఎంసీ ఎదురుగా గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఆమె మాట్లాడుతూ మహిళలపై దాడులకు కారణమతున్న మద్యం పాలసీని, మీడియాలో అశ్లీలత, అసభ్య ఇంటర్నెట్, పోర్నోగ్రఫీ, డ్రగ్స్ సరఫరా వంటి అంశాలను 498 ఏ సెక్షన్ ను సడలించడానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నట్టు తెలిపారు. ప్రతీరోజు, ఏదో ఒకచోట మహిళలు హత్యాచారాలకు, దాడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై హింసకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. వీటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం అవుతోందన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, సంధ్యారాణి, నగర జాయింట్ కన్వీనర్ భవానీ, కమ్యూనిస్టుపార్టీ జిల్లా ఇన్‌చార్జ్ గోవిందరాజులు, రాజేశ్వరి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన నిర్వహిస్తున్న ఏఐఎంఎస్‌ఎస్ సభ్యులు

సామూహిక సీమంతాలు

వెంకోజీపాలెం: అంబేడ్కర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త ఈర్ల దేవి గర్భిణులకు పసుపు, కుంకుమ, జాకెట్టు, గాజులు, మిఠాయిలను బహూకరించారు. ఐసీడీఎస్ కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమంతాలను నిర్వహించామని సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగపరచుకోవాలని రాజ్యలక్ష్మి కోరారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు పాల్గొన్నారు.


కృష్ణాగార్డెన్స్‌లోని రోడ్డు ఇలా..


రెవెన్యూ క్వార్టర్స్ వద్ద రోడ్డుపై చెత్తాచెదారం

సమస్యలు కోకొల్లలు

- 27వ వార్డులో రోడ్లు గోతులమయం
- అధ్వానంగా పారిశుధ్యం
- స్పీడ్ బ్రేకర్లు లేక ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు

డాబాగార్డెన్స్: జీవీఎంసీ పరిధి 27వ వార్డులోని పలు ప్రాంతాల్లో సమస్యలు తిష్ఠ వేశాయి. ప్రతి వీధిలో ఒక్కో సమస్య స్థానికులను వేధిస్తోంది. లీలామహల్ డౌన్ నుంచి అస్సాంగార్డెన్స్ డౌన్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనచోదకులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. రంగాస్ట్రీట్, రమాదేవి ఉన్నత పాఠశాల, రెవెన్యూ క్వార్టర్స్ వద్ద ఉన్న డంపర్‌బిన్లు చెత్తాచెదారంతో నిండిపోయి రోడ్డును సైతం ఆక్రమించాయి. దీంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. స్థానికంగా ఉన్న నివాసాలతో పాటు పక్కనున్న స్కూల్‌లోకి కూడా కంపు తీవ్రస్థాయిలో వస్తుండడంతో వారంతా తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఇక కృష్ణాగార్డెన్స్‌లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. చాలా కాలంగా కొత్త రోడ్లు వేయకపోవడంతో ఈ సమస్య తీవ్రంగా ఉంది. చిన్నపాటి వర్షానికి గోతుల్లోకి వర్షపు నీరు చేరిపోయి చిన్నపాటి చెరువును తలపిస్తోంది. డాబాగార్డెన్స్‌లోని అస్సాంగార్డెన్స్, నీలమ్మవేపచెట్టు డౌన్ రోడ్డు, రంగాస్ట్రీట్, ప్రేమ సమాజం రోడ్డు ప్రాంతాల్లో డ్రైనేజీలు అధ్వానంగా ఉండడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. 27వ వార్డులో పారిశుధ్యం అధ్వానంగా ఉన్నా జీవీఎంసీ ప్రజారోగ్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ క్వార్టర్స్, రంగాస్ట్రీట్ ప్రాంతాల్లోని రోడ్లు చెత్తాచెదారంతో నిండిపోతుండడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కృష్ణాగార్డెన్స్‌లో రోడ్లు ఘోరం

కృష్ణాగార్డెన్స్‌లోని రహదారులు గోతులమయంగా ఉన్నాయి. ముఖ్యంగా రామాలయం వద్ద ఉన్న ప్రాంతంలో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పరిస్థితి దారుణంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



స్పీడ్ బ్రేకర్లు లేక అవస్థలు

లీలామహల్ డౌన్ రోడ్డు, అస్సాంగార్డెన్స్ డౌన్ రోడ్డు, నీలమ్మవేపచెట్టు డౌన్ రోడ్లలో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ రోడ్లు పల్లంగా ఉండడంతో వాహనచోదకులు వేగాన్ని అదుపు చేయలేకపోతున్నారు. ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు వేగంగా వస్తున్నాయి. ఒక్కసారిగా అదుపు చేయలేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వేలాది మంది విద్యార్థులు ఈ రహదారిలో నడుచుకుంటూ వెళ్తుంటారు. దీనికి తోడుగా ఈ రోడ్లలో ఇష్టానుసారంగా వాహనాలు పార్కింగ్ చేయడంతో సాయంత్రం వేళలో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

దుర్గంధం భరించలేకున్నాం



రమాదేవి స్కూల్ పక్కనున్న ప్రదేశంలోని డంపర్‌బిన్ వద్ద తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. అసలు ఒక్క నిమిషం కూడా ఇక్కడ ఉండలేని పరిస్థితి నెలకొంది. అలాగే రెవెన్యూ క్వార్టర్స్ వద్ద డంపర్‌బిన్ నిండిపోవడంతో కుక్కలు అక్కడ చెత్తాచెదారాలను రోడ్లపైకి తీసుకెళ్లిపోతున్నాయి. అసలు ఎప్పటిప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించకపోవడమే దీనికి కారణం.

– పి.రవి, రంగాస్ట్రీట్

రోడ్లు గోతులమయం



కృష్ణాగార్డెన్స్‌లోని పలు రహదారులు చూస్తే చిరాకు వస్తోంది. ఏ మాత్రం రోడ్లు బాగోలేవు. వర్షమొస్తే రామాలయం వద్దనున్న ప్రాంతమంతా చిన్నపాటి చెరువును తలపిస్తుంది. ఎంతో ప్రాధాన్యమున్న కృష్ణాగార్డెన్‌లో ఏ మాత్రం రోడ్లు సౌకర్యంవంతంగా లేవు.

– ఇబ్రహీం, భానుస్ట్రీట్

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



లీలామహల్ రోడ్డు ఎడమవైపు మూడు రోడ్లున్నాయి. ఇందులో ప్రతి రోడ్డు కూడా జారుడు బల్ల మాదిరి ఉంటాయి. దీంతో అటు, ఇటుగా వచ్చే భారీ వాహనాలు ఒక్కసారిగా కంట్రోల్ చేయలేకపోవడంతో స్వల్ప ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.

– ఇర్ఫాన్, లీలామహల్ ప్రాంత నివాసి


ధర్నా చేస్తున్న రైల్వే కాంట్రాక్టర్ల అసోసియేషన్ సభ్యులు

రైల్వే కాంట్రాక్టర్ల అసోసియేషన్ ధర్నా

విశాఖపట్నం: జీఎస్టీ విధానంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దానిని సవరించాలని కోరుతూ వాల్తేరు డివిజన్ రైల్వే కాంట్రాక్టర్ల అసోసియేషన్ మంగళవారం ధర్నా నిర్వహించింది. జీఎస్టీ విధానానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా రైల్వే కాంట్రాక్టర్ల అసోసియేన్లు టూల్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పనులను పూర్తిగా నిలిపివేసినట్టు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. జూన్ 30వ తేదీ వరకు ఇచ్చిన కాంట్రాక్టు పనులు, ఆ నెలలో ఓపెన్ చేసిన టెండర్లకు సంబంధించి పాత పన్ను విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి డీఆర్ఎం మధుర్ వినతి పత్రం అందజేస్తూ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని, లేదంటే నిరవధిక నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



వన్‌టౌన్: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా అష్టదళాలు కలిగిన 108 స్వర్ణ పుష్పాలతో అమ్మవారిని పూజించారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో అమ్మవారికి పంచామృతాభిషేకాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో ఎస్.జ్యోతిమాధవి అన్ని ఏర్పాట్లు చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాఖపట్నం: తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ జోన్ వన్ డివిజన్‌లోని 11 కేవీ ఫిషింగ్ హార్బర్ ఫీడర్ నిర్వహణ పనులు కారణంగా బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నదని జోన్ వన్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిషింగ్ హార్బర్ ఏరియాలోని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్టు పేర్కొన్నారు.

31వ వార్డులో అనధికార బడ్డీల తొలగింపు

దొండపర్తి, ఆగస్టు 22: నగర పరిధి 31వ వార్డులో అనధికారికంగా ఏర్పాటు చేసుకున్న బడ్డీలను జీవీఎంసీ సిబ్బంది తొలగించారు. వార్డులోని శ్రీకన్య థియేటర్ పక్కన, సూర్య అపార్ట్‌మెంట్ సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన బడ్డీలను తొలగించారు. అదే విధంగా తొలగించిన బడ్డీల చెక్కల అక్కడే వదిలేశారు. ఈ రోడ్డులో అడ్డంగా ఉన్న చెక్కలతో రాకపోకలు సాగిస్తున్న తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనచోదకులు, పాదచారులు వాపోతున్నారు. అంతే కాకుండా శ్రీకన్య సినిమా థియేటర్ పక్కన ఏర్పాటు చేసిన రెండు బడ్డీల్లో ఒక బడ్డీనే తొలగించారు.


రోడ్డుపై చెక్కలు పడేసిన సిబ్బంది, పక్కనే తొలగించని బడ్డీ

మరో బడ్డీని తొలగించకపోవడంపై జీవీఎంసీ సిబ్బందిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనధికారికంగా ఏర్పాటు చేసిన మరో బడ్డీని కూడా తొలగించాలని పలువురు కోరుతున్నారు.



ర్యాలీలో పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

23వ వార్డులో ప్రజా దర్బార్‌పై అవగాహన ర్యాలీ

వన్‌టౌన్: నగరంలోని 23వ వార్డులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మంగళవారం ప్రజా దర్బార్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా 25వ వార్డు లక్ష్మీటాకీస్ వరకు బ్యానర్లు, ప్లకార్డులతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మహిళా నాయకురాలు కేదారి లక్ష్మి మాట్లాడుతూ ప్రజా దర్బార్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
విశాఖ ఉత్తరం
5
విశాఖ సిటీ । బుధవారం 23 ఆగస్టు 2017
అక్కయ్యపాలెం । కంచరపాలెం । సీతమ్మధార । మద్దిలపాలెం । రైల్వే న్యూ కాలనీ । సీతంపేట
। తాటిచెట్లపాలెం । మురళీనగర్

బాల్య వివాహాల నిర్మూలనకు యువత సహకారం అవసరం

- 'బాలల అక్రమ రవాణ, బాల్య వివాహాలు' సదస్సులో ప్రొఫెసర్ ఉషా

సీతంపేట : గ్రామస్వరాజ్య సమితి ఆధ్వర్యంలో ప్లాన్ ఇండియా, మహిత సంస్థల సహకారంతో ద్వారకానగర్‌లో గల ఓ హోటల్‌లో మంగళవారం 'బాలల అక్రమ రవాణ, బాల్య వివాహాలు'పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏయూ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ వుమెన్ స్టడీ సెంటర్ ఆచార్యులు ఉషా మాట్లాడుతూ 'బాల్య వివాహాల నిర్మూలనకు యువత కదిలి రావాలని, తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. మహిళల రక్షణ, అక్రమ రవాణ నిర్మూలనకు కళాశాలలు, పాఠశాలల్లో మహిళా క్లబ్బులను నెలకొల్పాలన్నారు. తద్వారా రక్షణ పరంగా బయట పడవచ్చన్నారు.


గర్ల్స్ అడ్వకసీ ప్రోగ్రామ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్‌ఉషా తదితరులు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న 'బేటీ బచావో, బేటీ పడావో' జిల్లా కన్వీనర్ రెహమున్నీషా బేగం మాట్లాడుతూ ఆడపిల్ల ధైర్యంగా ఉండి సమస్యలపై గళం విప్పాలని, ప్రతి ఒక్కరూ ఏ సమస్య ఎదురైనా ధైర్యంగా పోరాడాలన్నారు. మహిత రాష్ట్ర సమన్వయ కర్త గోడె ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం మానవ అక్రమ రవాణాలో రెండోస్థానంలో ఉందని, దీనిని నిర్మూలనకు చేయిచేయి కలపాలన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆత్మరక్షణ కలిగే విధానాలను తెలిపే పుస్తకాన్ని ఆచార్య ఉషా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్వరాజ్య సమితి కో-ఆర్డినేటర్ డీవై నాయుడు, మహిళా సంఘాలు, యువత పాల్గొన్నారు.


చెక్కులను అందజేస్తున్న శ్యామలదీపిక

చంద్రన్న పరిహారం పంపిణీ

సీతమ్మధార : నగర పరిధి 14వ వార్డులో ఇటీవల మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు చంద్రన్న బీమా పరిహారాన్ని మంగళవారం బీజేపీ నగర ఉపాధ్యక్షురాలు శ్యామలదీపిక అందజేశారు. సీతమ్మధారలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అల్లూరి వెంకటలక్ష్మి, చిల్ల నరసింగరావు, వి.దాసుబాబులకు ఒక్కొక్కరికి రూ.25 వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో అపరాజితదితరులు పాల్గొన్నారు.

విద్యాబోధనపై నిపుణులతో టెలీకాన్ఫరెన్స్ శిక్షణ

సీతంపేట : ప్రాథమిక స్థాయిలో విద్య బోధించే ఉపాధ్యాయులకు జాతీయ విద్యా పరిశోధన సంస్థ (ఎన్‌సీఈఆర్‌టీ) విద్యానిపుణులతో మద్దిలపాలెం గల జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో రెండోరోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే సీతమ్మధారలోని ఎన్ఎంసీహెచ్ ఉన్నత పాఠశాలల్లో కూడా టెలికాన్ఫరెన్స్ ద్వారా బోధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్టోబర్‌లో నిర్వహించే ఎన్ఏఎస్ నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ప్రకారం ప్రాథమిక స్థాయిలో 3, 5వ తరగతులకు తెలుగు, గణితం, ఈవీఎస్ సబ్జెక్టులు, అలాగే 8వ తరగతికి తెలుగు, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులపై విద్యార్థుల అభ్యసన స్థాయి ఏ విధంగా ఉంది అనే అంశమై సర్వే నిర్వహిస్తారని మద్దిలపాలెం


శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

గర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల హెచ్ఎం వైకృష్ణ తెలిపారు. ఇందుకోసం ఉపాధ్యాయులను సన్నద్ధం చేసేందుకు ఎన్‌సీఈఆర్టీ నిపుణులు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమం సీఆర్పీ సరిత, గణపతిరావు ఆధ్వర్యంలో జరిగాయి నిర్వహించారు. బుధవారం కూడా టెలికాన్ఫరెన్స్ ద్వారా బోధన జరుగుతుందని పేర్కొన్నారు.

చినవాల్తేరులో పట్టపగలే చోరీ

- పది తులాల బంగారం, రూ.7వేలు అపహరణ

విశాఖపట్నం : చినవాల్తేరులో పట్టపగలే చోరులు ఇంటి తలుపులు పగులగొట్టి బంగారంతో పాటు నగదు కాజేశారు. వివరాలిలా ఉన్నాయి. చిన్నవాల్తేరులోని నేతాజీనగర్‌లో శారదాంబ భర్త, కుమారుడితో ఉంటున్నారు. శారదాంబ కొటక్ స్కూలులో ఉపాధ్యాయినిగా, ఆమె భర్త ఓ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. కుమారుడు ఇంటర్ చదువుతున్నాడు. వీరందరూ మంగళవారం ఉదయం 8.30 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లారు. సాయంత్రం 4.30 గంటలకు శారదాంబ పాఠశాల నుంచి ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు పగులగొట్టి ఉన్నాయి. బీరువాలోని 10 తులాల బంగారంతో పాటు రూ.ఏడు వేలు కనిపించలేదు. దీనిపై శారదాంబ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడో పట్టణ ఎస్ఐ హరికృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జీవీఎంసీ ఉపాధ్యాయులకు స్మార్ట్ తరగతులు

విశాఖపట్నం : నగరంలోని ఆరు జీవీఎంసీ పాఠశాలల టీచర్లకు ఈనెల 21 నుంచి 24 వరకు స్మార్ట్ క్లాస్‌లు నిర్వహిస్తున్నట్టు కేడీపీఎం ఉన్నత పాఠశాల హెచ్ఎం డీవీ నాయుడు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 నుంచి 3 గంటల వరకు క్లాసులు ఉంటాయన్నారు. గూగుల్ ఐఎల్, ఎఫ్ఎస్ సంస్థ సహకారంతో విద్యాబోధన చేస్తున్నారన్నారు. ఒక ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు, హైస్కూల్‌లో నలుగురు ఉపాధ్యాయులు చొప్పున ఆరు పాఠశాలల్లో 16 మంది ఉపాధ్యాయులకు స్మార్ట్‌క్లాస్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

అక్కయ్యపాలెం : పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని ఉషోదయ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొయిలాడ మురళి ప్రజలకు పిలుపునిచ్చారు. శ్రీనివాసనగర్‌లో మంగళవారం స్థానికులకు మట్టివినాయక విగ్రహాలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ కె.నవ్య, సభ్యులు ఎ.మహేష్, ఎం.నాగరాజు, పి.రామకృష్ణ, పి.గంగరాజు, ఎ.కుసుమ తదితరులు పాల్గొన్నారు.


విగ్రహాలు అందజేస్తున్న మురళి

ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులో పడిన మతిస్థిమితం లేని యువకుడు

- రెండు గంటలు శ్రమించి ప్రాణాలతో కాపాడిన పోలీసులు, రెస్క్యూ టీం సిబ్బంది

తాటిచెట్లపాలెం : మతిస్థిమితం లేని యువకుడు మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తు వాటర్ హెడ్ ట్యాంకులో పడిపోగా పోలీసులు, రెస్క్యూ టీం ప్రాణాలతో కాపాడారు. వివరాలిలా ఉన్నాయి.


ప్రాణాలతో బయటపడిన యువకుడు, కాపాడిన సిబ్బంది

పాత రైల్వే ఎగ్జిబిషన్ గ్రౌండ్ సమీపంలో రైల్వేకు సంబంధించిన సుమారు అరవై ఆరు అడుగుల వాటర్ హెడ్ ట్యాంక్ బావిలో మతిస్థిమితం లేని ఓ యువకుడు పడిపోయాడు. రైల్వే సీనియర్ వాటర్ సెక్షన్ ఇంజనీర్ సత్య బలరాం గమనించి 100 సమాచారం అందించారు. మంగళవారం సాయంత్రం అగ్నిమాపక సిబ్బంది ఏడీఎఫ్‌వో సురేంద్రఆనంద్, లీడింగ్ ఆఫీసర్ పి.వెంకటేశ్వరరావు, కంచరపాలెం ఎస్ఐ పిసూర్యనారాయణ సిబ్బంది, ఆర్పీఎఫ్ సిబ్బంది చేరుకుని యువకుడిని పైకి తీసేందుకు చర్యలు తీసుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది స్కై లిఫ్ట్‌తో బావిలో వున్న యువకుడిని బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు, రెస్క్యూ సిబ్బందిని పలువురు అభినందించారు.

టీడీపీ 35వ వార్డు అధ్యక్షుడుగా కన్నారావు

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 35వ వార్డు టీడీపీ అధ్యక్షుడుగా కొత్త కన్నారావు అధికారికంగా నియామక పత్రాన్ని మంగళవారం ఆ పార్టీ అర్బన్ జిల్లా అధ్యక్షుడు వాసుపల్లి గణేష్‌కుమార్ నుంచి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యదర్శి ఈతలపాక సుజాత, ఎండీ నజీర్, వై.మోహనరావు, ఎన్.అప్పారావు, వార్డు కమిటీ పాల్గొన్నారు.


వాసుపల్లి నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న కన్నారావు

వ్యభిచారం కేసులో నిర్వాహకురాలితో పాటు నలుగురి అరెస్టు

తాటిచెట్లపాలెం : జనవాసాల మధ్య వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్న నిర్వహకురాలితో పాటు ఇద్దరు విటులు, ఇద్దరు యువతులను మంగళవారం అరెస్టు చేసినట్టు కంచరపాలెం సీఐ చంద్రశేఖర్ తెలిపారు. కంచరపాలెంలోని గోకుల్‌నగర్‌లో ఉంటున్న కనకమహాలక్ష్మి అనే నిర్వాహకురాలితో పాటు నలుగురిని అరెస్టు చేసినట్టు తెలిపారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

పెందుర్తి	7396660208	లంకెలపాలెం	9160903339
సబ్బవరం	9885969119	నరవ	7396557667
పరవాడ	9866787641	సబ్బవరం రూరల్	9885323135
వేపగుంట	9963949649		

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పర్యావరణానికి హానికరం

మట్టి విగ్రహాలకు పెరగుతున్న ఆదరణ

పూర్తిస్థాయిలో అవగాహన అవసరమంటున్న పర్యావరణ ప్రేమికులు



ఎన్ని అవగాహన కార్యక్రమాలు, ఎంత ప్రచారం చేసినా వినాయకచవితి మండపాల్లో కొందరు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాలను ఏర్పాటు చేయడానికి సిద్ధమతున్నారు. వీరికి ఏ భాషలో చెబితే అర్థమవుతుంది వినాయకా.. అని పర్యావరణ ప్రేమికులు బాధపడుతున్నారు.

ఎంత చెప్పినా.. వినరే

పరవాడ: వినాయక చవితికి ఇంకా రెండు రోజులే ఉంది. ఉత్సవాల నిర్వహణకు మండల వ్యాప్తంగా భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. చాలా మంది మట్టి విగ్రహాల వినియోగానికి మొగ్గు చూపుతున్నారు. అయితే పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించవద్దని పర్యావరణ నిపుణులు పదే పదే చెబుతున్నా కొందరు పట్టించుకోవడం లేదు. రంగులతో ఆకర్షణీయంగా ఉండే పీవోపీ బొమ్మలపైనే ఉత్సవాల నిర్వాహకులు మొగ్గు చూపిస్తుండడంతో తయారీదారులు కూడా వాటినే సిద్ధం చేస్తున్నారు. దీంతో పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రసాయనాలతో కాలుష్యం

వినాయక ఉత్సవాలు ముగిసిన అనంతరం విగ్రహాలను సమీపంలోని కాలువలు, చెరువుల్లోను నిమజ్జనం చేస్తారు. విగ్రహాల తయారీలో వాడిన రసాయనాల వల్ల నీటి వనరులు కలుషితమవుతాయి. అంతేకాక రసాయనాల వల్ల విగ్రహాలు నీటిలో తొందరగా కరగవు. అదే మట్టి విగ్రహాలైతే త్వరగా కరిగిపోతాయి. రసాయనాల వల్ల చెరువుల్లో ఉండే జలచరాలకు ముప్పు ఉంటుంది. అందుకే మట్టి విగ్రహాల వినియోగం శ్రేయస్కరమని పర్యావరణ ప్రేమికులు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

రసాయనాలతో కాలుష్యం



ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు వల్ల వాతావరణం కాలుష్యమవుతోంది. దీని వల్ల చాలా ప్రమాదం ఉంది. ఈ విగ్రహాలు నెలలు తరబడి నీటిలోనే ఉంటాయి. వీటి కారణంగా నీరంతా కలుషితమవుతుంది. విగ్రహాల తయారీలో వాడే రసాయనాలు వల్ల అనర్థాలు జరుగుతాయి.

- కె.చిట్టిబాబు, హెచ్ఎం తానాం హైస్కూల్

మట్టి విగ్రహాలే మేలు



మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఎంపిక చేసుకోవాలి. ఈ ఏడాది మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుంటాం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయి. మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం.

- రెడ్డి గణేశ్, బొంకులదిబ్బ యూత్ ప్రతినిధి, పరవాడ

విద్యుత్ వినియోదారుల సదస్సు రేపు

పెందుర్తి : ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్, రెడ్రెస్సల్ ఫోరంకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నామని పెందుర్తి ఏడీఈ బీకె నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెందుర్తిలోని మండల విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంగణంలో ఈనెల 24న ఉదయం 10.30 గంటలు నుంచి మధ్యాహ్నం 1.30 గంటలు వరకు విద్యుత్ వినియోదారుల సదస్సు నిర్వహిస్తునునట్లు ఆయన చెప్పారు. ఈ సదస్సులో వినియోగదారులు నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరిస్తామన్నారు. ఈ సదస్సును విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

పెందుర్తి : పెందుర్తి, వేపగుంట, సుజాతనగర్ కూడళ్లలో మంగళవారం పోలీసులు వాహన రికార్డులు తనిఖీలు చేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ రాత్రి పూట ప్రయాణం చేసే వాహనచోదకులు పోలీసలు అడిగిన వెంటనే వివరాలు చెప్పాలని సూచన చేశారు. వాహనదారులు సరైన పత్రాలు చూపకపోతే కేసులు నమోదు చేస్తామని సీఐ జె.మురళీ పేర్కొన్నారు.

గుర్తింపు లేని సంఘాలతో మోసపోవద్దు

• శిష్ఠకరణాలు ఏకతాటిపై ఉండాలి • సమస్యలపై పోరాడాలని నాయకుల పిలుపు

అల్లిపురం: విశాఖ జిల్లా శిష్ఠకరణ సంఘం సమ్మతి లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసుకున్న సంఘాల మాయలో పడి ఎవరూ మోసపోవద్దని విశాఖపట్నం జిల్లా శిష్ఠకరణ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఎన్‌కె మహంతి సూచించారు. జిల్లా శిష్ఠకరణ సంఘం కమ్యూనిటీ హాలులో మంగళవారం అనుబంధ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సంఘం ఆమోదం లేకుండా ఇటీవల గాజువాకలో కొందరు నిబంధనలకు విరుద్ధంగా సంఘం ఏర్పాటు చేశారన్నారు. పైగా దానిని జిల్లా సంఘంగా ప్రకటించుకోవడాన్ని తామంతా ఖండిస్తున్నామన్నారు. 24 సంఘాలు కలిసి జిల్లా సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నాయని చెప్పారు. ప్రధాన కార్యదర్శి మంత్రి నర్సింహమూర్తి మాట్లాడుతూ ఎవరికి వారు సంఘాలు ఏర్పాటు చేసుకుంటూ పోతే శిష్ఠకరణాల సమస్యలు పక్కదారి పడతాయన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు హరనాథ్, కంచరపాలెం, ఆరిలోవ, సీతమ్మధార, అల్లిపురం, అనకాపల్లి, ఎలమంచిలి, సీతమ్మధార, రైల్వే సంఘం నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహంతి

దేశపాత్రునిపాలెంలో సిట్ బృందం పర్యటన



రికార్డులను పరిశీలిస్తున్న సిట్ అధికారులు

మాజీ సైనికులకు కేటాయించిన భూముల పరిశీలన

పరవాడ: జీవీఎంసీ పరిధి దేశపాత్రునిపాలెం రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 315, 360/1, 360/2, 360/3, 361/2, 363, 364, 365, 367లలో మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించిన భూములను సిట్ బృందం మంగళవాం పరిశీలించింది. భూములకు సంబంధించిన హద్దులను గుర్తించింది. ఏయే సర్వే నెంబర్లులో ఎంత మేర భూములు కేటాయించారో అక్కడి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించింది. 1983లో సుమారు 46 ఎకరాలను ప్రభుత్వం మాజీ సైనికులకు కేటాయించింది. 2007లో కొంత మంది సైనికులు తమ భూములను అమ్ముకోవడానికి కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ వ్యవహారంలో కొంత మంది బినామీలు ప్రవేశించి, అడ్డగోలుగా ఎన్‌వోసీలు పొందారు. ఈ వ్యవహారంపై సిట్‌కు ఫిర్యాదు అందడంతో భూములను పరిశీలించడానికి వచ్చినట్టు సిట్ ఏసీపీ రంగరాజు స్థానిక విలేకరులకు వెల్లడించారు. మొత్తం 17 మంది మాజీ సైనికులకు 46 ఎకరాలు కేటాయించినట్టు తెలిపారు. గతంలో పొందిన ఎన్‌వోసీలు అక్రమమా, లేక సక్రమమా నిర్ధారించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. మొత్తం మీద 9 సర్వే నంబర్లలో మాజీ సైనికులకు భూములు కేటాయించడం జరిగిందన్నారు. ఈ వ్యవహారంలో చాలా అక్రమాలు జరిగాయని క్షేత్ర పరిశీలనలో తేలిందన్నారు. కాగా ఈ బృందంలో సిట్ సీఐ బి.తిరుమలరావు, తహసీల్దార్ వివి గోపాలకృష్ణ, సర్వేయర్ సింహాచలం, పరవాడ తహసీల్దార్ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆరాధన

అభయాంజనేయునికి ప్రత్యేక పూజలు

లంకెలపాలెం : స్థానిక మారుతి కూడలిలో ఉన్న అభయాంజనే స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో భక్తి గీతాలు, భజనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎస్ రాజు దంపతులు

ఘనంగా శ్రీనివాస కల్యాణం

పెందుర్తి : స్థానిక వెంకటాద్రి శిఖరంపై ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న చాతుర్మాస మండల దీక్ష ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మంగళవారం వెంకేటేశ్వర స్వామి కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎంఎస్.రాజు దంపతులు పాల్గొని ప్రత్యేక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత చైర్మన్ ఎంఎస్ రాజు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానాజుచార్యులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

ఘనంగా నర్సింగబిల్లి అమ్మవారి పండగ

వేపగుంట : నాయుడుతోటలోని శ్రీ నర్సింగబిల్లి అమ్మవారి పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు, అభిషేకాలు, హోమం చేశారు. సాయంత్రం వేపగుంట నుంచి ఘటాల ఊరేగింపు నిర్వహించారు. ఉదయం అమ్మవారిని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి తనయుడు అప్పలనాయుడు దర్శించుకొని పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయం వద్ద చేపట్టిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని టీడీపీ నగర కార్యదర్శి బాల సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గంట్ల పెంటారావు, రాపర్తి కన్నా, రామరాజు, తేలసరి కనకరాజు,ముత్తా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

పరవాడ: వినాయక ఉత్సవాలు నిర్వహించే వారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పరవాడ ఎస్ఐ జి.వెంకటరావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. నిర్వాహకులు మైక్ పర్మిషన్ విధిగా తీసుకోవాలన్నారు. రహదారులకు ఆనుకొని విగ్రహాలను ప్రతిష్టించవద్దని, దీని వల్ల ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని పేర్కొన్నారు. ఉత్సవాల ముసుగులో అసభ్యకర నృత్యాలు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. శాంతి భధ్రతలకు విఘాతం కలిగిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉత్సవాల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడ వద్దన్నారు. ఉత్సవ నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

రుణ మేళా రేపు

వేపగుంట : రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న రుణాలకు సంబంధించి నాయుడతోట తులసీ కల్యాణమండపంలో ఈ నెల 24వ తేదీన రుణ మేళా నిర్వహిస్తున్నారు. వేపగుంట జోనల్ కార్యాలయ పరిధిలోని ఏడు వార్డుల్లోని ఆయా కులాలకు చెందిన నిరుద్యోగులు మేళాకు హాజరుకావచ్చని జోన్ 6 ఏపీడీ బొజ్జ ప్రసాదరావు తెలియజేశారు. ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు మేళా జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ఏపీ మైనార్టీసీ, క్రిస్టియన్, సగర, వాషర్ మెన్, నాయిబ్రాహ్మణ, కుమారీ శాలివాహన తదితర వర్గాలకు చెందిన వారు మేళాలో పాల్గొనవచ్చని సూచించారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933

శివారు కాలనీలకు మహర్దశ



ఏఎస్ఆర్ కాలనీలో రోడ్డు నిర్మాణాలు

49వ వార్డులో పలు అభివృద్ధి పనులు

రూ.30 లక్షల వ్యయంతో నిర్మాణాలు

గుడివాడ అప్పన్న, ఏఎస్ఆర్ కాలనీల అభివృద్ధి

సింధియా: మునుపెన్నడూ లేనివిధంగా తమ కాలనీల్లో కాలువలు, మెట్లమార్గాలు, రిటైనింగ్ వాల్, సీసీ రోడ్డు నిర్మాణాలు వంటి గ్రామ అవసరాలకు తగిన విధంగా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని స్థానిక నివాసులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. జీవీఎంసీ 49వ వార్డు పరిధిలోని గుడివాడ అప్పన్నకాలనీ, అల్లూరిసీతారామరాజు(ఎఎస్ఆర్) కాలనీ కొండవాలు గ్రామాల్లో ఎన్నోఏళ్ల క్రితం పొట్టకూటికోసం వచ్చి జీవనోపాధి పొందుతూ నివాసం ఉంటున్నా సొంతింటి కల నేటికి నెరవేరిందని, తాము నివసిస్తున్న ఇంటికే యజమానులను చేస్తూ పట్టాలు తీసుకోవటం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఇంటికీ మహిళలను యజమానులను చేశారని పేర్కొంటున్నారు. తమ నివాసాలకు తగిన సౌకర్యాలు కల్పిస్తూ మెట్లు, రిటైనింగ్ వాల్, కాలువలు నిర్మాణాలకు తమ గ్రామ, జన్మభూమి కమిటీలకు విన్నపాలతో వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్, అర్బన్ జిల్లా కార్యదర్శి కాకి పోలిరెడ్డిల పర్యవేక్షణలో తమ సమస్యల పరిష్కారానికి నోచుకున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే గణబాబు సత్వరమే అభివృద్ధి చేయాలనే తలంపుతో కమిటీల విన్నపాల మేరకు సుమారు రూ.30 లక్షల అంచనా వ్యయంతో నిధులను మంజూరు చేయటంతో అభివృద్ధి పనులు చకచకా కొనసాగుతున్నాయి.

గ్రామాల అభివృద్ధి హర్షణీయం



వలసవచ్చి స్థిరపడినా సొంత ఇంటి కల నెరవేరుతుందా...? అనుకుంటున్న తరుణంలో మాలాంటి వారిని యజమానులను చేస్తూ పట్టాలు తీసుకోవటం గొప్పగా ఉంది. దీనికితోడు ఎప్పుడూ లేనివిధంగా గ్రామాల్లోని మెట్లు, రోడ్లు అన్ని నిర్మాణాలు చేపట్టడం కొంతమేర సౌకర్యాలు పొందుతూ ఉండటం మాలాంటి వారికెందరికో సంతోషం.

భాగ్యలక్ష్మి, స్థానిక నివాసి

కనీస సౌకర్యాలు కల్పిస్తున్నారు



ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యమిస్తుందని నమ్మినందుకు పట్టాలు, ఇంటి నిర్మాణాలకు రుణాలు, కొండవాలులో కనీస సౌకర్యాల కల్పన పనులు కొనసాగుతూనే ఉన్నాయి. మా ఇంటి చుట్టూ మెట్లు, రోడ్లు రావటం ఎంతో సౌకర్యవంతంగా ఉంది.

లక్ష్మమ్మ, ఏఎస్ఆర్ కాలనీవాసి



గుడివాడ అప్పన్న కాలనీలో కాలువ నిర్మాణాలు



కొండవాలు గ్రామాల్లో పూర్తయిన మెట్లమార్గ నిర్మాణం



పిల్లలకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

జీవీఎంసీ ఆస్పత్రిలో ఎంఆర్ టీకాలు

శ్రీహరిపురం: శ్రీహరిపురం రెడ్‌క్రాస్ నిర్వహణలో ఉన్న జీవీఎంసీ ఆస్పత్రిలో మంగళవారం పెద్ద ఎత్తున తట్టు, రుబెల్లా వ్యాధుల నియంత్రణకు టీకాలను వేశారు. పారిశ్రామిక ప్రాంతంలో వివిధ ప్రాంతాల నుంచి తొమ్మిది నెలల పిల్లలను వారి తల్లిదండ్రులు తీసుకొని వచ్చి టీకాలు వేయించారు. అలాగే 15 ఏళ్ల వయస్సు కలిగిన వారు కూడా టీకాలను వేసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఈ టీకాలు వేసుకోవడం వలన ఆరోగ్యం ఎంతో బాగుటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు పలువురు వ్యక్తులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల తయారీపై అవగాహన

మల్కాపురం: మట్టి వినాయక విగ్రహాలపై పారిశ్రామిక ప్రాంతంలో జోరుగా ప్రచారం సాగుతున్నది. షిప్‌యార్డు పాఠశాలలో మల్కాపురం సీఐ కేశవరావు మట్టి వినాయక విగ్రహాల కోసం పాఠశాల విద్యార్థులకు వివరించారు. మట్టి విగ్రహాలు వాడడం వలన పర్యావరణానికి ముప్పు ఉండదని తెలిపారు. అలాగే మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు సుబ్బారావు రెండు వందల మట్టి విగ్రహలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా మట్టి విగ్రహాల కోసం అందరికీ అవగహన కల్పించాలని కోరారు. అలాగే బహుజన సమాజపార్టీ పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ పెద్దిరెడ్ల నానాజీ కూడా మట్టి విగ్రహాల కోసం శ్రీహరిపురం ప్రాంతంలో ప్రచారం చేపట్టారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

విశాఖపట్నం: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా అష్టదళాలు కలిగిన 108 స్వర్ణ పుష్పాలతో అమ్మవారిని పూజించారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో అమ్మవారికి పంచామృతాభిషేకాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.



ధర్నా చేస్తున్న రైల్వే కాంట్రాక్టర్ల అసోసియేషన్ సభ్యులు

రైల్వే కాంట్రాక్టర్ల అసోసియేషన్ ధర్నా

విశాఖపట్నం: జీఎస్టీ విధానంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దానిని సవరించాలని కోరుతూ వాల్తేరు డివిజన్ రైల్వే కాంట్రాక్టర్ల అసోసియేషన్ మంగళవారం ధర్నా నిర్వహించింది. జీఎస్టీ విధానానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా రైల్వే కాంట్రాక్టర్ల అసోసియేన్లు టూల్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పనులను పూర్తిగా నిలిపివేసినట్టు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. జూన్ 30 వరకు ఇచ్చిన కాంట్రాక్టు పనులు, ఆ నెలలో ఓపెన్ చేసిన టెండర్లకు సంబంధించి పాత పన్ను విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీఆర్ఎం మధుర్ వినతిపత్రం అందజేస్తూ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

గ్రామాల్లో మందలుగా పందులు



కొత్తపాలెం అండర్‌పాత్‌వే వద్ద పందులు, కుక్కల గుంపులు

- వీధుల్లో అధికమైన కుక్కల సంచారం
- నిషేధిత నిబంధనలు ఉన్నా పట్టించుకోని జీవీఎంసీ సిబ్బంది

గోపాలపట్నం: స్మార్ట్ సిటీగా అవతరిస్తున్న విశాఖ నగరంలో స్వచ్ఛ విశాఖ కోసం జీవీఎంసీ విస్తృతంగా ప్రచారం చేస్తున్నా నిషేధిత పందుల సంచారంపై దృష్టి సారించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లోని 66, 68 వార్డులో ఏ గ్రామంలో చూసినా పదుల సంఖ్యలో పందుల గుంపు స్వైరవిహారం చేస్తూ కనిపిస్తుంటాయి. ఈ పందులు వీధుల్లో సంచరించడం వలన వ్యాధులు ప్రబలడంతోపాటు పరిసరాలను దుర్భరంగా చేస్తున్నాయని స్థానికులు ఫిర్యాదు చేసినా పందుల నివారణ చర్యలు మాత్రం శూన్యం. ప్రధానంగా ప్రశాంతినగర్, నాగేంద్రకాలనీ, రైల్వే స్టేషన్‌రోడ్డు, శ్రీరామ్‌నగర్, కొత్తపాలెం, రైతుబజారు ప్రాంగణం పందుల బెడదతో జనాలు బెంబేలెత్తిపోతున్నారు. చెత్త కుండీల వద్ద, మురుగునీటి కాలువల వద్ద పదుల సంఖ్యలో పందుల గుంపులు చేరి మరింత దుర్భరంగా మారుస్తున్నాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పందుల సంచారం వలన మరింత ఇబ్బంది కలుగుతుందని స్థానికులు వాపోతున్నారు. దీనిపై జీవీఎంసీ అధికారులు ఎటువంటి నివారణ చర్యలు చేపట్టకపోవడం పట్ల అసంతృప్తి చెందుతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప అధికారులు పట్టించుకోవడం లేదని ఒకవేళ ఫిర్యాదులు అందితే మాత్రం తూతూ మంత్రంగా చర్యలు చేపడుతున్నారు.

కుక్కల బెడద కూడా అధికం

కాగా ప్రస్తుతం పందుల బెడదతోపాటు కుక్కల బెడద కూడా పెరిగింది. ఏ వీధుల్లో చూసినా కుక్కల గుంపలు సంచారమే. చీకటిపడితే ప్రధాన కూడళ్లలో, రహదారులపై కుక్కలు గుంపులుగా ఉండి వాహన చోదకులు, పాదచారులపై దాడులు చేయడంతో జనాలు బెంబేలెత్తిపోతున్నారు. గోపాలపట్నానికి సమీపంలో కోటనరవ గ్రామంలో వీధికుక్కల శస్త్ర చికిత్సా కేంద్రం నిర్వహిస్తున్నారు. అయితే కుక్కల నియంత్రణ మాత్రం ఆశించిన స్థాయిలో జరగడం లేదనే చెప్పాలి. దీనిపై అధికారులు దృష్టిసారించి కుక్కలు, పందుల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ


శనివాడ ప్రధాన రహదారిలో పారుతున్న మురుగునీరు

రోడ్డుపైనే నిలిచిపోతున్న మురుగునీరు

ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు

పట్టించుకోని అధికారులు

అగనంపూడి: జీవీఎంసీ 57వవార్డు పరిధి అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీ కొండయ్యవలస, శనివాడలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కొండయ్య వలసలో డ్రైనేజీలు ధ్వంసం కావడంతో నిత్యం ప్రజలు వాడే నీరు ఈ ప్రాంతంలో నిలిచిపోతోంది. ఇక శనివాడలో ఇటీవల జీవీఎంసీ అధికారులు ప్రధాన రహదారిని ఆనుకొని కొంతమేర డ్రైనేజీలను ఏర్పాటు చేసి విడిచి పెట్టారు. దీంతో రహదారికి ఒక పక్క మాత్రమే డ్రైనేజీలు వుండడంతో మరో పక్క నివాసాల నుంచి వచ్చే మురుగు నీరు ప్రధాన రహదారిపై నుంచి పారుతోంది. దీంతో పారిశుధ్యం క్షీణించింది. పూర్తిస్థాయిలో ఇక్కడ మౌలిక సదుపాయాలు లేనప్పటికి ఇష్టానుసారంగా అపార్ట్‌మెంట్ల నిర్మాణం చేపట్టడం వల్ల ఈసమస్య దాపురించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మురుగు కారణంగా ఇటుగా రాకపోకలు సాగించాలంటే అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ రెండు గ్రామాల్లో ప్రస్తుతమున్న డ్రైనేజీలు ధ్వంసం కావడం, వీధుల్లో డ్రైనేజీలను నిర్మించకపోవడంతో నిత్యం వాడే మురుగు నీరు ఎక్కడకక్కడే నిలిచిపోతోంది. ఈప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికి పూర్తి స్థాయిలో కాలనీలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రతి రోజూ ఇబ్బందులు పడాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇదే విషమై పలుమార్లు అధికారులను కలిసి వివరించినప్పటికీ ఏఒక్కరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైౖ అధికారులు పట్టించుకొని కాలనీలో పూర్తి స్థాయిలో డ్రైనేజీలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.


కొండయ్యవలసలో ధ్వంసమైన డ్రైనేజీ వ్యవస్థ


సివిల్స్ ర్యాంకర్ రిషబ్‌దేవ్‌ను సత్కరిస్తున్న బీఎంఎస్ నాయకులు

సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం

ఉక్కుటౌన్‌షిప్: సివిల్స్ సర్వీస్‌కు ఎంపికైనా ఉక్కు అసిస్టెంట్ మేనేజర్ (సిగ్నలింగ్) రిషబ్‌దేవ్‌ను ఉక్కు బీఎంఎస్ నాయకులు సత్కరించారు. యూనియన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సత్కార సభలో పలువురు మాట్లాడుతూ రిషబ్‌దేవ్ ఇండియన్ సివిల్ సర్వీస్‌కు ఎంపిక కావడం గర్వకారణమని, ఉక్కు ఉద్యోగులుగా ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉక్కు యువ ఉద్యోగులకు రిషబ్‌దేవ్ ఆదర్శంగా నిలిచారన్నారు. సత్కార గ్రహిత రిషబ్‌దేవ్ మాట్లాడుతూ సివిల్స్ ర్యాంక్ సాధించి ఇక్కడ నుంచి వెళ్లిపోవటం బాధగా ఉందని, అయినప్పటికి ప్రజా సేవ చేసే అవకాశం దక్కినందుకు సంతోషంగా ఉందన్నారు. ఉక్కు ఉద్యోగులు అందించిన సహాకారం మరవలేనన్నారు. కార్యక్రమంలో హరీష్‌వర్మ, కొమ్మినేని శ్రీనివాసరావు, వెన్నా శ్రీరామ్మూర్తి, రాధాకృష్ణన్, రత్నాజీ, రామకృష్ణ, త్రినాధరావు, నూకరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.


సంపత్ వినాయక ఆలయంలో
ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న చిరు అభిమానులు

చిరంజీవి జన్మదిన వేడుకలు

అగనంపూడి: జీవీఎంసీ 56వవార్డు అగనంపూడి పెదమడకలో సినీ హీరో చిరంజీవి జన్మదిన వేడుకలు చిరుఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సంపత్ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చిరు అసోసియేషన్ ప్రతినిధులు మోటూరి వెంకటరమణ, మంత్రి మురళీకృష్ణ, బలిరెడ్డి శ్రీను, కొమ్మోజు భీష్మాచారి, మడగల అప్పలరాజు, ఎస్‌వీ.తులసీరావు, చిన్నారావు, రాము, మజ్జి శ్రీనువాసరావు, విందుల నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు విద్యార్థులు అదృశ్యం

గాజువాక టౌన్: శ్రీనగర్‌లోవున్న శ్రీచైతన్య స్కూల్‌లో పదోతరగతి చదువుతున్న గాజువాక ప్రాంతానికి చెందిన కె.భవానిశంకర్(14), బి.రాజు(14) అనే ఇద్దరు విద్యార్థులు అదృశ్యమయ్యారు. ఈమేరకు విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం ఇంటి నుంచి స్కూల్‌కు వెళ్లిన ఈ ఇద్దరు రాత్రి 8 అయినా ఇంటికి చేరుకోకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనతో స్కూల్‌కు వెళ్లి వాకబు చేశారు. ఇద్దరు విద్యార్థులకు చెందిన సైకిళ్లు స్కూల్‌లోనే ఉండగా, సాయంత్రం అందరితోపాటు స్కూల్‌నుంచి వెళ్లియారు. అయితే ఈ ఇద్దరు ఆటోలో వెళ్లినట్టు తోటి విద్యార్థులు గమనించి ఉపాధ్యాయులకు తెలిపారు. కాగా ఇంటి నుంచి స్కూల్‌కు వచ్చేటప్పుడే బ్యాగ్‌లో బట్టలు తెచ్చుకున్నారని, ముందుగానే ప్లాన్ వేసుకొని బయటకు వెళ్లి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. .

రక్తదానంతో ప్రాణదానం

పెదగంట్యాడ: రక్తదానంతో ప్రాణదాతలు అవుతారని మాజీఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి అన్నారు. 51వవార్డు దల్లివీధిలో మంగళవారం దల్లి శ్రీనివాసరారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించారు.

దివంగత ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ రేపు

కూర్మన్నపాలెం: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఈనెల 24న ఆవిష్కరిస్తున్నట్టు టీడీపీ 53వ వార్డు అధ్యక్షుడు బోండా జగన్ తెలిపారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు గురువారం గురువారం ఉదయం 9 గంటలకు వడ్లపూడి సమీపంలోని ఎన్టీఆర్ పార్క్‌లో విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఆయన కోరారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

అగనంపూడి: జీవీఎంసీ 56వవార్డు అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, వర్కుబుక్స్‌ను పంపిణీ చేశారు. స్థానిక అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బలిరెడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు వీటిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రెడ్డీస్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇప్పటికే పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్, సాయంత్ర పూట ప్రత్యేక క్లాసులను ఏర్పాటు చేసి విద్యార్థులను తీర్చిద్దిడంలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి మోహన్, పాఠశాల కమిటీ ఛైర్మెన్ ఈగల చినరమణ, హెచ్ఎం శ్రీనివాసరావు, స్థానిక నాయుకులు సింగిడి సింహాచలం, ఈగల లోకేశ్వరి, ఉపాధ్యాయులు ప్రసాద్, కృష్ణవేణి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నోట్‌పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

సాగు, తాగునీరు సమస్య పరిష్కరించాలి

మంత్రి దేవినేని ఉమాకు ఎమ్మెల్యే పల్లా వినతి


మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు
వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాకటౌన్: ఉత్తరాంధ్ర ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీరు, తాగునీరు సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. అమరావతిలో మంత్రి ని కలిసిన ఎమ్మెల్యే పలు విషయాలపై చర్చించారు. మంచినీటి సమస్య పరిష్కరించేందుకు అధిక ప్రాధన్యం ఇవ్వాలని కోరారు. ఎన్టీఆర్ సుజల స్రవంతిని ప్రారంభించాలని కోరారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

ఒరిజినల్ పాస్ ఉండాల్సిందే

జెరాక్స్ పాస్‌లతో ఎంట్రీ లేదు

స్టీల్‌ప్లాంట్ గేటు వద్ద విస్తృత తనిఖీలు


స్టీల్‌ప్లాంట్ గేటు వద్ద
తనిఖీలు నిర్వహిస్తున్న సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్‌లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరు ఓరిజినల్ పాస్ కలిగి ఉండాలని, ఓరిజినల్ పాస్ ఉంటేనే ప్లాంట్‌లోకి అనుమతిస్తామని, జెరాక్స్ పాస్‌లతో వస్తే ఎంట్రీ లేదని ఉక్కు సీఐఎస్‌ఎఫ్ అధికారులు తెలిపారు. పాస్‌లను కలర్ జెరాక్స్ తీసుకొని కొంతమంది ప్లాంట్‌లోకి ప్రవేశిస్తున్నారని సమాచారం అందడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. కలర్ పాస్‌లతో ప్లాంట్‌లోకి ప్రవేశిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు తమ పాస్‌ల కలర్ జెరాక్స్‌లను ఇతరులకు ఇవ్వవద్దని అధికారులు సూచిస్తున్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రధానగేటు, విస్తరణ గేటు, అప్పికొండ గేటు, బీసీ గేటు వద్ద అదనపు సీఐఎస్‌ఎఫ్ సిబ్బందిని నియమించారు. ప్లాంట్‌లోకి వెళ్లే ప్రతి ఒక్కరిని, ప్రతి వాహనాన్ని తనిఖీ చేసిన తరువాత మాత్రమే ప్లాంట్‌లోకి అనుమతించారు. అదేవిధంగా ప్లాంట్‌లో ప్రతివిభాగం వద్ద అదనపు సిబ్బందిని నియమించారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సీఐఎస్‌ఎఫ్ అధికారులకు, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని అధికారులు ఉద్యోగులకు సూచించారు.